

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 55 పేజీలు: 16 వెల: 6.50


**దేశంలో చమురు కొరత లేదు: కేంద్రం** 5లో

**ప్రయాణికుడి ఫిర్యాదుతో ఐఆర్‌సిటిసికి 10లక్షల జరిమానా**

తెల్లవారకుండానే..

# తెల్లారిన బతుకులు



గురువారం తెల్లవారుజామున మార్కాపురం వద్ద న ప్రమాదానికి గురై దగ్ధమవుతున్న ప్రైవేట్ బస్సు, టిప్పర్

## మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

**మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెలరేగిన మంటల్లో 14మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి వింజమూరుకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారంతెల్లవారుజామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల >>2



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

## చిన్నారి సహా 14 మంది సజీవ దహనం

**27 మందికి తీవ్ర గాయాలు**

**ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు తెలంగాణ నుంచి స్వగ్రామాలకు వెళ్తుండగా దుర్ఘటన**

**ఘటన ప్రదేశానికి తక్షణమే వెళ్లి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి**

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు పరిహారం ప్రకటించిన సిఎం చంద్రబాబు**

ఇక అమరావతికి

# చట్టబద్ధత!





గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు,డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రులు అచ్చెన్న, నారాయణ, రవీంద్ర, లోకేష్

**రేపు ప్రత్యేక అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం**

**పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశం**

**96 సివిల్ జడ్జిల కోర్టులు ఏర్పాటు**

**గురురాఘవేంద్ర ప్రాజెక్టులో 7 లిఫ్ట్ పథకాలు**

**వివిధ సంస్థల భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని వృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.?రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్దత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్లు వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు,సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్5ను సవరించి, కొత్త రాజధానిగా అమరావతిఖీ పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మంత్రివర్గం తీర్మానం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం >>2



# ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

**రష్యానుంచి వస్తున్న చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి**

**అబుదాబిపై ఇరాన్ క్షిపణులతో దాడులు**

**ఇద్దరు భారతీయులు మృతి**

**ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చిన ఇరాన్**

**మళ్లీ ముదురుతున్న వార్**

**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 26:** మధ్యప్రాచ్యంలో నాలుగు వారాలుగా కొనసాగుతున్నయుద్ధం ఇప్పటికీ చల్లారేపరిస్థితులు కనిపించడంలేదు. గురువారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్ మరోసారి గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులకుయత్నించింది. పనిలోపనిగా ఆదేశాల్లోని ఎయిర్‌పోర్టులు, కీలక స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతోమోతమోగించింది. ఇదిలా ఉంటే ట్రంప్ ఇప్పటికీ తన వైఖరిలో మార్పు కనిపించడంలేదని, అదే నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నారని ఇరాన్ ఆరోపించింది. 15 డిమాండ్లతోకూడిన పత్రాన్ని పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరివేసినప్పటికీ వాటిలో ఏ ఒక్కటీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, వాటిని అంగీకరించేపరిస్థితి లేదని ఇరాన్ తెగేసి చెప్పింది. మొత్తం అమెరికా స్థావరాలన్నింటినీ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులుచేయకూడదని, ప్రస్తుత యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలన్న డిమాండ్‌లు ఆమోదిస్తేనే యుద్ధం ఆగుతుందని ఇరాన్ తెగేసి చెప్పింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ఇరాన్‌లోని మరిన్ని నగరాలపై దాడులుచేసింది. ఇరాన్‌కు ఉన్న కీలకమైన ఇంధన వ్యవ స్థలే టార్గెట్‌గా దాడిచేసింది. అదే విధంగా >>2



## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

**రాకపోకలు కొనసాగుతున్నాయన్న అధికారులు**

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త :** విశాఖపట్నం పోర్టుకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రవాణా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ పోర్టుల నుంచి ఎల్పీజీ సరుకు తీసుకుని పలువురు నౌకలు విశాఖ చేరుకోనున్నట్లు పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 27న బీడబ్ల్యూ బిర్చ్ అనే ఎల్పీజీ నౌక 24 వేల మెట్రిక్ టన్నుల (టీఎంఎటి)గ్యాస్‌తో విశాఖపట్నంపోర్టుకు చేరుకోనుంది. ఈ నౌక >>2



## పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

**మంత్రి పార్థసారథి**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఏపీ సమాచార,పౌర సంబంధాల ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు.అయితే తమ ప్రభుత్వ నిర్వాసితులకు ఎకరాకు ఇచ్చే పరిహారం రూ.12 లక్షలకు పెంచినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.565 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టామని మంత్రి పార్థసారథి తెలిపారు. పట్టణాల్లో 9 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎన్‌జీ తీసుకుంటే ఉచిత గ్యాస్ రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. రాజధానిలో అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అమరావతిలో అగ్నిప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అమరావతిలో 2014లో అరటి తోటలు తగుల బెట్టారని, ఇటీవల భూగర్భ పైపులు అగ్నికి దగ్ధమయ్యాయని మంత్రి తెలిపారు. అమరావతి విధ్వంసం కోరే వారే పైపులు >>2

ఉగ్రలింక్‌లు..

# మరొకరి అరెస్టు

**ఏడుగురిని కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు**

**విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే దురుద్దేశంతో కార్యకలపాలు సాగించిన దేశద్రోహల మూలాలను విజయవాడ పోలీసు చేధిస్తుంది. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 13 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్, రాజస్థాన్ జోథ్‌పూర్‌కు చెందిన జిషాన్, ముంబయికి చెందిన షేక్ ఫయాజ్ రెహ్మాన్, పూణెకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ బంగాల్ బంకురాకు చెందిన మిర్ అషిఫ్ అలీ, బిహార్ ఔరంగాబాద్‌కు చెందిన అజ్మనుల్లా ఖాన్, దర్భంగకు చెందిన షాద్మాన్ దిల్‌కష్‌ను ఆయా రాష్ట్రాలకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ వారెంట్‌పై వారందర్నీ విజయవాడకు తీసుకొస్తున్నారు. వారందరినీ కోర్టులో హాజరు పరిచే అవకాశముందంటున్నారు.ఇప్పటికే అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి,కోర్డు ఆదేశాలతో రిమాండ్‌కు పంపారు. ఇక ఈ కేసులో తవ్వేకొద్ది భయాందోళనలకు గురిచేసే నిజాలు బయటపడుతున్నాయి. భారతదేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే లక్ష్యంగా విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్‌ను విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తులో తేల్చింది. విదేశీ హ్యాండర్ల మార్గదర్శకాల మేరకే రహమతుల్లా షరీఫ్ మిర్జా సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లతో కలిసి యువతను జిహాద్ దిశగా సిద్ధం చేసినట్లు సీఐ సెల్ గుర్తించింది. వీరంతా సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు నిర్ధారించింది. పేలుడు పదార్థాలను ఎలా తయారు చేయాలో ఇంటర్నెట్ ద్వారా తెలుసుకొని ఆ దిశగా సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. సామాజిక మాధ్యమాల ద్వార ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్న విజయవాడ, హైదరాబాద్,కర్ణాటక సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందినవారిని అరెస్టు >>2

## పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

**నెల రోజుల్లో లక్ష కనెక్షన్లే లక్ష్యం**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించి, సురక్షితమైన నిరంతర ఇంధన సరఫరాయే ద్యేయంగా ముఖ్యమంత్రినాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుందని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు >>2






గురువారం ఘటనా స్థలం వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత



సంఘటనా స్థలం వద్ద వివరాలు తెలుసుకొంటున్న హోంమంత్రి అనిత, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

>> వద్దకు వెళ్ళేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించే ప్రయత్నంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్ ఆయిల్ ట్యాంక్‌ను బస్సు ముందు భాగం ఢీకొట్టడంతో ట్యాంకర్ పగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ట్యాంకర్ పగిలిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో కొంత మంది గాయాలతో తప్పించుకోగా 14మంది సజీవ దహనమయ్యారు. తెలంగాణరాష్ట్రానికి ఉపాధికోసం వలస వెళ్ళిన ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాలకు చెందిన ఉపాధి కూలీలు శ్రీరా మనవమి వేడుకలకు స్వగ్రామాలకు బయలుదేరారు. జగిత్యాలలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం తెల్లవారుఝామున ప్రమాదానికి గురయ్యింది. మరికొన్ని గంటల్లో గమ్యస్థానాలకు చేరుకోనున్న ఈ ఉపాధి కూలీలను మృత్యువు కబలించింది. తాము ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సులో సుక్షితంగా చేరుకుని శ్రీరామనవమి పండుగను జరుపుకుంటామని ఆనందకేలియాలలో వున్న తమ పాలిటి మృత్యు శకటమని భావించలేకపోయారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాల్సిన శ్రీరామనవమి వేడుకలు ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. తమవారి కోసం ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు వారు తిరిగిరాని లోకాలకు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేక అల్లాడిపోతున్నారు. కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకునే అభాగ్యులు గాఢ నిద్రలోనే మృత్యు ఒడిలోకి చేరారు. అభమూ శుభమూ తెలియని 6నెలల చిన్నారితోపాటు మరో 13మంది సజీవ దహనం కాగా 27మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ

## తెల్లారిన బతుకులు

ఘోర రోడ్డు ప్రమాదంలో కొనకనమిట్ల మండలం, పెద్దారికట్ల గ్రామానికి చెందిన అంబటి అనిల్, కనిగిరికి చెందిన బండారు పద్మ, ఉదయగిరిమండలం, దాసరిపల్లెకు చెందిన ముత్తంగా వెంకటేశ్వర్లు, కనిగిరి చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, లింగారెడ్డిపల్లెకు చెందిన ఉప్పు రమాదేవి, వెలిగండ్లకు చెందిన పొదిలి మహేంద్ర,పొదిలికి చెందిన ప్రభావతి, కత్తి జయరాములు, ఆత్మకూరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతిలు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతదేహాలు ఈ ప్రమాదంలో గుర్తు పట్టలేనివిధంగా కాలిపోయాయి. క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు అధికారులు మృతులను గుర్తించినట్లు తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రమాదానికి గురైన మృతుల కుటుంబ సభ్యులకు, క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు నేతృత్వంలో సిఐ సుబ్బారావు,ఎస్సైలు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. రాష్ట్రమంత్రులు అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డి. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా,కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలుకందుల నారాయణరెడ్డి, ఉగ్ర నర సింహారెడ్డి, వై.పాలెం టిడిపిఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు వైద్యశాలను సందర్శించి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు.

## రూ.5 లక్షల పరిహారం

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాదం తీరుపై ప్రాథమిక సమాచారాన్ని సీఎంకు జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారిలో 13 మంది మృతిచెందగా 22 మంది గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన హరికృష్ణ ట్రావెల్స్ బస్సు తెలంగాణలో జగిత్యాల నుంచి వస్తున్నట్లు చెప్పారు. బస్సు డ్రైవర్‌ను విచారిస్తే స్టీరింగ్ స్టక్ అయినట్లు చెప్పారని సీఎంకు అధికారులు తెలిపారు. బస్సు ప్రమాదం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో తెలంగాణ సీఎస్ మాట్లాడారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు అధికారులకు సూచించారు.

## ఉగ్రలింక్‌లు.. మరొకరి అరెస్టు

>> చేసిన కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టారు. భారత్‌లో విధ్వంసాలకు పాల్పడేందుకు, జిహాదీ శిక్షణ కోసం పాకిస్థాన్,అఫ్ఘనిస్థాన్‌కు వెళ్లేందుకు సిద్ధం కావాలంటూ విదేశీహ్యాండ్లరైన అల్‌హాకీం షుకూర్ విజయవాడకు చెందిన రహమతుల్లా షరీఫ్‌ను ప్రేరేపించినట్లు దర్యాప్తులో తెలిసింది.ఈ క్రమంలో జిహాద్ శిక్షణకోసం అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ వెళ్లేందుకు సైతం సిద్ధమయ్యారు. అయితే 2025 జులైలో గుజరాత్ పోలీసులు సైఫుల్లా ఖరేషీని అరెస్టు చేయడంతో అప్రమత్తమై తమఉనికి చిక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఆ తర్వాత విదేశీ హ్యాండ్లర్ అల్‌హాకీం షుకూర్‌తో మహమ్మద్ రహమతుల్లా, సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లకు పరిచయం ఏర్పడింది. అతని ఆదేశాల మేరకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఐసిస్, అల్‌ఖైదా ఉగ్రవాదులతో వీరికి పరిచయాలు ఏర్పడ్డాయి.వీరంతా కలిసి జిహాద్ కోసం సిద్ధమయ్యారు.ఈ క్రమంలో వీరి గుట్టును పోలీసులు రట్టు చేసారు.ఈ కేసులో విజయవాడ పోలీసులు తాజాగా మరొకరిని అరెస్టు చేశారు. నిందితుడిని విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని బిహార్‌లో అదుపులో తీసుకున్న పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు.నిందితుడికి విజయవాడ కోర్టు జడ్జి ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించారు.

## ప్రజలకు సిఎం శ్రీరామనవమి శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి 26.ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మానికి, సుపరిపాలనకు శ్రీరామచంద్రుడు ప్రతీక అని కొనియాడారు. ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడైన శ్రీరాముడు అవతరించిన, ఆయన కల్యాణం జరిగిన పవిత్రమైన రోజే శ్రీరామనవమి అని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఒక సందేశం విడుదల చేశారు. శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన అని, రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. శ్రీరామచంద్రమూర్తి చూపిన బాటలో పయనిస్తూ, ఆయన సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరాముడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలోని మార్కాపురం జిల్లాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

## కల్తీ పాల ఘటన..సుమోటోగా తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:**బతెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన రాజమహేంద్రవరం కల్తీపాల ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు ఏపీ సీఎస్, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. గత నెల జరిగిన ఈ ఘటనలో ఇప్పటి వరకు 17 మంది మృతి చెందగా, పలువురు చికిత్స పొందుతున్నారు.

# ఇక అమరావతికి చట్టబద్ధత!

>> 2014లోని సెక్షన్5ను సవరించాల్సిందిగా తీర్మానం చేసింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరును చేర్చాలని తీర్మానంలో ప్రస్తావించారు. ఎల్లుండి (మార్చి 28న) అసెంబ్లీలో 4 గంటలపాటు రాజధాని అమరావతిపై చర్చ పెట్టి తీర్మానించాలని నిర్ణయించారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. అమరావతి చట్టబద్ధతపై గతంలో పలు పరిణామాలు జరిగాయి. 2025 మే 8న కేబినెట్ ఆమోదించిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మే 12న కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపింది. ఈ తీర్మానాన్ని ఆమోదించాలంటూ రాష్ట్ర అసెంబ్లీలో తాజాగా తీర్మానం చేసి పంపించనున్నారు. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5 ను సవరించాల్సిందిగా తీర్మానం చేశారు.ఏ సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (2)లో కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలనీ ప్రభుత్వం భావిస్తుంది. రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ 2014 చట్ట పరిధిలో అమరావతి రాజధాని అనే పదాలను చేర్చాలి అని నేడు మంత్రిమండలిలో నిర్ణయించారు.అదేవిధంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జగజ్జీవన్ రామ్ జయంతి రోజు (ఏప్రిల్ 5) మొదలుకుని అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) లోపు ప్రతీ నియోజకవర్గంలో 2 వేలు చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎంకుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్ శాఖ ముందుకెళ్లాలన్నారు. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయించారు.రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్దత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ల వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు.

ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు.

వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ లోపు రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో 2000 చొప్పున సూర్యఘర్ కనెక్షన్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో పీఎం కుసుమ్ పథకం ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని.. ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకొచ్చి విద్యుత్ శాఖ ముందుకెళ్లాలని సూచించారు. చిత్తూరు జిల్లా కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ వంటి పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది

**వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు**

వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో మరో యువగళం హామీని మంత్రి లోకేశ్ నెరవేర్చారు. తాము కులవృత్తి చేసుకుని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర సమయంలో వడ్డెరలు లోకేశ్‌ను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం వడ్డెరలకు మైనింగ్ లీజులు కేటాయించే అంశాన్ని లోకేశ్ క్యాబినెట్ ముందుకు తెచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే జీవో జారీ చేయనున్నారు.

**మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ**

క్యాబినెట్ సమావేశానికి ముందు తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ అయ్యారు. మార్చి 29న పార్టీ ఆవిర్భావ దినోత్సవం అన్ని ప్రాంతాల్లో పండుగలా నిర్వహించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో తెలుగుదేశం జెండా ఎగరాలన్నారు. సీనియర్ నాయకులను సన్మానించి వారితో మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేయాలని తెలిపారు. అర్హులందరికీ ఫించన్ అందేలా చర్యలు తీసుకుందామని వెల్లడించారు. అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు.

## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

>> భారతదేశంలోని ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు నుంచి బయలుదేరినట్లు సమాచారం. మార్చి 30న రెండు ఎల్పీజీనౌకలు విశాఖ చేరుకోనున్నాయి. నెదర్లాండ్స్‌లోని లోడింగ్ పోర్టు నుంచి 24 టీఎంఎటి ఎల్పీజీతో హెల్లాస్ గ్లాడియేటర్ నౌక రానుండగా, అమెరికా నుంచి 24 టీఎంఎటి గ్యాస్‌తో గ్యాస్ జూపిటర్ నౌక పోర్టుకు చేరుకోనుంది.ఇదిలా ఉండగా, గత నెలలో కూడా ఎల్పీజీ నౌకల రాకపోకలు నమోదయ్యాయి. ఖతార్‌లో లోడింగ్ పూర్తి చేసుకున్న లూపినస్ నౌక 22 టీఎంఎటి ఎల్పీజీతో ఫిబ్రవరి 26న విశాఖపట్నం చేరుకుని, మార్చి 3న తిరిగి బయలుదేరింది. అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి 26 టీఎంఎటి ఎల్పీజీతో వచ్చిన ఎఐ వుకిర్ నౌక మార్చి 7న పోర్టుకు చేరుకుని, మార్చి 12న ప్రయాణంకొనసాగించింది.పోర్టులో ఎల్పీజీ దిగుమతులు కొనసాగుతుండటంతో ఇంధనసరఫరా వ్యవస్థకు మరింత బలాన్నిచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

# పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

>> అనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్‌పిజి ధరల పెరుగుదల సరఫరా ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని యుద్ధప్రాతిపదికన ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ,గుంటూరు,విశాఖపట్నం, తిరుపతి,నెల్లూరు,కాకినాడ, కర్నూల్లో రాబోయే 30రోజుల్లో లక్ష కొత్త పిఎన్జీ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఇందుకోసం మున్సిపల్ శాఖ నుంచి రావలసిన అనుమతులను కేవలం 24గంటల్లోనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అదేశించారని మంత్రి తెలిపారు.ఆధార్‌తోనే కనెక్షన్ గతంలో దీపం పథకం కింద లబ్ధిపొందిన వారందర్ని పిఎన్జీ నెట్ వర్క్‌లోకి చేర్చుతామని మంత్రి ప్రకటించారు.ఎల్‌పిజి సిలిండర్లతో పోలీస్తే ఇది30శాతం తక్కువ ఖర్చుతో కూడుకుందని చెప్పారు. ఇకపై సిలిండర్ అయిపోతుందన్న భయం,బుకింగ్ కోసం ఎదురుచూపులు ఉండవు.24గంటల నిరంతర పిఎన్జీ గ్యాస్ సరఫరాతో గృహిణులు కష్టాలు తీరనున్నాయని అని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

# పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

>> తగలబెట్టి ఉండొచ్చని మంత్రి పార్థసారథి అన్నారు. పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (శివిబి) కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్‌జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

**అగ్ని ప్రమాదాలపై విచారణ:** ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### వారం - వర్జ్యం

27-03-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
నవమి ఉ.10.08
పునర్వసు మ.3.26
వర్జ్యం : రా.11.15-రా.12.49
మ.ఉ.8.33-ఉ.9.22, 2)మ.12.37-మ.1.26
శుభసమయం:ఉ.10.30-11.00
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** విదేశాలలో ఉన్న మీ సన్నిహిత వర్గం తిరిగి చేరువ అవుతుంది. నరఘోష అధికంగా వుంటుంది.దైవబలం అవసరం.

**వృషభం:**శుభకార్యాలు మానసిక ప్రశాంతతకు కారణం అవుతుంది. ఆర్థిక పరమైన సర్దుబాటును అద్భుతముగా చేయగలుగుతారు.

**మిథునం:** మీ స్వంత ఆలోచనలు అమలు చేసే ముందు పూర్వాపరాలు మీ జీవిత భాగస్వామితో చర్చించడం మరవవద్దు.

**కర్కాటకం:**ఒకానొక కీలక విషయంలో ఇతరుల సూచనలు పాటించి భంగపడవలసి రావచ్చు. జాగ్రత్త వహించండి.

**సింహం:**వాహనాలు నడిపేటప్పుడు మెలుకువ అవసరం. సంగీత, సాహిత్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**కన్య :**కుటుంబ బాధ్యతలు సకాలంలో నిర్వహిస్తారు. సంతాన పురోభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించవలసి వస్తుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన అతికీలకమైన పత్రాలు, డాక్యుమెంట్స్ భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక భావాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుంది. నిదానమే ప్రధానమన్న ఆర్యోక్తిని పాటించండి.

**మకరం:** జీవిత భాగస్వామి అభి ప్రాయాలకు ఎక్కువగా ప్రాధ్యాన్యతనిస్తారు. మాటమీద నిలబడే వ్యక్తిగా మంచిపేరు సంపాదిస్తారు.

**కుంభం:**మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారితో వాదించడం కన్నా దూరంగా ఉండటం మంచిదని భావిస్తారు.

**మీనం:** ఖర్చులను అదుపు చేసే చర్యలు ఎటువంటి ఫలితాలు ఇవ్వలేకపోతాయి. ఉద్యోగస్తులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## కాకినాడలో అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్

### 15 దేశాలలోని 35కు పైగా పాల్గొంటున్న అంతర్జాతీయ కొనుగోలుదారులు

**కాకినాడ,మార్చి 26,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి:** అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ (ఆర్ బిఎస్ఎం) గురువారం కాకినాడ ఎస్ ఆర్ యం టి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ యం ఎస్ యం ఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎంఎస్ఎంఇ డిసి) ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఓ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజులపాటు కాకినాడ లో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని యం ఎస్‌యం ఈ, స్టార్టప్‌లకు అంతర్జాతీయ కొనుగోలు దారులతో నేరుగా కలిసే ఉచిత వేదికను అందిస్తుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తం గా 350కి పైగా ఈఎంఎస్ఎంఇఎస్ నమోదు చేసుకున్నాయి.ఈ ఆర్ బి ఎస్ యం లో 15 దేశాలకు చెందిన 35కి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్‌కు ఉన్న పోటీ ప్రయోజాలను దృష్టిలో ఉంచుకుని రెండు ముఖ్య ఎగుమతి రంగాల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేయడంపై వీరు ఆసక్తి చూపుతున్నారు.ప్రాధాన్య రంగాలైన వ్యవసాయ ఆహార ఉత్పత్తులు బియ్యం, మిల్లెట్స్, మసాలాలు, కాఫీ మరియు కాఫీ ఉత్పత్తులు, చక్కెర మరియు చక్కెర ఉత్పత్తులు, జీడిపప్పు, తినదగిన వంట నూనెలు మరియు కొవ్వులు, ప్రాసెస్ చేసిన మరియు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, పండ్లు మరియు వాటి ఉత్పత్తులు, పశువుల ఆహారం, వ్యవసాయ ఆధారిత మొక్కల మరియు కూరగాయల సారాలు, ఇతర విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు,టెక్స్టైల్స్ రెడీమేడ్ . ఈ రంగాలు కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న బలమైన వ్యవసాయ మరియు పారిశ్రామిక వనరులకు అనుకూలంగా ఉండి, ఎగుమతుల పెరుగుదలకు మంచి అవకాశాలను కల్పిస్తాయి.ఏపి యం ఎస్ యం ఈ సీఈవో విశ్వ. ఎంమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య, తరహా పరిశ్రమల ను శక్తివంతం చేయడంలో మరియు వాటిని ప్రపంచ మార్కెట్లతో అనుసంధానిం చడంలో పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఆర్ బి ఎస్ ఎం వంటి వేదికలు స్థానిక వ్యాపారులను అంతర్జాతీయ అవకాశాలతో కలిపే కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. కాకినాడ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ, కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ ప్రాసెసింగ్ మరియు అనుబంధ పరిశ్రమల్లో అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ ఆర్ బి ఎస్ ఎం ద్వారా స్థానిక ఎంఎస్ఎంఇ ఎస్ కు కొత్త ఎగుమతి అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఏ పి.యం ఎస్ యం ఈ డిసి చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఆవిష్కరణలు మరియు వ్యాపారారంగాలను ప్రోత్సహించే బలమైన వాతావరణాన్ని నిర్మిస్తున్నదన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నల్లపనేని మురళి మోహన్, పోతుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ప్రధన విజయరాం,నల్లే వీర ప్రసన్న, అంబటి భూలక్ష్మి ్మ,జగన్నాధరావు రాపర్ల, డా. చిన్నరాజు గుడిపూడి పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అంతకు ముందు ఎఫ్ఐఇఓ సదరన్ రీజన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఉన్నికృష్ణన్ కె ప్రారంభ వ్యాఖ్యలుచేశారు.ఈరివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్ కోసం రూ పొందించిన వేదికఅని, ఇది అంతర్జాతీయ కొనుగోలుబదారులతో నేరుగా సంప్రదింపులు జరపవచ్చు

# ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

>> ఇరాన్‌కూడా ఖతార్, సౌదీ అరేబియా, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలోని చమురు, గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా దాడులుచేసింది. ఇదిలా ఉంటే భూతల దాడులుచేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రయత్నిస్తూ అందుకు మూల్యం కూడా తీవ్రస్థాయిలోనే ఉంటుందని, అదే జరిగితే ఆ రెండుదేశాలు అతిపెద్ద తప్పుచేసినట్లు భావించాల్సిందేనని అన్నారు. ఇరాన్ రాయబారి అలిబహ్రైనీ మాట్లాడుతూ హార్ముజ్ జలసంధిలో యధావిధిగా ఆ శతృదేశాలుమినహా ఇతర దేశాలకు రాకపోకలు యధావిధిగానే కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇదిలా ఉంటే అబూదాబిపై ఇరాన్‌జరిపిన క్షిపణి దాడుల్లో ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. ఒకరు భారతీయుడు మృతుల్లో ఉన్నారు. యుఎఇ ఇరాన్‌క్షిపణులను అడ్డుకుంటున్నప్పటికీ క్షిపణి శకలాలు పడి ఇద్దరూ చనిపోయినట్లు తేల్చారు. ఇదిలా ఉంటే ఇరాన్‌దాడులను జోర్డాన్ తీవ్రంగా ఖండించింది. ఆదేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని ఇరాన్‌పై మండిపడింది. కాగా బుధవారం జరిగిన దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్‌కోర్ నేవీచీఫ్ ఆలిరెజాతంగ్సిరిని మట్టుబెట్టామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. చీఫ్‌తోపాటే మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతిచెందారని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్‌కట్జ్ వెల్లడించారు. హార్ముజ్‌జలసంధి మూసివేతను అలీరెజానే పర్యవేక్షించారన్న సమాచారంతో ఇజ్రాయెల్ ఆయన్నే టార్గెట్‌చేసుకుందని సమాచారం. అలాగే ఇరాన్‌కూడా ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణుమౌలిక సదుపాయాల పరిశ్రమలపైనా దాడులుచేసినట్లు ఐఆర్‌జిసి ప్రకటించింది. రష్యా చమురు రవాణా చేస్తున్న ట్యాంకర్ నౌకపై డ్రోన్ బోటు దాడి చేసింది. టర్కీ తీరం సమీపంలోని నల్ల సముద్రంలో ఈ సంఘటన జరిగింది. ఈ దాడి వల్ల నౌక బ్రిడ్జిపై పేలుడు సంభవించిందని, ఇంజిన్ రూమ్‌లోకి నీరు ప్రవేశించిందని తుర్కియే మీడియా పేర్కొంది. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం సియెర్రా లియోన్ జెండా కలిగిన ఎంటి అల్టురా నౌక సుమారు 10 లక్షల బ్యారెల్స్ ముడి చమురుతో రష్యాలోని నోవోరోస్సిస్క్ ఓడరేవు నుంచి బయలుదేరింది. యూరోపియన్ యూనియన్, బ్రిటన్ దీనిపై ఆంక్షలు విధించాయి. ఇస్తాంబుల్ బోస్ఫరస్ జలసంధికి సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఈ ట్యాంకర్‌ను డ్రోన్ బోటు ఢీకొట్టినట్లు తుర్కియే వెల్లడించింది. తన మిత్రదేశం అయిన ఇరాన్‌కు రష్యా ఆపన్న హస్తం అందిస్తోంది. డ్రోన్లను సరఫరాచేయడంతోపాటు ఇరాన్‌కు శతృదేశాల సమాచారం మొత్తం తన నిఘా వ్యవస్థలతో అందించేందుకు ఏర్పాట్లుచేస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంలో అమెరికా ఏతరహాలో వ్యవహరించిందో అదే వ్యూహాన్ని ఇపుడు రష్యా ఇరాన్‌యుద్ధంపరంగా అమెరికాపై ప్రయోగించింది. అలాగే ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంచేసుకోవాలని భావిస్తే అమెరికా, ఇజ్రాయెల్‌సేనలు సమూలంగా నాశనం అవుతాయని హెచ్చరించిన ఇరాన్ ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చినట్లు నిఘా సంస్థలు హెచ్చరించాయి. అలాగే అక్కడకు భారీగా బలగాలు కూడా తరలిస్తోంది.అమెరికాసైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పాలంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ పిలుపునిచ్చింది. అమెరికా బేస్‌లపై తమ దాడులకు భయపడియుఎస్‌సైనికులు ఇతరప్రాంతాల్లో తలదాచుకుంటున్నారని ఇరాన్ ప్రకటించింది. వీరికి ఆశ్రయం ఇచ్చిన దేశాలపైనా తాము దాడులుచేయాల్సి వస్తుందని హెచ్చరించింది. తమ దాడుల్లో మొత్తం 13సైనిక స్థావరాలు దెబ్బతిన్నట్లు ఇరాన్ ప్రకటించింది.

## జి7 కూటమి సదస్సుకు ప్రధాని మోడీ: జూన్ 15,17వరకూ ఫ్రాన్స్‌లో పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 26:**ప్రధాని మోడీ మరో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు. జూన్ 15 నుంచి 17 వరకు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 సదస్సులో పాల్గొంటారు. ఫ్రాన్స్ విదేశీ వ్యవహారాల మంత్రి జీన్‌నోయెల్ బారోట్ గురువారం అబ్బే డెస్ వాక్స్ డిసెర్నేలో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొంటారని వెల్లడించారు. ఈ మంత్రుల సమావేశంలో మధ్యప్రాచ్యంలోని పరిస్థితులపై విస్తృతంగా చర్చలు జరిపారు. హార్ముజ్ జలసంధిపై సంయుక్తంగా పని చేయడానికి సన్నిహిత సమన్వయ్యాన్ని కొనసాగించాలని భారతదేశంలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం తెలిపింది. ఇక జీ7 కార్యకలాపాలకు భారతదేశం అందించిన సహకారాన్ని ఫ్రాన్స్ అభినందించింది.

27-3Pg7exHMNWJQE.qxd:27-3Pg7exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# రాజధాని అమరావతి రెండవ దశ మాస్టర్ ప్లాన్ బాధ్యత సింగపూర్ కంపెనీకే!

### - మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని క్రడా నిర్ణయం



అమరావతిలో క్రడా భవనం

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రెండవ దశ మాస్టర్ ప్లాన్‌ను సంసిద్ధం చేస్తోంది. ఈ దిశలో కార్యచరణ చేపట్టింది. 2వ దశ మాస్టర్ ప్లాన్ రూపకల్పన బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా జురాంగ్ సంస్థకుబాధ్యతను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) అప్పగించింది.6 నెలల్లో 2వ దశ మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ గడువు విధించింది. రాజధాని అమరావతి 2వ దశకు మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ నిర్ణయిం చింది. అమరావతి విస్తరణ ప్రణాళికలో భాగంగా 2వ దశలో మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తుంది. ఈ పరిధిలో మొత్తం 50 గ్రామాలు ఉన్నాయి. వాటిలో కేవలం 7 గ్రామాల్లో ఇప్పటికే భూ సమీకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. మిగతా ప్రాంతంలో వచ్చే ప్రాజెక్టుల్ని బట్టి ఎక్కడ అవసరమైతే అక్కడ భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాకపోతే రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను మాత్రం మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి ముందుగానే రూపొందించాలని భావిస్తున్నారు.ఇటీవల గ్లోబల్ టెండర్లు పిలిచిన సీఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్ రూపకల్పన బాధ్యతను సుర్బానా జురాంగ్ సంస్థకు, మౌలిక వసతుల రూపకల్పన బాధ్యతలు ఆర్వీ అసోసియేట్స్‌కు, ఆర్థిక ప్రణాళిక బాధ్యత నైట్‌ఫ్రాంక్ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించింది. రాజధాని తొలి దశకు మాస్టర్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్, తొలి దశ మౌలిక వసతుల ప్రణాళికను ఆర్వీ అసోసియేట్స్ సంస్థలే రూపకల్పన చేశాయి. మౌలిక వసతుల ప్రణాళిక రూపకల్పనకు ఆర్వీ అసోసియేట్స్‌ని కన్సల్టెన్సీ సంస్థగా ఎంపిక చేసింది. రాజధాని 2వ దశ ఆర్థిక ప్రణాళిక బాధ్యతను నైట్ ఫ్రాంక్ కన్సల్టెన్సీకి అప్పగించింది. అమరావతి భౌగోళిక స్వరూపం, ఇక్కడి పరిస్థితుల పై ఆ 2 సంస్థలకు కూడా పూర్తి అవగాహన ఉండటం 2వ దశ మాస్టర్‌ప్లాన్‌ని వేగంగా, సమగ్రంగా రూపొందించేందుకు దోహదం చేస్తుంది అని సీఆర్‌డీఏ (క్రడా)భావిస్తోంది. తొలి దశలో రాజధాని అమరావతికి 217 చదరపు కి.మీ. ప్రాంతానికి సుర్బానా జురాంగ్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపొందించింది 2015 మే 25న రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను, 2015 జులై 20న సీడ్ కేపిటల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. మళ్లీ 11 ఏళ్ల తర్వాత రాజధాని 2వ దశకు మాస్టర్‌ప్లాన్ రూపొందించింది.ఏ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు, ప్రాజెక్టులు, డెవలప్మెంట్ నోడ్‌లు ఏర్పాటు చేయాలి వంటి స్పేషియల్ ప్లానింగ్‌తో పాటు, ట్రంక్ రోడ్లు, రవాణా, తాగునీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక వసతుల ప్రణాళికలను సిద్ధం చేస్తారు. ప్రస్తుతం భూ సమీకరణ చేస్తున్న 7 గ్రామాలకు వివరణాత్మక మాస్టర్‌ప్లాన్, మిగతా 43 గ్రామాలకు సంబంధించిన ఇండికేటివ్ ప్లాన్‌ని సుర్బానా జురాంగ్ రూపకల్పన చేస్తుంది. రాజధాని 2వ దశలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ వంటివి ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు అనేక ప్రాజెక్టులకు తగ్గట్టు ఇప్పుడే మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాజధాని అమరావతిని రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ప్రాజెక్టుగా రూపొందించింది. ప్రస్తుతం వివిధ సంస్థల నుంచి రుణాలు తీసుకొచ్చి రాజధానిని నిర్మిస్తున్నా భవిష్యత్తులో రాజధానిలో ప్రభుత్వం వద్ద మిగిలే భూముల్ని విక్రయించడం, వివిధ పన్నులు, వనరుల ద్వారా సమకూరే నిధులతో రుణాలు తీర్చాలన్నదే లక్ష్యం. రాజధాని 2వ దశకు కూడా అదే సూత్రాన్ని అమలు చేయనున్నారు. రాజధాని విస్తరణకు అవసరం అయ్యే మూలధన వ్యయం, దానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ ప్రణాళికను రూపొందించే బాధ్యతను నైట్ ఫ్రాంక్ సంస్థకు అప్పగించారు. భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్‌డీఏకి వచ్చే భూముల్ని విక్రయించడం, జాయింట్ డెవలప్‌మెంట్, దీర్ఘకాలిక లీజు వంటి నమూనాల ద్వారా ఆర్థిక వనరుల సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ప్రస్తుత రాజధానిని ఆనుకుని ఉత్తరాన కృష్ణా నది నుంచి దక్షిణాన అవుటర్ రింగ్ రోడ్డు వరకు, తూర్పున చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవే వరకు ఉన్న ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తున్నారు. రాజధాని 2వ దశలో ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న 7 గ్రామాల్లో ప్రభుత్వ, దేవాదాయ భూములు, చెరువులు, కుంటలు వంటివి అన్నీ కలిపి మొత్తం 20,494 ఎకరాలున్నాయి. మిగతా 43గ్రామాల్లో 1,54,853 ఎకరాల విస్తీర్ణం ఉంది. మొత్తంగా 2వ దశలో 1,75,347 ఎకరాలకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తారు. రాజధాని అమరావతి తొలి దశ మాస్టర్ ప్లాన్‌ని నవ నగరాల కాన్సెప్ట్‌తో రూపకల్పన చేశారు. వాక్ టు వర్క్ అన్న నినాదంతో హరిత, నీలి నగరంగా అమరావతిని సిద్ధం చేస్తున్నారు. మొత్తం రాజధాని ప్రాంతంలో 30 శాతం పైగా ప్రాంతంలో హరిత వనాలు, జలాశయాలు, కాలువలు కూడా అభివృద్ధి చేస్తున్నారు. కొత్తగా విస్తరించే ప్రాంతాలు అన్నీ తొలి దశతో అనుసంధానించేలా అదే స్థాయిలో మౌలిక వసతులు కల్పించేలా ప్లాన్ రూపొందించనున్నారు.



# ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు ప్రపంచంలో ఇండియాను అగ్రగామిగా చేస్తుంది

### - చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన “ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు“ ఇండియాను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెడుతుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాలను పరిష్కరిస్తుందన్నారు. భారతీయ, విదేశీ కోర్టుల మధ్య సమన్వయాన్ని, విదేశీ చర్యల గుర్తింపును అనుమతిస్తుందనీ తెలిపారాయన. అంతేకాకుండా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుందనీ, సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందనీ చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ వివరించారు. కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ 2025 బిల్లును స్వాగతించడంతో పాటు మద్దతు తెలిపారు. సంస్కరణలకు మారు పేరు ఎన్‌డియే సర్కార్ అంటూ కొనియాడారు. ఈ బిల్లు ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భవిష్యత్తు ఆలోచన చేసే ప్రభుత్వానికి ప్రతిబింబమన్నారు.

# పాల కోసం ఏడుస్తోందని బిడ్డను చంపేసింది!

### తిరుపతి జిల్లా ఎన్ఆర్ అగ్రహారంలో విషాద ఘటన



మృతి చెందిన పసిబిడ్డ జోషియా

సత్యవేడు, మార్చి 26 ప్రభాత వార్త: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో ఓ కసాయి తల్లి ఐదు నెలల తన కన్న బిడ్డ జోషియాను గొంతు నులిమి చంపిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆకలితో తల్లి పాల కోసం ఏడుస్తున్న పాపను బుజ్జగించాల్సిన కన్నతల్లి కోపానికి గురై కర్కసంగా చంపి కాటికి చేర్చింది. మానసిక స్థితి సరిగా లేనటు వంటి హేమావతి నిత్యం అధిక కోపానికి గురైనప్పుడల్లా ఇంట్లో సామాన్లను పగులగొడుతూ పిచ్చి పిచ్చిగా వ్యవహరించేది. ఈసారి అదే కోపంతో ఏడుస్తున్న తన బిడ్డను అతి కిరాతకంగా చంపేసింది. సత్యవేడు సీఐ మురళీనాయుడు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో అద్దె గదిలో కాపురం ఉంటున్న వెంకటేశులు(32) తన ఐదు నెలల ఆడబిడ్డ జోషియాను తన భార్య, బిడ్డ కన్న తల్లి హేమావతి(28) చంపినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ మురళీ నాయుడు, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి లావణ్య బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం ఇవ్వడంతో క్రైమ్ బ్రాంచి ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఆధారాలు సేకరించారు. ఈ విచారణలో సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వరులు, హేమావతి దంపతులు అద్దె గదుల్లో ఐదు నెలలుగా నివసిస్తున్నారు. వీరికి ఐదు సంవత్సరాల కుమారుడు రుతిక్, ఐదు నెలల జోషియా ఇరువురు పిల్లలు, వీరితో పాటు ఇంట్లో వెంకటేశులు తండ్రి బాలయ్య ఉండేవారు. వివాహమైనప్పటి నుంచి హేమావతికి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నిత్యం కోపానికి గురై ఇంట్లో సామాగ్రిని పగులగొడుతూ ఉండేది. వెంకటేశులు సత్యవేడు పట్టణంలోని ఇటుక తయారీ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పని చేసేవాడు. తండ్రి బాలయ్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటలకు వెంకటేశులు అతని తండ్రి బాలయ్య పని నిమిత్తం వెళ్లారు. పని చేస్తున్న వెంకటేశులకు తన భార్య వద్ద నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్‌లో తన భార్య హేమావతి తన కన్న బిడ్డ ఐదు నెలల జోషియా ఏడుస్తుండ దంతో కోపానికి గురైన తాను చంపేసినట్లు తెలపడంతో అక్కడికక్కడే ఆవేదనకు గురై కుప్పకూలాడు. వెంటనే ఇంటికి చేరుకుని చూడగా అప్పటికే మరణించిన తన ఐదు నెలల పసిబిడ్డను చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తదనంతరం కుటుంబస్తుల సహాయంతో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన భార్యపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐదు నెలల పసికందుకు కన్నతల్లి చంపడంతో బంధువులు, స్థానికులు నిర్ఘాంతానికి గురయ్యారు. రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జోషియా మృతదేహాన్ని సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ హత్య కేసుపై మరింత సమగ్ర విచారణ చేసి హంతకురాలు హేమావతిని కస్టడీకి తీసుకుని కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు.

# ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతిపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

### రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి సవిత, కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు



అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా ఆశాదీపం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ బాబుకు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబులు కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతిలో గురువారం వారిద్దరిని వేర్వేరుగా కలుసుకుని జిల్లా ప్రజానీకం తరపున ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లడం, అనంతరం మంత్రి నారా లోకేష్ బాబు పదేపదే పర్యవేక్షణ చేయటం వల్లే అనుమతులు లభించాయని కొనియాడారు. మీరు చేసిన గట్టి ప్రయత్న ఫలితమే ఈ రోజు కరువు పీడిత ప్రాంతాలకు ఆర్డిటి సేవలు కొనసాగించటానికి అవకాశం లభించిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతంలో ఐదు దశాబ్దాలుగా లక్షలాది మంది పేదల జీవితాల్లో ఈ సంస్థ వెలుగులు నింపుతోందని వివరించారు. ఇది కేవలం ఒక సంస్థ సమస్య కాదని, జిల్లాలోని లక్షలాది మంది నిరుపేదల జీవన విధానంలో ఓ భాగంగా తాము భావిస్తున్నామని వెల్లడించారు. నిబంధనల అడ్డంకి కారణంగా 2021లోనే ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ ఆగిపోయినా ఆనాటి వైకాపా పాలకులు ఏమాత్రం ఈ విషయంపై దృష్టి పెట్టలేదని తెలియజేశారు. వారి నిర్లక్ష్యం కారణంగా సేవలు కొనసాగించలేని పరిస్థితి ఆర్డిటి సంస్థకు వచ్చిందని తెలిపారు. అనుమతుల జాప్యం వల్ల సంస్థ ద్వారా అందుతున్న ఉచిత వైద్యం, విద్య, క్రీడా, గ్రామీణ అభివృద్ధి రంగాలు పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని వివరించారు. ఈ పరిస్థితుల్లో 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న క్లిష్టమైన ఎఫ్.సి.ఆర్.ఎ నిబంధనలను అధిగమించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించటానికి తమరు తీసుకొన్న ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలను ప్రజలు ఏనాటికి మర్చిపోరన్నారు. అనంతపురం జిల్లా ప్రజల పట్ల, ముఖ్యంగా బలహీన వర్గాల పట్ల మీకున్న అపారమైన ప్రేమకు ఈ విజయం ఒక నిలువుటద్దమని వివరించారు. మీ నాయకత్వంలో జిల్లా మరింత పురోగతి సాధిస్తుందని తామంతా గట్టిగా విశ్వసిస్తున్నామని మరోసారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల శాఖ మంత్రి సవితమ్మ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పాలన

### - ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారు - సంక్షేమ పథకాలకు సిఎం పార్టీలు చూడరు

### - చంద్రబాబును విశ్వసించే పెట్టుబడులు - సిఎం సతీమణి నారా భువనేశ్వరి



కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన: సిఎం చంద్రబాబు దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ తెదేపాను స్థాపించారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తెచ్చారన్నారు. మహిళలకు ఆస్తిహక్కు , రిజర్వేషన్లు కల్పించారన్నారు. తిరుపతిలో పద్మావతి మహిళా వర్సిటీ స్థాపించారని పేర్కొన్నారు. రాష్ట్ర ంలోని ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకోసం సిఎం చంద్రబాబు పార్టీలు చూడరని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర య్యటించారు.శాంతిపురంలో అన్న క్యాంటీన్‌ప్రారంభించారు. గుండిశెట్టిపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ఐటిడిపి నేత రవి, ఆనంద మేస్త్రి కుటుంబాలను పరామర్శించారు. రామకుప్పం, మణీంద్రం గ్రామాల్లో దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష ్కరించారు. రామకుప్పంలో కిలోమీటరు దూరం మేర మండుటెండలో నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఈసందర్భంగా రామకుప్పం, బళ్ల గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రస ంగించారు. సిఎం చంద్రబాబు ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారని ఓట్ల కోసం హామీలు ఇవ్వరని పేర్కొన్నారు. ప్రజలు సిఎం చంద్రబాబు రాష్ట్రంలోని మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల అభు ్యన్నతికి చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికివందనం పథకం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఇప్పటికే 230 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. మరో70 అన్న క్యాంటీన్లు కూడాప్రారంభిస్తారని గ్రామాల్లో కూడా అన్నక్యాంటీన్లు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

**పేదలకు టిడ్కో, పక్కా ఇళ్లు:** రాష్ట్రంలో అరు ్హలైన పేదలకు టిడ్కో ఇళ్లతో పాటు పక్కా ఇళ్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు విశ్వసించే పెట్టుబడులు వస్తున్నాయనా ్నరు. వైజాగ్‌కు అమెరికాలోని గూగుల్ సంస్థను లక్షకోట్ల పెట్టుబడులతో తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా అనకా పల్లి జిల్లాకు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమ సైతం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు నిరంతరం ఆలోచన చేస్తుంటారని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును సైతం తీసుకువచ్చారన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా చూడాలని సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో మరో ముగ్గురు జిల్లా బహిష్కరణ

### శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు: కలెక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్

కర్నూలు, మార్చి 26, ప్రభాతవార్త: జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం పి.రుద్రవరం గ్రామానికి చెందిన మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు అనే ముగ్గురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, గతంలో తీవ్రమైన నేరాలు, ముఖ్యంగా హత్య కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉన్నందున చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీరు పలు కేసుల్లో నిందితులుగా ఉండి, అనేకసార్లు రిమాండ్‌కు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాలేదని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన 8 మందిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

**ఆ 8 మంది వివరాలు:** వడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్ వడ్డే రేవంత్ కుమార్ వడ్డే శివ కుమార్ మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరాచక చర్యలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సహకరించాలని సూచించారు.

# అపహరించాడు... అంతమొందించాడు!

### - ఏడేళ్ల చిన్నారిని చిదిమేసిన కిరాతకుడు - అనంతపురం జిల్లా యాడికిలో ఘటన



హత్యకు గురైన ముక్కుపచ్చలారని వేంచంద్ర(7)



కుందనకోట గుట్టల్లో నుంచి వేంచంద్ర మృతదేహాన్ని తెస్తున్న బంధువులు



నిందితుడు సర్వేష్

తాడిపత్రి, మార్చి 26 ప్రభాతవార్త: మానవత్వం మంటగలిసిన ఆ మానవ మృగాన్ని చూసి అడవి మృగాలు కూడా సిగ్గుతో తల దించుకుంటాయి. అభం శుభం తెలియని ఏడేళ్ల చిన్నారిని అపహరించి, కొండగుట్టల్లోకి ఎత్తుకెళ్లి, రాళ్లతో కొట్టి చంపి తన కిరాతకత్వాన్ని చాటుకున్న ఓ కిరాతకుని ఉదంతం అనంతపురం జిల్లా యాడికి మండలం కోనుప్పలపాడులో గురువారం వెలుగు చూసింది. సినీ ఫక్కీలో జరిగిన చిన్నారి అపహరణ..హత్య స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు కోనుప్పలపాడు గ్రామానికి చెందిన గోవిందుకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు వేంచంద్ర ఉన్నారు. వేంచంద్ర యాడికిలోని వాగ్దేవి ఉన్నత పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. పెద్దకూతురు లలిత గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న నిట్టూరుకు చెందిన సర్వేష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం సర్వేష్ ముఖానికి ముసుగు వేసుకొని ద్విచక్ర వాహనంలో వచ్చి కోనుప్పలపాడులో వేంచంద్ర పాఠశాల నుంచి వచ్చే బస్సు కోసం వేచి చూస్తున్నాడు. ఈ దృశ్యం కోనుప్పలపాడులో సిగరెట్, శీతలపానీయం తీసుకున్న ఓ దుకాణంలోని సిసి కెమెరాలో రికార్డు కావడం విశేషం. పాఠశాల బస్సు దిగగానే వేంచంద్రకు డబ్బులిచ్చి కురుకురేలు తీసుకొని వచ్చి తన ద్విచక్ర వాహనం ఎక్కమనడంతో బావే కదా అనే నమ్మకంతో సర్వేష్ క్రూరత్వం తెలియక వాహనం ఎక్కాడు. బస్సు పోయినా తన కుమారుడు ఇంటికి రాకపోయే సరికి చిన్నారి తల్లి కాంతమ్మ ఆరా తీసింది. అక్కడే ఉన్న చిన్నారులు ముసుగేసుకున్న వ్యక్తి వాహనంలో ఎక్కి వెళ్లాడని చెప్పారు. అనుమానమొచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చిన్నారి అపహరణ విషయం దావానంలా జిల్లా అంతటా వ్యాపించింది. ఎస్పీ జగదీష్ పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారిస్తున్న గ్రామస్థుల గుంపులో ఏమీ తెలియని అమాయకుని మాదిరిగా తన బావ మరిది కనిపించలేదని జనంతో పాటు ఫిర్యాదు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు సర్వేష్‌ను తమ వాహనంలో ఎక్కించుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

### కుందనకోట చుట్టూ కలకలం..!

పోలీసులు చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా కుందనకోటలో నిందితుడు వాడిన, సిసి పుటేజిలో కనిపించిన ద్విచక్రవాహనం లభ్యమైంది. సర్వేష్‌ను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టిన పోలీసులు చిన్నారి వేంచంద్ర ఆచూకీ చూపమని కుందనకోట పరిసర ప్రాంతానికి తీసుకొని వెళ్లారు. చీకటి పడటం, పోలీసులు కొద్దిగా అప్రమత్తతగా లేకపోవడంతో సర్వేష్ జారవిడుచుకొని పారిపోయాడు. పోలీసులు ఒకవైపు చిన్నారి ఆచూకీ కోసం, మరోవైపు నిందితుడిగా భావిస్తున్న సర్వేష్ కోసం మరింత ముమ్మరంగా గాలించారు. సర్వేష్ అటు తిరిగి ఇటు తిరిగి స్వగ్రామమైన నిట్టూరుకు చేరుకొని అతని చిన్నాన్న ఇంటిలో సేద తీరుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సర్వేష్‌ను తీసుకొని తిరిగి కుందనకోట కొండగుట్టల్లోకి తీసుకొని పోయి చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి నిందితుడు చూపించిన ప్రాంతానికి వెళ్లగా రాళ్ల మధ్యన విగత జీవిగా పడి ఉన్న వేంచంద్ర కనిపించాడు. దీంతో పోలీసులు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధువులు హతాశులయ్యారు. రాళ్లను తొలగించి, మృతదేహాన్ని వెలికి తీసి కొండ మీద నుంచి బయటకి తెచ్చేలోగా వందలాది మంది జనం అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని అక్కడిక్కడే కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున జనం కేకలు వేశారు. జనాన్ని అదుపు చేయడానికి పెద్ద ఎత్తున పోలీసులు సంఘటనా స్థలంలో మొహరించారు. అక్కడి నుంచి చిన్నారి మృతదేహాన్ని తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడని సమాచారం.

### చిన్నారి హత్యకు కారణమేంటి..?

తమకిష్టం లేకపోయినా తమ కూతురినిచ్చి అతనితో వివాహం జరిపించామని, కట్నం కింద ఇవ్వాల్సిన బంగారు కూడా తీసుకొని వెళ్లమని ఇటీవల పండుగకు తమ ఇంటికి వచ్చిన అల్లుడుతో చెప్పామని చిన్నారి తల్లి కాంతమ్మ మీడియాతో చెప్పింది. ఇటీవల పండుగకు వచ్చిన తన బావ సర్వేష్ పళ్లెంలోని మాంసాహారంలో తన కుమారుడు వేంచంద్ర వేలు పెట్టాడని మా పెద్ద కూతురైన తన భార్యతో చాలా నీచంగా మాట్లాడాడని ఆమె తెలిపింది. మా కుటుంబ సభ్యులందరినీ చంపేస్తానని తెలిసిన వారితో వ్యాఖ్యానించినట్లు మా చెవిన పడిందని, నా కొడుకును వాడు ఎలా చంపాడో పోలీసులు కూడా అతన్ని అలా చంపాలని ఆమె డిమాండ్ చేశారు.



# ఆ తల్లికి ఏ కష్టమొచ్చిందో

### - ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య యత్నం

### - నలుగురి పరిస్థితి విషమం

### కడప జిల్లా ప్రొద్దుటూరులో విషాదం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలోని ఈశ్వర్‌నగర్‌లో గురువారం ముగ్గురు పిల్లలకు విషమిచ్చి అనంతరం తల్లి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. ఈశ్వర్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటున్న భువనేశ్వరి తన ముగ్గురు పిల్లలు అయిన సుష్మ(13), నికిత(11), గణ(9)లతో పాటు తన అత్త అయిన తిరుపతమ్మతో కలిసి జీవిస్తున్నారు. ఏడాది కిందట తన భర్త అయిన వెంకట కృష్ణ పిల్లలను, భార్యను వదిలి వెళ్లిపోవడం జరిగింది. అయితే అత్త అయిన తిరుపతమ్మ తన కోడలు భువనేశ్వరిపై అనుమానంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చేవని ఈ నేపథ్యంలో భువనేశ్వరి మనస్తాపం చెంది స్కూలు నుంచి వచ్చిన ముగ్గురు పిల్లలకు కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇచ్చి అనంతరం ఆమె సేవించడం జరిగింది. మధ్యాహ్నం పూలు విక్రయించుకొని వచ్చిన తన అత్త తిరుపతమ్మ అపస్మార స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించారు. పరిస్థిత విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

27-3Pg6exHMNWJQE.qxd:27-3Pg6exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1



# తిరుమల సమాచారం

## నేడు శ్రీరామ నవమి ఆస్థానం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో శ్రీరామ నవమి ఆస్థానం నేడు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం హనుమంత వాహన సేవ, రాత్రి 9-10 గంటల మధ్య బంగారు వాకిలిలో ఆస్థానం నిర్వహిస్తారు. మరుసటి రోజు సీతారాముల పట్టాభిషేక ఆస్థానం ఉంటుంది. ఇది చైత్ర శుద్ధ నవమి నాడు జరుపుకునే ప్రధాన ఉత్సవం. దీనికి ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ తిరుమలలో నిర్వహిస్తారు. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. పట్టాభిషేక ఆస్థానం: శ్రీరామనవమి మరుసటిరోజు శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల, పుష్పాలతో, వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలు అందిస్తున్నారు. భూరీ విరాళాలిస్తున్న దాతలు పలు ట్రస్ట్‌లకు ఇస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మ్రి వెంకటరెడ్డి, మ్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించారు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



## టిటిడి ట్రస్ట్‌లకు రూ.60 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పథకాలకు పలువురు దాతలు విరాళాలిచ్చారు. గురువారం ఉదయం పలువురు దాతలు తమవంతుగా విరాళాలను వివిధ పథకాలకు అందించారు. వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు పలువురు దాతలు రూ.60 లక్షలు విరాళంగా అందజేశారు. చెన్నైకు చెందిన రేవతి విశ్వనాథ్ రూ.40 లక్షలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన వి.శ్రీ భవేశ్ చౌదరి రూ.10,07,777 విరాళంగా అందించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పొనకల నాగేంద్ర రావు రూ.10 లక్షలు విరాళం డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత విరాళమిచ్చారు. గురువారం ఉదయంటిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలిసి హైదరాబాద్‌కు చెందిన లియాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత కంది ఆశోక్ కుమార్ విరాళం అందజేశారు.



## తిరుమలలో 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.

చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి "వసంతోత్సవ"మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

● బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేత ● వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



మార్కాపురం ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త: మార్కాపురం వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదం సంఘటన తెలుసుకున్న వెంటనే ఆయన మార్కాపురం చేరుకుని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కర్నూలులో, మార్కాపురంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి కోలుకోలేని కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మార్కాపురం వైద్యశాలలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో 20 మందికి పైగా క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అదే మార్కాపురంలో మెడికల్ కళాశాల ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దూరదృష్టితోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం వాటిని పట్టించుకోలేదన్నారు. మార్కాపురం వైద్యశాలలో అన్ని సౌకర్యా లుంటే క్షతగాత్రులను తరలించే పరిస్థితి ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల చొప్పున పరిహారం అందజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గాయ పడిన వారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ప్రభుత్వం సహాయమందించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మైనార్టీ నాయకులు షంషీర్ అలీబేగ్ పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వైయస్ జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని అమరావతిపై సమగ్ర విధానం రూపొందించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేయటం కోసం ఈనెల 28వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరుగుతున్న సందర్భంగా రాజధానిపై సమగ్ర విధానం రూపొందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాజధానికి చట్టబద్ధత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైంది. కేంద్రం ఇప్పటికే 12 సంవత్సరాలు జాప్యం చేసింది. ఇప్పుడైనా తీర్మానం అవసరమే. 2014లో రాజధానిపై ప్రత్యేకంగా కేంద్రీకరించినా ఒక్క అడుగు కూడా ముందుకు కదలని కారణంగా చివరకు దాని అస్తిత్వమే ప్రమాదంలో పడిన అనుభవం నుండి రాష్ట్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలి. ఆచరణ సాధ్యం కాని మెగా ప్రాజెక్టులు, మాస్టర్ ప్లాన్లు చేపట్టి చివరికి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, ఆ భారాన్నంతా ప్రజలపై మోపటం సమ్మతం కాదు. రాష్ట్ర విభజన అనంతరం రాజధానిని నిర్మించే బాధ్యత కేంద్రంపై ఉన్నది. కానీ కేంద్రం ఆ బాధ్యత నుండి తప్పుకొని అప్పులు ఇప్పించేందుకు మాత్రమే పరిమితమవుతున్నది. అందువల్ల అసెంబ్లీలో ప్రత్యేక నిధుల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అలాగే గతంలో అసెంబ్లీ ఆమోదించిన 29 గ్రామాలనే క్యాపిటల్‌గా వేగంగా ఒకే దశలో రాజధానిని నిర్మించాలి. దాన్నే రాజధానిగా చట్టబద్ధం చేయాలి. అమరావతి చుట్టూ అభివృద్ధి అయ్యే మిగతా ప్రాజెక్టులన్నీ రాజధాని చట్ట పరిధి నుంచి విడగొట్టాలి. ఇప్పటికే భూ సమీకరణ కింద రైతుల నుండి తీసుకున్న భూములన్నిటికీ చట్ట ప్రకారం ప్లాట్లు, పెన్షన్లు, ఇతర వాగ్దానాలు అమలు చేయడంపై కేంద్రీకరించాలి. ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరై గతంలో తాము చేసిన పొరపాటును దిద్దుకొని ఈ తీర్మానాన్ని బలపరచాలని సిపిఎం కోరుతున్నదన్నారు. అమరావతి అభివృద్ధితోపాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యతగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలి. విభజన చట్టంలోని హామీలన్నీ త్వరితగతిన అమలు చేయాలి. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం భరించాలని అనే అంశాలను అమరావతికి చట్టబద్ధత కోసం చేసే తీర్మానంలో పరిగణనలోనికి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేసింది.

# ఇంటర్ సెకండియర్ కొత్త సిలబస్ లీక్ కేసు నమోదు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ సెకండ్ ఇయర్ కొత్త సిలబస్ లీక్ వ్యవహారంలో కేసు నమోదైంది. తెలుగు సంస్కృత అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో ప్రభుత్వం కొత్త సిలబస్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తెలుగు అకాడమీ, ఇంటర్ బోర్డు నుంచి సిలబస్ విడుదల చేయకముందే సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులో న్యూ సిలబస్ పిడిఎఫ్ క్లిప్పింగ్స్ ప్రత్యక్షమయ్యాయి. కొత్తగా ప్రవేశపెడుతున్న సెకండ్ ఇయర్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ లీక్ అవడంపై విజిఎస్ పబ్లిషర్స్‌కు తెలుగు అకాడమీ నోటీసులు ఇచ్చింది. కొత్త సిలబస్ బుక్స్ ప్రింటింగ్‌కు ముందే కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ పిడిఎఫ్‌లు లీకయినట్లు గుర్తించింది. దీంతో తెలుగు, సంస్కృత అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కంప్లైంట్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పాఠ్యపుస్తకాలు ముద్రించకముందే పిడిఎఫ్‌లు సామాజిక మాధ్యమాల్లో రావడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. విజిఎస్‌కు ఇచ్చిన వర్క్‌ఆర్డర్‌ను రద్దు చేయాలని తెలుగు, సంస్కృత అకాడమీ డైరెక్టర్ రంజిత్ బాషాను ఆదేశించింది. విజిఎస్ వద్ద నుంచే పిడిఎఫ్‌లు లీకైనట్లు తేలడంతో ఆ సంస్థపై క్రిమినల్ కేసు పెట్టాలని పేర్కొంది.



ఒంగోలుకు తరలించిన క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇస్తున్న జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం

### ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఒంగోలు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి భరోసా ఇచ్చారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాల నుంచి మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు జిల్లా వైద్యశాలకు తరలించిన క్షతగాత్రులను జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలందిస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ దుర్ఘటన బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకునేలా చర్యలు చేపట్టిందన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం సహాయమందిస్తుందన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందరూ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, జిల్లా అధికారులు ఉన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ముమ్మర వాహన తనిఖీలు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు జరుగుతున్న తనిఖీల సందర్భంగా అన్ని రకాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, పొల్యూషన్ మరియు ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వాహనదారులపై భారీగా చలాన్లు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన కేసులు నమోదు చేశారు. గంజాయి, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా జరగకుండా వాహనాల డిక్కీలను, అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేశారు. ప్రజల రక్షణే పోలీసుల ప్రాధాన్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# వేసవి సెలవుల్లోనే ప్రణాళికలు!

● తక్కువ సమయంలోనే గోవిందుని దర్శనభాగ్యం ● ఏఐ అమలులో వేగంగా అడుగులు



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: "ఏడుకొండలవాడా గోవిందా... ఆపదమొక్కులవాడా గోవిందా.. నామంతో తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంగా ఇప్పటికే భక్తుల నుండి ముఖాముఖిగా సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించిన మేరకు త్వరలోనే ఈ దిశగా అడుగులేయనున్నారు . టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారథ్యంలోని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పాలకమండలి ఏఐ(కృత్రిమ మేధ) టెక్నాలజీ అమలు చేస్తున్నారు. ఈవిధానంలో తొలుత భక్తుడి ముఖగుర్తింపు రికార్డు చేసిన తరువాత ఓ కియోస్క్ నుండి బార్‌కోడ్ రశీదు టోకెన్ వస్తుంది. అందులో భక్తుడి వివరాలు, దర్శనం సమయం ఉంటుంది. నిర్దేశిత సమయానికి భక్తులు క్యూలైన్‌లో ప్రవేశిస్తే ముఖ గుర్తింపు ఆధారంగా స్వయంచాలికమైన (ఆటోమేటిక్‌గా) గేటు తెరచుకుంటుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలన చేసిన టిటిడి ఇప్పుడు సిఎం సూచనలతో మరింత త్వరగా అమలుచేయనుంది. సామాన్యభక్తులకు వీలైనంత వరకు ఐదారుగంటల్లోనే ఆ దేవదేవుని దర్శనం చేయించాలని అధికారుల ఆలోచన. సాధారణ రోజుల్లోనే తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో 40వేల మందిపైగా భక్తులు ఆన్‌లైన్‌లో దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులు ఇలా ఉన్నారు. వీరంతా నిర్దేశిత సమయానికి క్యూలైన్లోకి ప్రవేశిస్తే నాలుగుగంటల్లోపే ఆనందనిలయంలోనికి చేరుకుని ఏ దివ్యమంగళరూపాన్ని దర్శించుకుంటున్నారు. భక్తులు మహాలఘులో ఆ శ్రీవారిని సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటుండటం విశేషం. ఆలయంలోపల కూడా భక్తులను లాగడం గానీ, ముందుకు తోయడంగానీ అలాంటి రగడ లేదు. రోజువారీగా మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ పాలకమండలి చూస్తోంది. ఆలయంలోపల టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించడంలో పాలకమండలి, అదఇకారులు సఫలీకృతులయ్యారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు.

ఇక రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలనేది అధికారుల యాక్షన్ ప్లాన్. క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయన పనితీరు మారింది.

## ప్రేమ వివాహం... భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం

# అక్రమ నిర్బంధం కిందకు రాదు

## హైకోర్టు విస్పష్ట తీర్పు




విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రేమ వివాహం చేసుకుని భర్తతో ఇష్ట పూర్వకంగా జీవించడం అక్రమ నిర్బంధం కిందకు రాదని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మేజరయిన యువతికి ఎవరితో ఉండాలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసినా వర్తించదని తేల్చిచెప్పింది. తమ కుమార్తెను ఓ వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని తల్లిదండ్రులు కోర్టులో నివేదించారు. ఆ యువతిని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఎవరితో ఉండాలో నిర్ణయం తీసుకునే హక్కు ఆ యువతికి ఉంటుందని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గుంటూరు జిల్లా పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన బి.ఆనందబాబు కూలి పనులు చెసుకునే వారు. ఆయనకు ఇంజనీరింగ్ రెండో ఏడాది చదువుతున్న ఓ కుమార్తె ఉంది. తమ కుమార్తెను అక్రమంగా తమ అనుమతి లేకుండా నిర్బంధించాడంటూ పల్నాడు జిల్లా యడ్లపాడు మండలానికి చెందిన ఓ యువతి తల్లిదండ్రులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచేలా పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయంపై యువతిని వివరాలు అడగగా తాను మేజర్ అని తెలిపింది. తన తల్లిదండ్రులు కోర్డులో వేసిన పిటిషన్ ఆధారంగా న్యాయవాదులు పలు ప్రశ్నలు వేశారు ఆనంద్‌బాబు అనే వ్యక్తి తనను బలవంతంగా తీసుకువెళ్లిపోయారా అని ప్రశ్నించారు. దానికి ఆ యువతి లేదని సమాధానం ఇచ్చింది. ఆనందబాబుతో తాను ప్రేమలో ఉన్నందున కలిసి జీవించాలి నిర్ణయించుకున్నానని యువతి స్పష్టం చేసింది. అందుకోసం అతన్ని పెళ్లి చేసుకోడానికి ఇష్టపూర్వకంగా తానే వెళ్లానన్నారు. ఇద్దరమూ చర్చిలో పెళ్లి చేసుకున్నామన్నారు. తాను పూర్తిగా ఇష్టపడే ఆనందబాబుతో జీవిస్తున్నానని తెలిపింది. యువతి సమాధానాలు విన్న తల్లిదండ్రులు కుమార్తెతో మాట్లాడాలని భావించారు. దాంతో కోర్డు అనుమతి తీసుకుని కుమార్తెతో మాట్లాడారు. అయినా యువతి తన భర్తతో జీవించాలనే నిర్ణయం తీసుకున్నట్లు కోర్డుకు నివేదించింది. అయితే యువతి మైనర్‌గా ఉన్నప్పుడు ఆనందబాబు గర్భవతిని చేశాడని, అలా జరిగిన వెంటనే ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇరువురి నుంచి వాదనలు విన్న ధర్మాసనం తన తుది నిర్ణయాన్ని వెల్లడించింది. ఎవరితో కలిసి ఉండాలనే నిర్ణయం మేజర్ అయిన యువతికి తీసుకునే హక్కు ఉంటుందని, దానిని ఎవరూ తప్పుబట్టేందుకు లేదని కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించింది. అలానే ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ పని చేయదని తేల్చిచెప్పింది. యువతి మైనర్‌గా ఉన్నప్పుడు జరిగిన విషయంపై అభ్యంతరం ఉంటే చట్టప్రకారం ఇతర మార్గాలను అనుసరించాలని సూచించింది. అలాగే యువతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

ong-7_ong-7.qxd 3/27/2026 12:58 AM Page 1



# నర్సీపట్నం శ్రీ మరిడమ్మ అమ్మవారి పండగకు పకడ్బందీ ఏర్పాట్లు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, ప్రభాతవార్త**

నర్సీపట్నంలో ఈ నెల 31, ఒకటవ తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీమరిడమ్మ అమ్మవారి పండగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వి.వి. రమణ, డిఎస్పి శ్రీనివాస్ మరియు ఎనిమిది శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. లక్ష మందికి పైగా హాజరయ్యే ఈ వేడుకల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్ తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. రాత్రి వేళల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల దృష్ట్యా మహిళలు, పిల్లల భద్రత కోసం సుమారు 300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అలాగే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టామని వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం అదనంగా 100 మంది కార్మికులను రప్పించడంతో పాటు, త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఆరు వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విశాఖ నుంచి 8 భారీ జనరేటర్లు సిద్ధం చేశామని, అగ్నిమాపక సిబ్బందిని సైతం అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. ప్రజలందరూ సహకరించి ఈ పండగను విజయవంతం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు.









విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

## జీవీఎంసీ ప్రత్యేకాధికారి జిల్లా కలెక్టర్‌కు పలువురు శుభాకాంక్షలు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



జీవీఎంసీ ప్రత్యేకాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను గురువారం తన ఛాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ సత్యవేణి, సెక్రటరీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



తగరంపూడి గుడివాడ గురునాథ్ రావు గారి విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా తగరంపూడి గ్రామంలో "స్వర్గీయ మాజీ మంత్రి వర్యులు" శ్రీ గుడివాడ గురునాథ్ రావు గారి విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు జిల్లా నలుమూలల నుంచి తగరంపూడి వెళ్లారు.... కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీ బూడి ముత్యాల నాయుడు గారు, మాజీ మంత్రి పశ్చిమ గోదావరి జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ గారు, జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గారు మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు గారు, కరణం ధర్మశ్రీ గారు,అన్నెంరెడ్డి అదీప్ రాజు గారు, చింతలపూడి వెంకట్రామయ్య గారు, అనకాపల్లి ఇంచార్జ్ మాలసాల భరత్ గారు, రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు గారు, జిల్లా జనరల్ సెక్రెటరీ శీరం నరసింహమూర్తి గారు ఎంపీపీ లు జడ్పీటీసీలు రాష్ట్ర జిల్లా నియోజకవర్గం మండలాల అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

## బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌తో వియంఆర్‌డిఎ చైర్మన్ భేటి

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ ఆంజనేయులు గారు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు విశాఖ పర్యటన సందర్భంగా ఈ రోజు వియంఆర్‌డిఎ చైర్మన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ వి తేజ్ భరత్ గార్లను మర్యాదపూర్వకంగా కలిసి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ పరిధికి రూపొందించబడిన బృహత్ ప్రణాళిక గురించి, వియంఆర్‌డిఎ పరిధిలోని పార్కుల నిర్వహణ, సాంకేతిక విభాగం తరుపున చేపడుతున్న పలు అభివృద్ధి పనులు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో బళ్ళారి మేయర్, సభ్యులు శ్రీ గెడ్డప్ప, సభ్యులు శ్రీ రంజిత్ కుమార్, జాయింట్ కమిషనర్ శ్రీ రమేష్ కార్యదర్శి శ్రీ మురళీకృష్ణ, ముఖ్య ప్రణాళికాధికారిణి శ్రీమతి శిల్పా, ముఖ్య గణాంకాధికారి శ్రీ హరిప్రసాద్ ప్లానింగ్ ఆఫీసర్లు మోనిక, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప్ నాయుడిని పరామర్శించిన అవంతి..

**- జెడ్పీటీసీ కోరాడ వెంకట్రావుతో మాట్లాడిన మాజీ మంత్రి**

**ఆనందపురం (భీమిలి), మార్చి 26, ప్రభాతవార్త**



ఆనందపురం మండలం జెడ్పీటీసీ, (సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు) కోరాడ వెంకట్రావు ద్వితీయ కుమారుడు ప్రతాప్ నాయుడు ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావు ఆరా తీశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో అమెరికన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రతాప్ నాయుడిని గురువారం ఆయన పరామర్శించారు. వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్న అవంతి.. ప్రతాప్ నాయుడికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జెడ్పీటీసీ కోరాడ వెంకట్రావుతో కాసేపు మాట్లాడి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయక స్వామి హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



శ్రీ సంపత్ వినాయక స్వామి వారి దేవాలయంలో ఉన్న 4 ధర్మ హుండీలను శ్రీయుత ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల కుటుంబ సభ్యులు శ్రీ టి. ఆర్. చోళన్ మరియు శ్రీ యమ్. శ్రీధర్, ఇన్స్పెక్టర్, దేవదాయ ధర్మదాయ శాఖ, విశాఖపట్నం వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ శీజు సేవా సమితి సభ్యులు మరియు జి. గోవింద రెడ్డి, ఆలయ సిబ్బందిచే లెక్కింపు జరిగినది. ఈ హుండీల ద్వారా తేదీ :26/02/2026 నుండి తేదీ: 26/03/2026 వరకు రూ.22,60,506/ ఆదాయం వచ్చినది.బంగారం 1.247 గ్రాములు వెండి 59.500 గ్రాములు, బ్యాంకర్ చెక్ రూ 111/ మరియు 226 అమెరికన్ డాలర్స్,సౌదీ 5 రియల్స్, హాంగకాంగ్ డాలర్స్ 10, కౌంబోడియా 100 రియాల్స్ వచ్చియున్నవి. ఈ ఆదాయమును యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆశిల్ మెట్ట, విశాఖపట్నం బ్రాంచ్ అధికారులకు అప్పగించడమైనది.

## 144 ఎకరాల భూసేకరణ సమస్య పరిష్కారానికి చర్యలు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



1982 సంవత్సరములో వుడా వియంఆర్‌డిఎ వేపగుంట గ్రామంలో చేపట్టిన 144 ఎకరాల భూసేకరణకు సంబంధించి ఉన్న సమస్య గురించి సానుకూల పరిష్కారం కనుగొనే దిశగా చర్యలు చేపట్టడానికి వియంఆర్‌డిఎ చిల్డ్రన్స్ అరీనాలో వియంఆర్‌డిఎ చైర్మన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్ గారి ఆధ్వర్యంలో స్థానిక రైతులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం గత 45 సంవత్సరాల కాలంగా ఉన్న ఈ సమస్యను ప్రస్తుతం చట్ట బద్ధంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుందామని అన్నారు. గౌ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టిలో కూడా ఈ సమస్య ఉందన్నారు. పెందుర్తి శాసన సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సానుకూలంగా పరిష్కరించే దిశగా తన హయాంలో చర్యలు తీసుకున్నానని, సామరస్యంగా మనమందరం తగిన నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్దామని అన్నారు. తదుపరి మెట్రోపాలిటన్

మిగతా 8..లో

## సంక్షేమం..అభివృద్ధికి సమ ప్రాధాన్యమిచ్చి

# జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి..

**- కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో తీసుకున్న నిర్ణయాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పలు కీలక సూచనలు చేశారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. వడగాలుల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి ప్రజల్లో అవగాహన పెంచాలని, హీట్‌వేవ్ పరిస్థితులకు ముందస్తు సిద్ధత అవసరమని పేర్కొన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మనుషులు, పశువులకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేసిన కలెక్టర్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు నిధులు అందకపోతే వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ పెంచి గ్యాస్ సిలిండర్ డెలివరీలు నిర్ణీత సమయంలో జరిగేలా చూడాలన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని పక్కాగా అమలు చేయాలని, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ మాడ్యూల్ అమలుతో పాటు వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అవసరమైన మరమ్మతులను వేసవి సెలవుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రతి నెల కనీసం 36 యూనిట్లు,

మిగతా 8..లో

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ప్రభాతవార్త**





పిల్లలతో కలిసి భోజనం రుచి చూసి, భోజన నాణ్యత, పరిసరాలు పరిశుభ్రతను పరిశీలించిన ఎమ్మెల్యేజీవీఎంసీ 33వ వార్డ్ పరిధిలో ఉన్న ఎం.జీ.ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత,టాయిలెట్ల పరిశుభ్రత పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం రుచి చేశారు .అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 8..లో

## ఉన్నతమైన చదువుతో ఉజ్వల భవిష్యత్తు

**- పైడా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్**

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త**




ఉన్నతమైన చదువు... క్రమశిక్షణ ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు.. పైడా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ ఆలోచింపజేసిన విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు

జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కచ్చితంగా కొన్ని సిద్ధాంతాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. పాత జైల్ రోడ్డులో పైడా మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం డిగ్రీ విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సరోజ్, అధ్యాపకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలోని కళాశాల విద్య ద్వారానే ఎటువంటి భవిష్యత్తు వస్తుందో ఆధారపడుతుందని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు, ఉజ్వల భవిష్యత్తుకై ప్రణాళిక బద్ధమైన చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సరోజ్ మాట్లాడుతూ ఉన్నత విలువలను కలిగి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు , మెడల్స్, మెమెంటోళ్లు ముఖ్య అతిథి చేతుల మీదగా అందజేశారు. తదుపరి విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాల్లో కళ్ళకు గంతలు కట్టుకొని భారతీయ ఔవునత్యాన్ని తెలియజేస్తూ ప్రదర్శించిన తీరు విశేషంగా అలరించింది.డ్రగ్ మహమ్మారి. విద్యార్థి దశలో తప్పుదోవ పడుతున్న అంశాలపై వేసిన స్కిట్స్ నృత్య ప్రదర్శన ఆలోచింప జేసింది.కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

**- దొంగతనాలు అరికట్టాలని వాసుపల్లి జానకిరామ్ డిమాండ్**

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ (ఇండియా) అధ్యక్షులు శ్రీ జానకిరామ్ వాసుపల్లి విశాఖపట్నం చేపల హార్బర్‌లో తాగునీటి తీవ్ర కొరత మరియు భద్రతా సమస్యలపై తక్షణ దృష్టి పెట్టాలని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, జిల్లా కలెక్టర్ మరియు ఫిషరీజ్ డిపార్ట్‌మెంట్ అధికారులకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా ఫిషరీజ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు ని కలసి వినతిపత్రం అందజేశారు. వేసవి కాలం ప్రారంభమవుతుండటంతో ఫిషింగ్ హార్బర్‌లో తాగునీరు తీవ్ర సమస్యగా మారింది. ప్రస్తుతం ఉన్న తాగునీటి ట్యాంకులు మరియు పైప్‌లైన్లు చాలా పాతవి, దెబ్బతిన్నవి, లీక్ అవుతున్నాయి మరియు సరిగ్గా పని చేయడం లేదు. ట్యాంకులు చాలా కాలంగా శుభ్రం చేయకపోవడం వల్ల నీరు కలుషితమవుతోంది. ఫలితంగా వేలాది మంది

మిగతా 8..లో

## మరిడమ్మ జాతరలో చింతకాయల విజయ్

*- రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నిరంతరం నడవడం వెనుక కారణం ఏమిటి?*

*- ఈ సంప్రదాయం చూసిన ప్రతి ఒక్కరికీ ఈ ప్రశ్న వస్తుంది... దానికి కారణం ఇదే!*

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



నర్సీపట్నంలో శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గరగల జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు వారి పాత నివాసం వద్ద ఆయన సతీమణి చింతకాయల పద్మావతి గారు కుటుంబ సమేతంగా గరగలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వేడుకలకు అంకురార్పణ చేశారు. తాతల కాలం నాటి నుండి ఆనవాయితీగా వస్తున్న ఈ పవిత్ర సాంప్రదాయాలకు వారి కుటుంబం ఎంతో భక్తిశ్రద్ధలతో పెద్దపీట వేస్తోంది.

మిగతా 8..లో

## గీతంలో సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాప్

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "ప్రొటెక్టింగ్ డిజిటల్ అసెట్స్ ఏ ప్రాక్టికల్ అప్రోచ్ టు సైబర్ థ్రెట్స్" అనే అంశంపై మార్చి 23 నుంచి నిర్వహిస్తున్న వర్క్‌షాప్ గురువారం తేది:26 03 2026న ముగిసింది. ఈ కార్యక్రమంలోఆధునిక సైబర్ ముప్పుల మరియు భద్రత విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.ఉమాదేవి పర్యవేక్షణలో డాక్టర్ ఎమ్.శేషాయి మరియు ఎమ్.సురేష్‌కుమార్ సమన్వయకర్తలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్‌సిఎ,బిసిఎ మరియు ఎమ్మెస్సీ డేటా సైన్స్ విభాగాలకు చెందిన సుమారు 150 మంది

మిగతా 8..లో

## జిమ్‌సర్ ఆసుపత్రిలో అడ్వాన్స్‌డ్ న్యూరోఫిజియాలజీ ల్యాబోరేటరీ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**




గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి(జిమ్‌సర్) ఆసుపత్రి జనరల్ మెడిసిన్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ న్యూరోఫిజియాలజీ ప్రయోగశాలను గురువారం జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల నాడీ సంబంధిత పరీక్షలు, ఒకే చోట అందుబాటులోకి రావడం రోగులకు ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. క్లీనికల్ డయోగ్నోస్టిక్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ శిక్షణ మరియు పరిశోధన రంగాలలో జిమ్‌సర్ మెడికల్ కాలేజీ సాధించిన మరో మైలురాయి అని కొనియాడారు. కార్యక్రమంలో జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ సత్యవరప్రసాద్, జిమ్‌సర్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ కార్తీక్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధిపతులు, వైద్యులు, పోస్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటైన ఈ అధునాతన పరీక్షా కేంద్రంలో నాడీ వ్యవస్థల సమగ్ర విశ్లేషణ కోసం అత్యాధునిక రోగనిర్ధారణ పరికరాలను అమర్చారు. ఇక్కడ అందుబాటులో ఉన్న ముగేమ్యైన పరీక్షలు నరాల పనితీరు మరియు కండరాల స్థితిగతుల పరిశీలన, మెదడులోని విద్యుత్తు కార్యకలాపాల నమోదు (ముఖ్యంగా ఫిట్స్, ఎపిలెప్సీ నిర్ధారణకు), దష్టి, వినికిడి మరియు కండరాల బలహీనత, నాడీ వ్యవస్థ పనితీరును ఈ ప్రయోగశాలలో అధ్యయనం చేస్తారు. అలాగే అధునాతన పరికరాల సహాయంతో పక్షవాతం, ఫిట్స్ పార్కిన్సన్, కండరాల క్షీణత, నరాల బలహీనత వంటి వ్యాధులను ఖచ్చితంగా గుర్తించి సకాలంలో చికిత్స అందించవచ్చునని వైద్యులు తెలిపారు.

మిగతా 8..లో

# విశాఖ పోర్టుకు క్రూడ్ ఆయిల్ :నౌకల తాకిడి పెరిగిన రాకపోకలు

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:**




విశాఖపట్నం పోర్టులో క్రూడ్ ఆయిల్ రవాణా కార్యకలాపాలు మార్చి నెలలో గణనీయంగా పెరిగాయి. దేశీయ, విదేశీ పోర్టుల నుంచి భారీ స్థాయిలో క్రూడ్ ఆయిల్ నౌకలు చేరుకుని డిశ్చార్జింగ్, బ్యాక్‌లోడింగ్ కార్యకలాపాలు కొనసాగించాయి. పోర్టు అధికారుల వివరాల ప్రకారం మార్చి నెలలో మొత్తం పది క్రూడ్ ఆయిల్ నౌకలు పోర్టుకు చేరుకున్నాయి. మార్చి 1న ఎం.టి. స్వర్ణ బ్రహ్మపుత్ర నౌక 68 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌తో కాకినాడ నుంచి చేరింది. అనంతరం 64 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌ను ముంబైకు బ్యాక్‌లోడింగ్ చేసి మార్చి 8న బయలుదేరింది. మార్చి 6న ముంబై నుంచి 49 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌తో ఎం.టి. స్వర్ణ సింధు చేరుకుని అదే నెల 8న ప్రయాణం కొనసాగించింది. ఇరాక్‌లోని బస్రా పోర్టు నుంచి భారీగా క్రూడ్ రవాణా కొనసాగింది. ఎం.టి. దేశ్ విశాల్ నౌక మార్చి 7న 204 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌తో చేరి మార్చి 10న బయలుదేరగా, అదే నౌక మరోసారి మార్చి 12న 112 వేల మెట్రిక్ టన్నులతో చేరి మార్చి 14న తిరిగి ప్రయాణమైంది. రష్యాలోని నోవోరోస్సిస్క్ పోర్టు నుంచి 140 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌తో ఎం.టి. వెలోరా నౌక మార్చి 13న చేరి మార్చి 15న బయలుదేరింది. గాబోన్ దేశంలోని జెంటిల్ పోర్టు నుంచి 102 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌తో వచ్చిన ఎం.టి. డెల్టా కనారిస్ నౌక మార్చి 17న చేరి మరుసటి రోజు బయలుదేరింది. దేశీయ పోర్టుల నుంచి కూడా రవాణా కొనసాగింది. ముంద్రా నుంచి 79 వేల మెట్రిక్ టన్నులతో ఎం.టి. స్వర్ణ గంగా, కాకినాడ నుంచి 67 వేల మెట్రిక్ టన్నులతో ఎం.టి. స్వర్ణ గోదావరి నౌకలు మార్చి 20న చేరుకుని మార్చి 22న బయలుదేరాయి. మార్చి 22న కాకినాడ నుంచి 82 వేల మెట్రిక్ టన్నుల

మిగతా 8..లో

ong-9_ong-9.qxd 3/27/2026 12:59 AM Page 1



## ఆర్కే బీచ్‌లో సందర్శకులను ఆకర్షిస్తున్న ఎత్తైన ఇసుక బకెట్

**ఆరిలోవ, మార్చి 26, ప్రభాతవార్త**

విశాఖపట్నం ఆర్కే బీచ్ అంటేనే ఎన్నెన్నో విశేషాలు ఉవ్వెత్తున ఎగిసిపడే అలలు, ఉదయపు నడకలు, సాయంత్రపు విహారాలు, అప్పుడప్పుడు కనిపించే ఇసుక కోటల సమాహారం. కానీ ఈ వారం, ఇసుకతో భారీ పరిమాణంలో కేఎఫ్‌సీ బకెట్ ఒకటి ఆవిర్భవించడంతో బీచ్‌కు వచ్చినవారు ఆశ్చర్యానికి లోనయ్యారు. స్థానిక స్యాండ్ ఆర్టిస్ట్ ఆకునూరు బాలాజీ వరప్రసాద్ కేవలం బీచ్ ఇసుకను మాత్రమే ఉపయోగించి, 48 గంటల పాటు శ్రమించి దీన్ని రూపొందించారు. ఈ అద్భుతమైన కళాఖండాన్ని రూపొందించేందుకు 7 టన్నులకు పైగా ఇసుకను వినియోగించారు. ఈ కళాఖండం ప్రపంచంలోనే అత్యంత గుర్తింపు పొందిన బ్రాండ్ చిహ్నాలలో ఒకటిగా మార్చింది. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని పేరుపాలెం, మంగినపూడి, బాపట్ల బీచ్‌లతో పాటు భారతదేశంలోని పలు బీచ్‌లలో 700కు పైగా ఇసుక శిల్పాలను రూపొందించారు. ఆయన కోనార్క్ అంతర్జాతీయ ఇసుక కళా ఉత్సవంలో నాలుగుసార్లు విజేతగా నిలిచారు. బీచ్ రోడ్‌లో కేఎఫ్‌సీ తన సరికొత్త రెస్టారెంట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శిల్పాన్ని రూపొందించారు. దీనితో విశాఖపట్నంలోని ఈ సుపరిచితమైన ప్రదేశం ఒక ఆకర్షణీయమైన ఫోటో స్పాట్‌గా మారింది. ఆసక్తిగల సందర్శకులు నిరంతరం ఇక్కడ ఆగి ఫోటోలు తీసుకునేందుకు, వీడియోలు చిత్రీకరించుకునేందుకు, ఈ ఊహించని దృశ్యాన్ని ఆన్‌లైన్‌లో స్నేహితులతో పంచుకునేందుకు ఆసక్తి చూపిస్తూ వస్తున్నారు. నగరంలో 14వ కేఎఫ్‌సీ రెస్టారెంట్ మరి వైజాగ్ వాసులారా, ఇంకెందుకు ఆలస్యం? ఇప్పుడే కేఎఫ్‌సీ బీచ్ రోడ్‌కు వచ్చి, మీరే స్వయంగా అనుభూతి చెందండి.

## నగర భద్రతకు మరింత బలం

**విశాఖలో 120 సీసీ కెమెరాల ఏర్పాటు కీలక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా సీపీ శంఖబ్రత బాగ్చి**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**




విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి 120 సీసీ కెమెరాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు. ప్రజల భాగస్వామ్యం, దాతల సహకారంతో సమకూరిన ఈ కెమెరాలను నగరంలోని కీలక కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అమర్చనున్నారు. రూ.44 లక్షల విలువైన ఈ 120 సీసీ కెమెరాలను సిఎస్ఆర్ నిధుల ద్వారా హిందుజా ఫౌండేషన్ అనుబంధ సంస్థల సహకారంతో సమకూర్చారు. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి నగరవ్యాప్తంగా నేరాల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించనునట్టు సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు..పోలీస్ స్టేషన్ వారీగా చూస్తే, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తలసముద్రం, బంజారాహిల్స్ జంక్షన్, లైట్ హౌస్ అప్రోచ్, పోర్ట్ మెయిన్ ఏరియా, కోస్ట్ గార్డ్, ఫస్ట్ టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతాల్లో 20 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, జెండా చెట్టు ఏరియా, అల్లిపురం, బుషికొండ నగర్, బల్లయ్యశాస్త్రి లేఅవుట్, చలువతోట, బంగారమ్మ మెట్ట, మరికొన్ని డివిజన్ ప్రాంతాల్లో 22 కెమెరాలు అమర్చనున్నారు.మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్.కే బీచ్, వీఎంసీ ఏరియా, పాండురంగాపురం, కాశీపట్నం టెంపుల్ ఏరియా, అంబికా సీ గేట్ హోటల్ రోడ్, క్లిప్పింగ్ డే క్లబ్ పరిసరాల్లో 20 కెమెరాలు ఏర్పాటు చేస్తారు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మ్యూజియం రోడ్, ఏఎస్ఆర్ రోడ్, శ్రీకృష్ణాపురం, డాక్టర్స్ కాలనీ, ఎస్.వీ.పి నగర్ రోడ్, నాలుగో పట్టణ స్టేషన్ వెనుక ప్రాంతాల్లో 20 కెమెరాలు అమర్చనున్నారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ.యూ టెక్ పార్క్ రోడ్, సాలిపేట, ఎన్.ఏ.డి సబ్ రోడ్, అంగడి డిబ్బ, దండుబజార్ ప్రాంతాల్లో 12 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో భవానీ గార్డెన్స్, తుమ్మడ పాలెం, సుబ్బలక్ష్మి నగర్, దర్గా నగర్, కంచరపాలెం, కిండం వీధి, ఆర్.పీ నగర్ ప్రాంతాల్లో 20 కెమెరాలు అమర్చనున్నారు.ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుచ్చిరాజుపాలెం, రెడ్డి పాలెం, గవరపాలెం ప్రాంతాల్లో 6 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.ఈ కెమెరాలన్నీ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయబడతాయనీ సిపి బాగ్చి తెలిపారు.. నగరంలో ఇప్పటికే విస్తృతంగా అమర్చిన సీసీ కెమెరాలతో పాటు ఇవి కూడా నేర నియంత్రణలో కీలక పాత్ర పోషించనున్నాయని తెలిపారు. తాను సీపీ గా బాధ్యతలు చేపట్టిన 2024 జనవరి నుంచి ఇప్పటివరకు ప్రజల భాగస్వామ్యంతో 13,485 సీసీ కెమెరాలు నగరంలో ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## జగదాంబలో బస్సు బీభత్సం

**- టికెట్స్ కట్ చేసే ప్రక్రియలో కిందకు దిగిన డ్రైవర్**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో జగదాంబ జంక్షన్ ప్రాంతంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నగర మధ్యలో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఓ బస్సు అకస్మాత్తుగా అదుపుతప్పి దూసుకెళ్లడంతో స్థానికులు, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ టికెట్ కట్ చేసే ప్రక్రియలో భాగంగా కిందికి దిగిన సమయంలో, మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి డ్రైవర్ సీట్లోకి ఎక్కి బస్సును నడపడం ప్రారంభించినట్లు సమాచారం. అప్పటికే బస్సులో ప్రయాణికులు ఉండగా, డ్రైవర్ లేకుండానే వాహనం కదలడం మొదలవడంతో లోపల ఉన్నవారు తీవ్ర భయానికి గురయ్యారు. ఒక్కసారిగా వేగం పెంచిన బస్సులో పలువురు ప్రయాణికులు కేకలు వేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు సీట్లను గట్టిగా పట్టుకుని ఉండగా, మరికొందరు దిగేందుకు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.బస్సు దాదాపు కిలోమీటర్ దూరం నియంత్రణ లేకుండా ముందుకు దూసుకెళ్లింది. మార్గమధ్యంలో నిలిపి ఉంచిన పలు ద్విచక్ర వాహనాలు, రహదారి పక్కన ఉన్న వస్తువులను , వాహనాలు ఢీకొట్టినట్లు తెలుస్తోంది ..రద్దీ సమయం కాకపోవడం, ఇతర వాహనదారులు అప్రమత్తంగా తప్పుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. బస్సును ఆపి, మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు విచారిస్తున్నారు. వాహనం భద్రతా నియంత్రణలు ఎలా విఫలమయ్యాయనే అంశంపై సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. జగదాంబ వంటి రద్దీ కూడలిలో ఈ ఘటన జరగడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సమయానికి పోలీసులు స్పందించకపోతే మరింత ప్రమాదం జరిగేదని పలువురు అభిప్రాయపడ్డారు.

## చందనోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- సింహాచలంలో కలెక్టర్, సీపీ సంయుక్త పరిశీలన**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వచ్చే నెల 20న నిర్వహించనున్న చందనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లపై దృష్టి సారించాయి. ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందరప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి గురువారం ఆలయ ఉన్నతాధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం, టికెట్ దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్లను సమగ్రంగా పరిశీలించారు. క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వచ్చినా ఇబ్బంది లేకుండా తాగునీరు, లైటింగ్, విశ్రాంతి వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు. దర్శన సమయాలు స్పష్టంగా తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని, ఉచిత టికెట్లు, చెల్లింపు టికెట్ల ద్వారా వచ్చే భక్తులకు వేర్వేరు మార్గాలు స్పష్టంగా ఉండాలని దేవస్థానం అధికారులకు సూచించారు. ఉత్సవం రోజు ట్రాఫిక్ రద్దీ ప్రధాన సమస్యగా మారే అవకాశమున్నందున, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రోటోకాల్ వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, అదే సమయంలో సాధారణ భక్తులకు కూడా సౌకర్యంగా రాకపోకలు జరిగేలా మార్గాల ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు ఎక్కడ నిలిపివేయాలి, బస్సులు ఎక్కడి నుంచి నడపాలి, ప్రత్యేక వాహనాల కోసం ఎలాంటి ఏర్పాట్లు ఉండాలి అన్న అంశాలను పరిశీలించారు. పార్కింగ్ ప్రాంతాలు, బస్సు నిలిపే ప్రదేశాలు, క్యూ లైన్లు, దర్శన ప్రవేశ మార్గాలను స్పష్టంగా చూపించే సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో లైటింగ్ ఉండాలని సీపీ బాగ్చి సూచించారు. భద్రతా పరంగా ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, వాటి ద్వారా జనసంచారం, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో దేవస్థానం అధికారులు, నగర పోలీసు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. చందనోత్సవం సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

## నిర్లక్ష్యానికి ప్రాణం బలి

- హిమాద్రి ఐస్ ప్లాంట్‌లో ప్రమాదం..శిథిల స్లాబు కింద కార్మికుడు మృతి
- మరకవలస ఐస్ ఫ్యాక్టరీలో నిర్లక్ష్యం బలి.. భద్రతా ప్రమాణాలపై తీవ్ర అనుమానాలు
- పాడుబడిన భవనంలోనే ఉత్పత్తి కొనసాగింపు
- యాజమాన్యంపై గ్రామస్థుల ఆగ్రహం - పీఎంపాలెం పోలీసుల కేసు నమోదు..దర్యాప్తు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**






విశాఖ నగరంలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మారకవలస గ్రామంలోని హిమాద్రి ఐస్ ప్లాంట్‌లో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదం తీవ్ర విషాదానికి దారి తీసింది. విధుల్లో ఉన్న కార్మికుడు పీతల గోవింద్ (52) పై శిథిలావస్థలో ఉన్న స్లాబు కూలిపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో గోవింద్ ఐస్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్నాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పీ.ఎం.పాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శిథిలాలను తొలగించి కార్మికుడు గోవింద మృతదేహాన్ని వెలికితీశారు. సీఐ బాలకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. శిథిల భవనం.. ముందే ప్రమాద హెచ్చరికలు ఉన్నా పట్టించుకోలేదా? ఫ్యాక్టరీ భవనం చాలా కాలంగా పాడైపోయి, పైకప్పు భాగాలు బలహీనంగా మారినా యాజమాన్యం మరమ్మతులు చేపట్టలేదనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. కార్మికుల ప్రాణ భద్రతను పక్కనపెట్టి అదే భవనంలో ఉత్పత్తి కొనసాగించడం తీవ్ర నిర్లక్ష్యంగా భావిస్తున్నారు. కుటుంబానికి ఆధారమైన గోవింద్ మృతి మృతుడు గోవింద్‌కు ముగ్గురు కుమార్తెలు. వారిలో ఇద్దరికి వివాహం కాగా, ఒక కుమార్తెకు ఇంకా వివాహం కాలేదు. కుటుంబానికి ప్రధాన ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది ఘటనను నెమ్మదిగా మసకబార్చే ప్రయత్నాలా? ప్రమాదం వెలుగులోకి రాకుండా యాజమాన్యం బంధువులు, స్థానిక స్థాయిలో కొన్ని వర్గాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐస్ ప్లాంట్ యాజమాన్యం పై ఈ విధమైన చర్యలు అవసరం భవనం శిథిలావస్థలో ఉందని తెలిసి కూడా కార్మికులను పనిలో పెట్టినట్లు నిర్ధారణ అయితే భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) ప్రకారం బి.ఎన్.ఎస్ సెక్షన్ 106 – నిర్లక్ష్యంతో మరణానికి కారణమవడం ,బి.ఎన్.ఎస్ సెక్షన్ 125 – మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగించే నిర్లక్ష్య చర్య,బి.ఎన్.ఎస్ సెక్షన్ 287 – ప్రమాదకర యంత్రాలు/పరిశ్రమల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి సెక్షన్లను పోలీసులు నమోదు చేసి సంబంధిత యాజమాన్యంపై చర్యలు చేపట్టవచ్చు..అలాగే ఫ్యాక్టరీస్ యాక్ట్, 1948 ప్రకారం కార్మికుల భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం,భవన నిర్మాణ భద్రతను నిర్లక్ష్యం చేయడం,ప్రమాద నివారణ చర్యలు లేకపోవడం తదితర వాటిపై చర్యలు చేపట్టవచ్చు..అలాగే ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం మృతుడి కుటుంబానికి తప్పనిసరి పరిహారం చెల్లించాలి.. సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి: శిథిల భవనం అని తెలిసి ,ముందే ప్రమాద హెచ్చరికలు ఉన్నా పట్టించుకోకుండా పాడుబడిన భవనంలోనే ఉత్పత్తి కొనసాగించి నిర్లక్ష్యంగా వ్యవహరించి కార్మికుడు మరణానికి కారణమైన హిమాద్రి ఐస్ ప్లాంట్ యాజమాన్యంపై పోలీసు శాఖ క్రిమినల్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు..అలాగే ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ / కార్మికశాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీ భద్రతా ప్రమాణాల తనిఖీ,ఫ్యాక్టరీ లైసెన్స్ పరిశీలన,నిబంధనల ఉల్లంఘనపై నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు..అలాగే రెవెన్యూ / స్థానిక సంస్థల అధికారులు భవనం నిర్మాణ స్థితి పరిశీలన చేసి శిథిలావస్థ నిర్ధారణ,అవసరమైతే మూసివేత చర్యలు చేపట్టాలని మృతుని బంధువులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు..అలాగే పరిశ్రమల శాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీ అనుమతుల పరిశీలన గావించి,భద్రతా సర్టిఫికెట్లు ధృవీకరణ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీకీ ప్రమాదకర విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయా అన్న పరిశీలన చేసే ఉంటే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.. నిర్లక్ష్యానికి ప్రాణం బలి హిమాద్రి ఐస్ ప్లాంట్‌లో ప్రమాదం శిథిల స్లాబు కింద కార్మికుడు మృతి మరకవలస ఐస్ ఫ్యాక్టరీలో నిర్లక్ష్యం బలి.. భద్రతా ప్రమాణాలపై తీవ్ర అనుమానాలు పాడుబడిన భవనంలోనే ఉత్పత్తి కొనసాగింపు యాజమాన్యంపై గ్రామస్థుల ఆగ్రహం పీఎంపాలెం పోలీసుల కేసు నమోదు..దర్యాప్తు (విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) విశాఖ నగరంలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మారకవలస గ్రామంలోని హిమాద్రి ఐస్ ప్లాంట్‌లో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదం తీవ్ర విషాదానికి దారి తీసింది. విధుల్లో ఉన్న కార్మికుడు పీతల గోవింద్ (52) పై శిథిలావస్థలో ఉన్న స్లాబు కూలిపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో గోవింద్ ఐస్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్నాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పీ.ఎం.పాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శిథిలాలను తొలగించి కార్మికుడు గోవింద మృతదేహాన్ని వెలికితీశారు. సీఐ బాలకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. శిథిల భవనం.. ముందే ప్రమాద హెచ్చరికలు ఉన్నా పట్టించుకోలేదా? ఫ్యాక్టరీ భవనం చాలా కాలంగా పాడైపోయి, పైకప్పు భాగాలు బలహీనంగా మారినా యాజమాన్యం మరమ్మతులు చేపట్టలేదనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. కార్మికుల ప్రాణ భద్రతను పక్కనపెట్టి అదే భవనంలో ఉత్పత్తి కొనసాగించడం తీవ్ర నిర్లక్ష్యంగా భావిస్తున్నారు. కుటుంబానికి ఆధారమైన గోవింద్ మృతి మృతుడు గోవింద్‌కు ముగ్గురు కుమార్తెలు. వారిలో ఇద్దరికి వివాహం కాగా, ఒక కుమార్తెకు ఇంకా వివాహం కాలేదు. కుటుంబానికి ప్రధాన ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది ఘటనను నెమ్మదిగా మసకబార్చే ప్రయత్నాలా? ప్రమాదం వెలుగులోకి రాకుండా యాజమాన్యం బంధువులు, స్థానిక స్థాయిలో కొన్ని వర్గాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐస్ ప్లాంట్ యాజమాన్యం పై ఈ విధమైన చర్యలు అవసరం భవనం శిథిలావస్థలో ఉందని తెలిసి కూడా కార్మికులను పనిలో పెట్టినట్లు నిర్ధారణ అయితే భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) ప్రకారం బి.ఎన్.ఎస్ సెక్షన్ 106 – నిర్లక్ష్యంతో మరణానికి కారణమవడం ,బి.ఎన్.ఎస్ సెక్షన్ 125 – మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగించే నిర్లక్ష్య చర్య,బి.ఎన్.ఎస్ సెక్షన్ 287 – ప్రమాదకర యంత్రాలు/పరిశ్రమల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి సెక్షన్లను పోలీసులు నమోదు చేసి సంబంధిత యాజమాన్యంపై చర్యలు చేపట్టవచ్చు..అలాగే ఫ్యాక్టరీస్ యాక్ట్, 1948 ప్రకారం కార్మికుల భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం,భవన నిర్మాణ భద్రతను నిర్లక్ష్యం చేయడం,ప్రమాద నివారణ చర్యలు లేకపోవడం తదితర వాటిపై చర్యలు చేపట్టవచ్చు..అలాగే ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం మృతుడి కుటుంబానికి తప్పనిసరి పరిహారం చెల్లించాలి.. సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి: శిథిల భవనం అని తెలిసి ,ముందే ప్రమాద హెచ్చరికలు ఉన్నా పట్టించుకోకుండా పాడుబడిన భవనంలోనే ఉత్పత్తి కొనసాగించి నిర్లక్ష్యంగా వ్యవహరించి కార్మికుడు మరణానికి కారణమైన హిమాద్రి ఐస్ ప్లాంట్ యాజమాన్యంపై పోలీసు శాఖ క్రిమినల్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు..అలాగే ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ / కార్మికశాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీ భద్రతా ప్రమాణాల తనిఖీ,ఫ్యాక్టరీ లైసెన్స్ పరిశీలన,నిబంధనల ఉల్లంఘనపై నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు..అలాగే రెవెన్యూ / స్థానిక సంస్థల అధికారులు భవనం నిర్మాణ స్థితి పరిశీలన చేసి శిథిలావస్థ నిర్ధారణ,అవసరమైతే మూసివేత చర్యలు చేపట్టాలని మృతుని బంధువులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు..అలాగే పరిశ్రమల శాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీ అనుమతుల పరిశీలన గావించి,భద్రతా సర్టిఫికెట్లు ధృవీకరణ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఐస్ ఫ్యాక్టరీకీ ప్రమాదకర విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయా అన్న పరిశీలన చేసే ఉంటే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## చీరల దొంగతనం కేసును చేదించిన ద్వారకా క్రైమ్ పోలీసులు

**- ఇద్దరు మహిళల అరెస్ట్.. రూ.3.30 లక్షల విలువైన 33 చీరలు స్వాధీనం**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖ నగరంలోని ద్వారకా క్రైమ్ పోలీసులు చీరల దొంగతనం కేసును ఛేదించి ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.3.30 లక్షల విలువైన 33 చీరలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ద్వారకానగర్‌లోని కంకటాల వి స్క్వేర్ చీరల షోరూమ్‌లో హెచ్ఆర్ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న బోదిరెడ్డి కిషోర్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ నెల 18న మధ్యాహ్నం సమయంలో ఓ మహిళ షోరూమ్‌లోకి ప్రవేశించి సాయంత్రం వరకు అక్కడే ఉండి ఎటువంటి కొనుగోలు చేయకుండా వెళ్లిపోయింది. ఈ నెల 23న నిల్వ తనిఖీ చేయగా రూ.2 లక్షల విలువైన 20 చీరలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా మహిళ చీరలను అపహరించి వెళ్లినట్లు తేలింది. క్రైమ్స్ డిసిపి లతా మాధురి, ఇంచార్జ్ క్రైమ్ ఏసిపి అన్నెపు నరసింహమూర్తి పర్యవేక్షణలో ద్వారకా సబ్‌డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ చక్రధరరావు, ఎల్. శ్రీనివాసరావు, క్రైమ్ ఎస్‌ఐలు, సిబ్బంది సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు.ఈ నెల 25న ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలో నిందితులు కాకినాడ జిల్లా వీరాపురం మాదాపురం రోడ్ నివాసి పెరిమల మణి అలియాస్ లక్ష్మి (60), ఈస్ట్ గోదావరి జిల్లా పిఠాపురం జగ్గయ్య చెరువు నివాసి వెదుళ్ల రాణి (55) లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.3,30,000 విలువైన 33 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేశారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**మాధవధార : మార్చి 26, ప్రభాతవార్త**

శ్రీరామ నవమి సందర్భంగా మాధవధార కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మాధవ యువజన సమాజం సభ్యులు తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆలయ ఆవరణలో రాములు వారి కళ్యాణం రాట వేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.శుక్రవారం ఆలయ ఆవరణలో దాతల సహాయంతో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం నుంచి ఆలయ ఆవరణలో భక్తులకు అన్న సమారాధన నిర్వహించనున్నారు.సాయంత్రం నుంచి పురవీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించనున్నట్టు మాధవ యువజన సమాజం సభ్యులు తెలిపారు.

## రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:**



రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మధురవాడ జోన్ 6, 8 వార్డుల పరిధిలోని పోతిన మల్లయ్య పాలెం, వికలాంగుల కాలనీ లో రోడ్ల అభివృద్ధికై ప్రతిపాదించిన ప్రాంతాలను జోనల్ కమీషనర్ ఇప్పి నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 6వ వార్డు పీఎం పాలెం నుండి సాయిబాబా గుడి వరకు 20 అడుగుల ఉన్న రోడ్డు 60 అడుగుల రోడ్డు గా విస్తరించేందుకు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, ఆ రోడ్డుకు ఇరువైపు ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించి రోడ్డు విస్తరణకు అవసరమగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డు నెంబర్ 8 వికలాంగుల కాలనీలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదించగా రిటైనింగ్ వాలు కు బదులుగా 250 మీటర్ల లో 15 అడుగుల రోడ్డుతో పాటు కాలువలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ,అలాగే స్థానికులు కాలనీలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని , పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు లేకుండా కాలువలు, వీధులు, రోడ్లు నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఉపకార్య నిర్వహక ఇంజనీరులు మణికుమార్, సురేష్, సహాయక వైద్యాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాంసం దుకాణాలకు సెలవు

## :జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:**



మహ విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మాంసం దుఖాణాలకు శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నగరంలో వున్న మాంసం, చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.మార్చి 27 శ్రీరామ నవమి సందర్భంగా నగరంలో వేటమాసం, కోడి మాంసం, చేపలు, రొయ్యలు అమ్మకాలు నిషేధించడమైనందున సంబంధిత దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని, సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయాలని, అతిక్రమించి మాంసపు దుకాణదారులు ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించినా, జంతు వధ శాలలు తెరిచిన యెడల జీవీఎంసీ కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని ప్రధాన వైద్యాధికారి తెలియజేశారు.

## గిడిజాలలో ఉచిత పశువైద్య శిబిరం

**ఆనందపురం, మార్చి 26, ప్రభాతవార్త**



ఆనందపురం మండలం గిడిజాలలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అందించే పథకాలను పాడి రైతులు ఉపయోగించుకొని లబ్ధిపొందాలన్నారు. వైద్య శిబిరంలో 74 పశువులకు, 100 గొర్రెలు, మేకలకు చికిత్సలు చేసి మందులను అందజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు కుప్ప రామలక్ష్మి, కంది లక్ష్మి నారాయణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, సర్పంచ్ షినగం అప్పలరాజు, కూటమి నాయకులు శంకర్ వైకుంటం, పశుసంవర్ధక శాఖా ఉప సంచాలకులు యమ్. చంద్రశేఖర్ రావు, మార్కెట్ కమిటి కార్యదర్శి బి. లక్ష్మీ చైతన్య పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

**గాజువాక, మార్చి 26, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29న నియోజకవర్గంలోని ప్రతి వార్డులోనూ వేడుకలను ఘనంగా నిర్వహించాలని గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని, అదే రోజు పార్టీ కార్యాలయంలో సీనియర్ కార్యకర్తలను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు, చెరుకూరు నాగేశ్వరరావు, గుర్రాల నూకరాజు, మొల్లి పేంటిరాజు, వివిధ వార్డుల అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అదానీ గంగవరం పోర్టుకు స్వర్ణ పతకం

**- పారిశ్రామిక భద్రతలో సీఐఐ పురస్కారం**

**గాజువాక,మార్చి 26,ప్రభాతవార్త**



పారిశ్రామిక భద్రతలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏజీపీఎల్) ప్రతిష్ఠాత్మకమైన ఖీసీఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025ఖిలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. లాజిస్టిక్స్ విభాగంలో ఉత్తమ భద్రతా ప్రదర్శన కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది. కార్యాలయంలో భద్రత, అత్యాధునిక సాంకేతికత వినియోగం, ఉద్యోగుల సంక్షేమం పట్ల పోర్ట్ చూపుతున్న నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భద్రతా నిర్వహణ, నిరంతర ఆడిట్లు, అధునాతన అగ్నిమాపక వ్యవస్థలు, వాహన నిర్వహణలో ఏజీపీఎల్ ప్రత్యేకత చాటుకుంది. తమ సిబ్బంది భాగస్వాముల శ్రేయస్సే లక్ష్యంగా భవిష్యత్తులోనూ మరిన్ని వినూత్న భద్రతా విధానాలను అమలు చేస్తామని ఈ సందర్భంగా పోర్ట్ ప్రతినిధులు వెల్లడించారు.

## మాజీ మంత్రి విగ్రహం ధ్వంసంపై శ్రీ కృష్ణదేవరాయ సొసైటీ ఆగ్రహం

**నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఐకి వినతి**

**గాజువాక, మార్చి 26,ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా తగరంపూడిలో మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై గాజువాకలోని ఖీశ్రీ కృష్ణదేవరాయ సొసైటీఖీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సొసైటీ ప్రతినిధులు గురువారం అనకాపల్లి రూరల్ ఎస్సై రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. గురునాథరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న కాలంలో కులమతాలకు అతీతంగా సేవలు అందించిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయడమేనని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కంటంరెడ్డి మనోజ్, మాజీ కార్పొరేటర్ పి.వి. సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను మరింత మెరుగు పరిచేందుకే చర్యలు

**మాధవధార, మార్చి 26 ప్రభాతవార్త**

నగరంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం కోసం అవగాహనతో కూడిన, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యమని ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ డా. ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆర్‌టిఏ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన"డ్రైవర్ సెన్సిటైజేషన్ ట్యాబ్ ల్యాబ్" సాంకేతికత ఆధారిత వినూత్న విధానంతో డ్రైవర్లకు శిక్షణ అందిస్తూ, వాస్తవ రహదారి పరిస్థితులు మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రారంభ దశ నుంచే బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో డియాజియో ఇండియా సిఎస్ఆర్‌బాక్స్ సంస్థల సహకారాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఆర్ సి హెచ్ శ్రీనివాస్ తోపాటు ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పితూరు గ్రామంలో ఏపీఐఐసీ పనులకు రైతుల అడ్డంకి

(అచ్చుతాపురం మార్చి 26 ప్రభాతవార్త)



అచ్చుతాపురం మండలం దుప్పు తూరు గ్రామంలో రైతులు ఆందోళన చేపట్టారు, ఏపీఐఐసీ మరియు బ్రాండిక్స్ పరిశ్రమ యాజమాన్యం నిర్వాసితులకు పూర్తిగా పునరావాసం కల్పించకుండా తమ గ్రామాలను ఖాళీ చేయాలని ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, గురువారం భారీ యంత్రాలతో పనిచేస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని దుప్పుతూరు ప్రజలు అమ్మవారి గుడి వద్దకు చేరుకొని పనులను అడ్డగించారు, కార్యక్రమం లో సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు,పిఎసిఎస్ అధ్యక్షులు దేశం శెట్టి వెంకటరమణ, మాజీ సర్పంచ్ దేశం శెట్టి పైడియ్యానాయుడు, గ్రామ పెద్దలు తాతీయలు, ప్రగడ రాజు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వర రావు, ప్రగడ ఈశ్వరరావు, మాడెం సూరిబాబు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేతన సవరణ అమలు చేయకపోతే ఉద్యమం

అనకాపల్లి,మార్చి 26, ప్రభాతవార్త



ఉద్యోగుల వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ ఉద్యోగులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగులు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తగిన వేతన సవరణ జరగలేదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వేతన సవరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రజనీ, అసిస్టెంట్ మేనేజర్ రత్నం, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను స్టాఫ్ అసిస్టెంట్లు సాయికృష్ణ, వాగ్దేవి, హేమ సొసైటీ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## సాధారణ భక్తులకు ప్రాధాన్యత కల్పించాలి : ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి మార్చి 26, ప్రభాతవార్త



నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే సాధారణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచించారు. గురువారం ఆయన నూకాంబిక దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ కార్యవర్గం, సిబ్బంది ఎమ్మెల్యే రామకృష్ణని పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన అమ్మవారి జాతర మహోత్సవం, దేవాలయ ప్రాంగణం అభివృద్ధి కొరకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గుడి ఆవరణ పరిశీలించి తగు సూచనలు చేశారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రధానంగా వేసవి ని దృష్టిలో పెట్టుకొని తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు అన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను , డైరెక్టర్లు , కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఇతర అధికారులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

## స్వామివారి కల్యాణానికి సిద్ధమవుతున్న చిన్న బజార్ రామాలయం

అనకాపల్లి మార్చి 26, ప్రభాతవార్త



అనకాపల్లి మెయిన్ రోడ్ చిన్న బజార్ వద్ద లో కొలువైన శ్రీ సీతారామ ఆలయంలో ఈ నెల 27 శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతాయని తెలియజేశారు. శుక్రవారం ఉదయం ఆలయ వద్ద నుండి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తీసుకువచ్చిన స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు, స్వామి వారిని రథంపై పట్టణంలో ఊరేగింపు ఉంటుందన్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పలువురు దాతలు పట్టు వస్త్రాలు, మంచి ముత్యాలు, కర్పూరం దండలు పూలదండలు సమర్పిస్తారని వారు తెలియజేశారు. స్వామివారి కళ్యాణం అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిమ్మా పాత్రుని చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నమాచార్య వాగ్దేయ వరదాయని బృంద సభ్యులచే అన్నమాచార్య కీర్తనలు కోలాటము, శ్రీ సాయి నాట్య మండలి శిరీష రాణి శిష్య బృందం శాస్త్రీయ జానపద, సీతారామ కళ్యాణం నృత్య రూపకం, స్వామివారి కల్యాణంలో భక్తుల పాల్గొని కళ్యాణ విందులో అందరూ పాల్గొనాలని ఉత్సవకమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

కసింకోట, మార్చి 26, ప్రభాతవార్త;



మండలంలోని కన్నూరు పాలెం గ్రామంలో నాలుగు లక్షల పదహారువేల 182 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా ఏడుగురు బాధితులకు అందజేశారు. అలాగే మాసయ్యపేట లో బాధితుడు కొర్ని రామనాయుడుకు 44950 రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, కూటమి నాయకులు దొడ్డి నాగేశ్వరరావు, కొర్ని విజయ్, అల్లు రామకృష్ణ, దుద్దేటి శ్రీను, కొర్ని అప్పలనాయుడు,సర్వసిద్ధి నాగేశ్వరరావు, వియ్యపు నాయుడు, పంచదారల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తేగాడ భక్తులకు ఉచిత తీర్థయాత్ర ప్రారంభం

### ఎం.వి.ఆర్ చొరవతో ఉచిత బస్సు సౌకర్యం

అనకాపల్లి, మార్చి 26, ప్రభాతవార్త;




ప్రముఖ వ్యాపారవేత్త, భారతీయ జనతా పార్టీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) ఆదేశాల మేరకు గురువారం కశింకోట మండలం తేగాడ గ్రామం నుండి భక్తుల ఉచిత తీర్థయాత్ర ప్రారంభమైంది. బిజెపి నాయకుడు గైపూరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యాత్రలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు.గ్రామంలోని భక్తులు పుణ్యక్షేత్రాలను సందర్శించుకునేలా ఎంవిఆర్ ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గైపూరి రాజు మాట్లాడుతూ.. భక్తుల సేవలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని, యాత్ర సాఫీగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. బీజేపీ నాయకులు గొర్లి మంగా, నక్కా చిన్న తదితరులు పాల్గొని భక్తులకు సాగనంపారు. తమ గ్రామం నుండి ఉచితంగా తీర్థయాత్రకు అవకాశం కల్పించిన ముత్యాల వెంకటేశ్వరరావు(ఎంవిఆర్)కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## దార్ల రవి చెక్కతో అద్భుత రూపాలు

( నక్కపల్లి ,ప్రభాతవార్త)



సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన దార్ల రవి గంటన్నర సమయం హెచ్చించి శ్రీరామనవమి సందర్భంగా రామాలయము.. రామాలయం వద్ద ఆంజనేయస్వామి ఉన్న రూపాలను చెక్కతో తయారు చేశాడు. చూడముచ్చటగా కనిపించింది. ఇదే కాకుండా శుక్రవారం ప్రపంచ కార్పెంటర్స్



దినోత్సవం సందర్భంగా ఉలి సుత్తితో తో పాటు వివిధ కార్పెంటర్ పరికరాలను పొందుపరుస్తూ తయారుచేసాడు. కార్పెంటర్స్ డే సందర్భంగా ఇది తయారు చేయడం జరిగిందని దార్ల రవి తెలిపారు.

## రమాకుమారి ఆధ్వర్యంలో బిజెపిలోకి పలువురు చేరికలు

ఎలమంచిలి, మార్చి 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపిలోకి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆడారి శ్రీధర్, బిజెపి నాయకులు నక్కా శివశంకర్, పప్పు ఈశ్వరరావు, పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, ఆసుపత్రి కమిటీ సభ్యులు పట్టా దాసుబాబు, అత్తిలి నూకరాజు, ఆడారి భాస్కరరావు, కర్రీ జానకి రామ్, ఎల్లపు శేష, దాడి లక్ష్మణరావు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్య ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

### కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ గౌరీ శంకర్

అనకాపల్లి రూరల్ మార్చి 26, ప్రభాతవార్త



కేంద్రీయ విద్య కొరకు ప్రవేశ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపల్ ఏ గౌరీ శంకర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు గురువారం ఆయన తెలియ జేశారు. కేంద్రీయ విద్యాలయం ప్రవేశాని కి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు దరఖాస్తులను స్థానిక వుడ్ పేట జీవీఎంసీ పాఠశాలలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ తరగతి ప్రవేశానికి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు దరఖాస్తులు వుడ్ పేట పాఠశాలలో తీసుకోవలసి ఉంటుందన్నారు. ప్రతి తరగతికి 40 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఏప్రిల్ రెండో తేదీ లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలియజేశారు. కేంద్రీయ విద్యా ప్రవేశానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పిల్లలకు, ఎస్సీ ఎస్టీ పిల్లలకు రిజర్వేషన్ల మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. మార్చి 26వ తేదీ వరకు రెండో తరగతి నుండి 5వ తరగతి వరకు 300 అప్లికేషన్లు ఇచ్చినట్లుగా తెలిపారు. ఏప్రిల్ 20 తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

## పంచాయతీలలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదు

### ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించాలి : డిప్యూటీ ఎంపీడీవో తోటారావు

కసింకోట, మార్చి 26, ప్రభాతవార్త;



మండలంలోని పంచాయతీలలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని డిప్యూటీ ఎంపీడీవో హెచ్చరించారు. గురువారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మనలోని ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించాలన్నారు. పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. అందుకు మండల ప్రజలు సహకరించాలన్నారు. కసింకోట మేజర్ పంచాయతీలో అవకతవకలు జరిగాయని విమర్శలు వస్తున్నాయని విలేకరులు అడగగా, అందుకు తోటారావు సమాధానం ఇస్తూ కసింకోట పంచాయతీలో అవకతవకలు జరిగాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఇంటి పన్నులు విషయంలో కొంత సొమ్ము పై లెక్కలు లేవని, రికార్డులు కూడా లేవని చెప్పారు. దీనిపై పంచాయతీ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్టు ఈ సందర్భంగా చెప్పారు. పంచాయతీ ఉన్నత అధికారులు దీనిపై విచారణ చేపడతారని తెలిపారు.

## పేదల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి మార్చి 26, ప్రభాతవార్త



ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా గత సమావేశంలో జరిగిన అంశాలను, వాటి ఫలితాలను ఎల్డిఎమ్ సత్యనారాయణ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కోసం చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యా రుణాలు, ఎం ఎస్ ఎం ఈ లకు, పి ఎం సూర్య ఘర్ పథకాలకు , వ్యవసాయ రుణాలు, ఇన్వెస్ట్మెంట్ క్రెడిట్ కింద విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు లక్ష్యాలు సాధించాలన్నారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాల మంజూరులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య రుణాల పట్ల విద్యార్థులలో అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. పి ఎం సూర్య ఘర్ రుణాలను పెంచాలని, తద్వారా సోలార్ విద్యుత్ వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయ రుణాల మంజూరు , రెన్యువల్ సమయాలలో రీ సర్వే వలన ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, పలు బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘన సత్కారం

కసింకోట, మార్చి 26, ప్రభాతవార్త



కసింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కలగలక్ష్మి గున్నయ్య నాయుడు అధ్యక్షతన గురువారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ 2 తేదీతో సర్పంచ్ల కాలం ముగియనుండడంతో ముందస్తుగా ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు ఈ సమావేశానికి ముఖ్య అతిథి రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర చేతుల మీదుగా మండలంలో గల సర్పంచులను శాలువ కప్పి జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు, ఎంపీడీవో తోటరావ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి మాట్లాడితే అన్ని అసత్యాలే: మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి మార్చ్ 26 (ప్రభాతవార్త)



వైయస్ జగన్ నోరు విప్పి మాట్లాడితే అన్ని ఆసత్యాలేనని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అధికారం పోయిన తర్వాత నుంచి మానసిక స్థితి కోల్పోయి ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా మతిభ్రమించి మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందం గురించి జగన్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కి వారానికి పది రోజులకు జగన్ రెడ్డి ఒక్కసారి వచ్చి నోరు విప్పి అబద్ధాలు అసత్యాలు మాట్లాడుతూ తల్లి చెల్లి విషయంలో కూడా అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించడం వారి గ్యాంగ్ చేత తల్లి చెల్లిపై అసందర్భ పేలాపం చేయించడం జగన్ రెడ్డికే చెల్లిందని ఆరోపించారు. ఆస్తులు కోసం భూములు కోసం ఎంత నీచనికైనా దిగజారిపోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని నాగ జగదీష్ మండిపడ్డారు. నిజాలు మాట్లాడే ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని జగన్ రెడ్డికి నాగ జగదీష్ సవాల్ విసిరారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వెంకట రావు

అనకాపల్లి మార్చి 26, ప్రభాతవార్త



అనకాపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. గురువారం నిర్వ హించిన ఎన్నికల ప్రక్రియలో పలువురు అభ్యర్థులు గెలుపొం దారు. ప్రస్తుతం ఉన్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్ల హర శ్రీనివాసరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్షునిగా వడ్డాది వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా శివా చారి, జాయింట్ సెక్రటరీగా సందీప్, కోశాధికారిగా నీలవేణి, ఉపాధ్యక్షునిగా దివాకర్, లైబ్రరీ సెక్రెటరీగా మోహన్, స్పోర్ట్స్ సెక్రటరీగా యుగి, లేడీ రిప్రజెంటేటివ్‌గా కుసుమ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మల్లేష్, గంగాధర్ ఎన్నికయ్యారు. పలువురు సభ్యులు నూతన కమిటీని అభినందించారు.




## ప్రజా సమస్యలపై పోరాటం..

### కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా విజయవంతం చేద్దాం: సిపిఎం

(అచ్చుతాపురం, మార్చి 26, ప్రభాతవార్త)



అచ్చుతాపురం మండలంలో ఉన్న భూ సమస్యలు నిర్వాసితుల కష్టాలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ రెండవ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని పేదలు సాగు చేసుకుంటున్నా వెదురువాడ ప్రాంత ప్రజలు భూములకు తక్షణమే రీ సర్వే నిర్వహించి సాగుదారులకు హక్కులు కల్పించాలని, దశాబ్దాలుగా ఉన్న ఇనాం భూములను జిరాయితీ భూములుగా మార్చి లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని మరియు ఎస్ ఈ జెడ్ లో భూములు కోల్పోయిన మేజర్ సన్స్ కు ఇంటి స్థలాలు ఇవ్వాలని, బార్క్ ప్రాజెక్టు వల్ల నివాసాలు జీవనోపాధి కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కాలుష్య కోరల్లో చిక్కుకున్న దుప్పుతూరు, చిన్నపూడి గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పూడిమడక మత్స్యకారులకు చిరకాల స్వప్నమైన జట్టి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని మొదలగు సమస్యలపై పోరాటానికి అందరూ సిద్ధం కావాలని కోరారు, ప్రభుత్వాలు మారుతున్న అచ్చుతాపురం మండల ప్రజల సమస్యలు మాత్రం కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శించారు, ఈ ప్రజా వ్యతిరేక ధోరణిని నిరసిస్తూ హక్కుల సాధన కోసం ఏప్రిల్ 2న జరిగే కలెక్టరేట్ ముట్టడికి బాధితులు, సామాన్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, కె సోమ నాయుడు, మైలపల్లి అప్పారావు, మైలపల్లి దానప్ప తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాదిలో సీసీ రోడ్లు ప్రారంభం..కూటమి నేతలు మధ్య సయోధ్య

బుచ్చయ్యపేట జనవరి 26 ప్రభాతవార్త



వడ్డాదిలో కూటమి నేతల అభ్యంతరాలతో నిలిచిన సి.సి రోడ్డు పనులు తిరిగి రోడ్డు పనులు కొనసాగిస్తున్నారు. సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే రాజు వర్గీయులు రోడ్డు పనులు చేపట్టడంపై హౌసింగ్ చైర్మన్ తాతయ్య బాబు వర్గీయులు బుధవారం రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. గురువారం రెండు వర్గాల మధ్య పెద్దలు సయోధ్య కుదరచడంతో బత్తుల వర్గీయులు,ఎమ్మెల్యే రాజు వర్గీయులు రోడ్డు పనులు కొనసాగిస్తున్నారు. వడ్డాది గ్రామములో సీసీ రోడ్డు నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన వడ్డాదిగ్రాూజా చైర్మన్ మరియు వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్, కూటమి నాయకులు దొండా రమేష్, బత్తుల కన్న బాబు, ఇంటి అప్పారావు ఎంపీటీసీ, తలారి శంకర్, సయ్యపురెడ్డి మాధవరావు, కోరుకొండ గురుమూర్తి, అక్కిరెడ్డి కనకరాజు, ముత్యాల సూరిబాబు, బావిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

## పి-ఫోర్ సర్వే పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే చర్చలు

అచ్చుతాపురం మార్చి 26 ప్రభాతవార్త



అచ్చుతాపురం మండలం ఎస్‌టిబిఎల్‌లో గల ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ అధికారులతో గురువారం సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 31న పి-ఫోర్‌పై సీఎం రివ్యూ కారణంగా నియోజకవర్గ ప్రగతిని తెలియజేయడానికి నాలుగు మండలాల అభివృద్ధి గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు, సర్వే అమలు పరిస్థితి, ఎదు రవుతున్న సమస్యలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు, సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం కచ్చితంగా నమోదు చేయాలని ఎమ్మెల్యే సూచించారు, సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు, సర్వే ద్వారా సేకరించిన వివరాలు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల అమలుకు కీలకంగా మారనున్నాయని తెలిపారు, ఈ సమావేశంలో నాలుగు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్స్ నిర్ణయం విరమించుకోవాలి..

గొలుగొండ మార్చి 26 ప్రభాతవార్త



స్మార్ట్ కిచెన్ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట కిచెన్ నిర్వహకులు ధర్నా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఏపీ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం జిల్లా నాయకులు కే.ప్రసన్న మాట్లాడుతూ సుమారు పాతికేయల్లగా మధ్యాహ్నం భోజనం పథకంలో వేలాదిమంది మహిళలు పనిచేస్తున్నారు. వీరు అనేక ఏళ్ల పాటు గౌరవ వేతనం లేకపోయినా పనిచేస్తూ వస్తున్నారన్నారు. అలాగే ముందస్తు పెట్టుబడి పెట్టి పిల్లలకు న్యాయమైన ఆహారాన్ని వండి పెడుతున్నారు. డొక్కా సీతమ్మ వంటి వారి పేరు పెట్టి నేడు పథకాన్ని ప్రైవేటు కావడం ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమన్నారు. స్కూల్ విద్యార్థులకు పెట్టే ఆహారంపై, పథకాలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. కార్మికులందరూ మిడ్ డే మిల్ పథకం స్మార్ట్ కిచెన్లకు ఇవ్వడాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. మిడ్ డే మీల్ కార్మిక సంఘం నాయకులు చిన్నతల్లి, జానకి, లక్ష్మీ, నాగమణి నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ తల్లి హుండీ ఆదాయం లెక్కింపు

గొలుగొండ, మార్చి 26, ప్రభాతవార్త



లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉండి లెక్కింపు గురువారం నిర్వహించారు. ఆలయ అధికారులు, కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు జరిగిన లింగంపేట శ్రీ నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా ఉత్సవాల అనంతరం లెక్కింపు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ ఆదాయం రూ.1,55,639, తలనీలాల రూపంలో రూ.66వేలు, టికెట్ల రూపంలో 93070 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ ధర్మ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వరలక్ష్మి సర్పంచ్ సంతోష్ కుమార్ కూటమి మరియు వైసీపీ నాయకులు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు, ఆశాది త్రిమూర్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మత్స్యకారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అనేకమైన చట్టాలను తీసుకొచ్చిందని అందులో ప్రధానమైనది మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1994లో రూపొందించిన అనేకమైన విషయాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యకారు శాఖ అడిషనల్ డైరెక్టర్ అంజలి వివరించారు. ఈ చట్టాలను తెలుసుకుని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. నక్కపల్లి ఐకెపి కార్యాలయంలో గురువారం మత్స్యకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచ్చ శాఖ వివిధ విభాగాలకు చెందిన అధికారులు జిల్లా మత్స్యశాఖ శాఖ అధికారి విజయ తదితరులు ఉన్నారు.

## జలగలగెడ్డ గ్రామస్తులు రోడ్డు సమస్య పరిష్కారం కోసం చొరవ చూపిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం



పాడేరు,మార్చి26,ప్రభాతవార్త

చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతికి చెందిన జలగల గెడ్డ గ్రామస్తులు రోడ్డు విషయమై గత 18 రోజులుగా పాడేరు ఐటిడిఎ ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన నేపథ్యంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు గ్రామ పర్యటన చేసి వాస్తవాలు తెలుసుకోవటానికి ఈ నెల 22 తారీఖున సందర్శించారు. రోడ్డు వేయటానికి ఎలాంటి ఆటంకాలు లేవని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం డిఎల్ఓ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నివేదిక సమర్పించిన తరుణంలో జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారులు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గురువారం గిరిజన ఉద్యోగుల సంఘం, ప్రజా సంఘాలు దీక్ష శిబిరంనికి చేరుకొని దీక్ష విరమింప జేశారు. దీక్ష శిబిరానికి సందర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ అధికారికి శ్రీపూజ జలగల గెడ్డ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషద్రి, కోశాధికారి వలసనైని కొండలరావులి పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయం, ఆలయ మండపం సంబంధించిన పంచాయితీ బకాయి పన్నులు చెల్లింపు

పాడేరు,మార్చి26, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆడిటోరియం కళ్యాణ మండపం, అమ్మవారి గుడి తదితర సంబంధించి పాడేరు పంచాయతీ పన్నులు గత 2017 సంవత్సరం నుంచి పాత బకాయిలు ఉండడంతో ఆలయ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు గురువారం పాడేరు డివిజన్ పంచాయితీ అధికారి పీ ఎస్ కుమార్,పంచాయితీ కార్యదర్శి ఆర్వీఎస్. రమేష్‌లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాల పాత బకాయిలు చెల్లించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు కిల్లుకోటి బాబు, చల్లా రామకృష్ణ, కొణతాల సతీష్, కిల్లు చంద్రమోహన్ కుమార్, లకే రత్నబయి, గూడెపు సూర్య ప్రకాష్, గుమస్తా ఏ. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే వైద్య సేవలు

### మీ ఇంటికి మీ డాక్టర్' అంబులెన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్



పాడేరు,మార్చి26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా గ్రామీణ మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో "మీ ఇంటికి మీ డాక్టర్" ప్రాజెక్టులో భాగంగా నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గల మారుమూల ప్రాంతాలకు అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి రాలేని రోగుల కోసం, ఈ ప్రాజెక్టు ద్వారా వైద్యులే నేరుగా ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి చికిత్స అందిస్తారు. ఈ అంబులెన్స్‌లో అధునాతన వసతులు, అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, పరికరాలు డాక్టర్, నర్సెస్, ఏ నేమ్స్, అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ ప్రాజెక్టు పనితీరును నిరంతరం జిల్లా వైద్యాధికారి పర్యవేక్షిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య రంగంలో తీసుకువస్తున్న వినూత్నమైన మార్పులు మాతృ మరణాల రేటును తగ్గించడమే కాకుండా, పేద ప్రజలకు ఆర్థిక భారం లేకుండా వైద్యం అందేలా చేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యముతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ డాక్టర్ వినూత్న ప్రాజెక్ట్ లో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌ను సుమారు 1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ను మారుమూల గిరిజన ప్రాంతాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అంబులెన్స్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేశామన్నారు. ఈ అంబులెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీమతి తిరుమాని శ్రీపూజ, ట్రైనీ కలెక్టర్ కె.సాహిత్, జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ టీ. నర్సింగరావు,డిఆర్ఓ అంబేద్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ రాష్ట్ర మెంబర్ బి నాగరాజు, వైస్ చైర్మన్ ఎస్ .గంగరాజు, సెక్రటరీ జి.గౌరీ శంకర్రావు, కోశాధికారి పి సూర్యారావు, రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, టీ. ప్రసాద నాయుడు, రవి, సుబ్రహ్మణ్యం, జయలక్ష్మి,, మెడికల్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, స్టాఫ్ నర్స్ ఫార్మసిస్టులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వరంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ. జగన్మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2026 –2027 సంవత్సరానికి మే 1 నుండి 31వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నామని ఈ శిబిరాలలో 8 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు పాల్గొనాలన్నారు. ఈ శిబిరంలో జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్లు, వాయామ ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, సీనియర్ క్రీడాకారులు శిబిరాల నిరహణకు ఈ నెల మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అరకు కాఫీపై డాక్టరేట్ పట్టా సాధించిన ఆదివాసి ఆణిముత్యం లక్ష్మమ్మకు డాక్టరేట్

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త




అల్లూరి జిల్లా ఆదివాసి పేదరికంనీ జయించిన లక్ష్యం ని సాధించిన లక్ష్మమ్మ, (లక్ష్మీ) అరకు కాఫీపై డాక్టరేట్ పట్టా పొందారు. ఆమెకు డాక్టర్ రావడంతో ప్రశంసిస్తున్న గిరిజన ప్రజలు, ఆదివాసి ఆణిముత్యం అరకు కాఫీపై లక్ష్మమ్మ (కూడా లక్ష్మి)కు అరుకు కాఫీపై డాక్టరేట్ పట్టా పొందారు, అల్లూరి జిల్లా, జి.మాడుగుల మండలం అతి మారుమూల చిన్నపిన్నపాలెం గ్రామం గడుతురు పంచాయితీకి చెందిన లక్ష్మి కూడా, పేదరికం ఉన్నప్పటికీ కూడా వాటిని జయిస్తూ చదువుపై ఉన్న ఆసక్తితో ఎట్టకేలకు అరకు కాఫీపై ఆంధ్ర యూనివర్సిటీలో పీహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు, ఆసక్తిగా ఉండి లక్ష్యాన్ని చేదించాలంటే అన్ని మన సొంతమే అని చెప్పడానికి ఆమె ఓ ఉదా హరణ, గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తండ్రి రామన్న (లేటు) తల్లి బాలమ్మి ప్రోత్సాహంతో ఉన్నత చదువులకు అడుగులు వేసినట్లు ఆమె చెప్పారు, లక్ష్యం చేరాలంటే పేదరికం అడ్డు కాదని ఆసక్తి ఉంటే లక్ష్యంని చేరుకోగలమన్నారు, గిరిజన ప్రాంతాల్లో చదువుపై శ్రద్ధ ఉన్న ప్రోత్సాహం లేదని వెనకడుగు వేస్తున్నా వారు ఎంతోమంది ఉన్నారని ఆమె చెప్పారు, నా విద్యాభ్యాసం ఒక ఎత్తైతే నా సొంత గడ్డపై సాగుబడి అవుతున్న ప్రపంచ ప్రకృత పేరు పొందిన అరుకు కాఫీపై పీహెచ్ డి పూర్తిచేయడం అందులో డాక్టరేట్ అందుకోవడం ఎంతో అనుభూతినిస్తుందనీ ఆమె ఆనందం వ్యక్తం చేసింది. లక్ష్మమ్మ (లక్ష్మి కూడా) డాక్టరేట్ అందుకోవడం అభినందనీయం: ఆదివాసి గిరి మహిళ లక్ష్మమ్మ (లక్ష్మి) ప్రపంచ పేరు ప్రఖ్యాతలు గుర్తింపు పొందిన అరకు కాఫీపై పిహెచ్ డి డాక్టర్ పట్టా పొందడం ఆదివాసి లోకానికి ఎంతో గర్వకారణమని పలువురు విద్యార్థి ఆదివాసి ఉద్యోగ ,విద్యార్థి, మేధవి ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఇటువంటి ఆణిముత్యాలకు ఐటీడీఏ, ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఉన్నతమైన చదువులు అధిరోహించి ఆదివాసి ప్రాంతంలో మరెన్నో హణిముత్యాలకు మార్గదర్శకాలు అవుతారని పలువురు వ్యక్తం చేశారు.

## వాడమామిడి రైతులకు భూ పత్రాల పంపిణీ




గూడెం కొత్తవీధి,మార్చి 26,ప్రభాతవార్త

జీ.కే వీధి పంచాయతీ పరిధిలోని వాడమామిడి గ్రామంలో రీసర్వే భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూ హక్కు పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రైతులు, గ్రామ స్థాయి, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. భూ హక్కుల పరిరక్షణ, పారదర్శకత కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

## దారాలమ్మ హుండీలో దుబాయ్ ఖతర్ సెంట్రల్ బ్యాంక్ నోటు

గూడెం కొత్తవీధి, మార్చి 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండలోని శ్రీ దారలమ్మ తల్లి దేవస్థాన హుండీ లెక్కింపు లో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా రూపాయలే ఉండే హుండీలో ఈసారి విదేశీ కరెన్సీ నోటు కనిపించడం భక్తులను, అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. హుండీ లెక్కింపులో భాగంగా దారకొండ గ్రామానికి చెందిన గొర్లె బర్సయ్య నోట్లు లెక్కిస్తుండగా ఒక విదేశీ కరెన్సీ నోటు బయటపడింది ఆ నోటు దుబాయ్ ఖతర్ సెంట్రల్ బ్యాంక్ నోటుగా గుర్తించారు. ఆ నోటును వెంటనే ఎండో మెంట్ అధికారులకు చూపించగా, వారు దానిని తిరిగి హుండీలో భద్రపరిచారు. ఇప్పటివరకు ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని స్థానికులు తెలిపారు. విదేశీ కరెన్సీ నోటు రావడం భక్తుల్లో ఆసక్తి, ఆశ్చర్యాన్ని రేకెత్తించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అమ్మవారి పై విశ్వాసం దేశ సరిహద్దులు దాటి విదేశాలకు కూడా విస్తరించినట్లు ఇది సూచిస్తుంది అని పేర్కొన్నారు. దేవస్థానంలో ఇటువంటి విశేష సంఘటన చోటుచేసుకోవడం ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## సల్దిగడ్డ, కొత్తపల్లి గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు



కొయ్యూరు మార్చి 26 ప్రభాతవార్త

మండలంలోని బూదరాళ్ల పంచా యతీ మారుమూల గ్రామాలు సల్దిగడ్డ, కొత్తపల్లి గ్రామాల్లో గురువారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలలో సుమారు 50మంది కి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. డా. జగదీష్ నాయక్, వైద్య సిబ్బంది ఈ రెండు గ్రామాల్లో ప్రతి ఇంటింటికి కలియతిరిగి పరిశుభ్రత గురించి, వాతావరణ మార్పులు దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలందరికీ వివరించారు గ్రామంలో కాలినడకన వెళ్లి గ్రామం మొత్తం కలియతిరిగి అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపించి జాగ్రత్తగా ఆరోగ్య జాగ్రత్తలపై వివరించారు. ఈ శిబిరంలో డా. జగదీష్ నాయక్, ఏఎన్ఎంలు, ఎమ్ ఎల్ హెచ్ పిలు మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

## జలగలగడ్డ గ్రామానికి రహదారి నిర్మాణం ప్రారంభం

### నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన ఐటిడిఎ పి.ఓ శ్రీపూజ



పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి పంచాయతీ పరిధిలోని జలగలగడ్డ గ్రామ రహదారి వివాదంపై డిఎల్ఓ మరియు రాజకీయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత 18 రోజులుగా ఐటిడిఏ పాడేరు ఎదుట నిరాహార దీక్ష కొనసాగుతున్న విషయం విదితమే. జలగలగడ్డ గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు, ప్రజా సంఘాల నాయకులు ఆదివాసీ ప్రజలు దీక్షను నిరంతరం కొనసాగించారు. ఈ ధీక్షలకు ప్రభుత్వం స్పందించే వరకు.. రహదారి నిర్మాణ పనులను ప్రారంభించే వరకు తలవంచ కుండా నిరసన కొనసాగించామని నాయకులు తెలిపారు. ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గుర్తించి నిన్న రహదారి నిర్మాణ పనులను ప్రారంభించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ దీక్ష శిబిరానికి విచ్చేసి ప్రజా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులతో గురువారం చర్చించారు. ప్రభుత్వం రహదారి నిర్మాణానికి చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో పీఓ శ్రీపూజ దీక్ష చేస్తున్న జలగలలగడ్డ గ్రామస్తుల,నాయకుల వద్దకు వచ్చి దీక్ష విరమించాలని కోరుతూ పీఓ నాయకులకు, గ్రామస్థులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జలగలగడ్డ గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యను ప్రభుత్వం పరిష్కరించడానికి ముందుకు రావడం స్వాగతార్హమని వారు తెలిపారు. రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం చేయాలని అధికారులను కోరారు. అలాగే ఉద్యమానికి సహకరించిన అన్ని ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జలగలగడ్డ గ్రామ ప్రజల ఐక్య పోరాటానికి ఇది విజయ సూచికగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

## అర్హులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథక చెక్కులు

కొయ్యూరు మార్చి 26 ప్రభాతవార్త



అర్హులైన ఇద్దరు నామినిదారులకు గురువారం కొయ్యూరు ఏపీజీబీ మేనేజర్, సిబ్బంది ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథక చెక్కులను అందించారు. మండలంలోని మంప పంచాయతీ ఆర్. దొడ్డవరం గ్రామానికి చెందిన మొట్టడం శ్రీనివాసరావు 2025 అక్టోబర్ 24న మృతి చెందాడు. మర్రివాడ పంచాయతీ, దొడ్డవరం గ్రామానికి చెందిన చదల బంగారమ్మ 2025 నవంబర్ 19 మృతి చెందింది. అయితే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకంలో వీరి నామినీదారులైన మొట్టడం సత్యవతి, చదల నడిపబ్బాయిలకు ఒక్కొక్కరికి రూ.రెండు లక్షల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు. గురువారం సత్యవతికి బ్యాంక్ మేనేజర్ గణేష్, ఫీల్డ్ ఆఫీసర్ భాను ప్రకాష్, క్యాషియర్ అనిల్ బాబు చెక్‌లు అందించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి సంబంధించి ప్రీమియం ఏడాదికి రూ.436 లు అని బ్యాంకు మేనేజర్, సిబ్బంది తెలిపారు.




## గిరిజన బిడ్డ ప్రాణాలు తీసినా ప్రభుత్వం పట్టించుకోదా?

### పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి




పాడేరు,మార్చి26, ప్రభాతవార్త

గిరిజన బిడ్డను అన్యాయంగా మానభంగం చేసి హత్య చేసిన సరే ఈ కూటమి ప్రభుత్వం కనీసం స్పందించదా? అని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నిలదీశారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కోటలో ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఓ గిరిజన బాలికను సివిల్ ఇంజనీర్ వెంకటరమణ మానభంగం చేసి హత్య చేసిన దానిపై ఆమె తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ఘటనపై ప్రభుత్వం కనీసం స్పందించకపోవడాన్ని ఆమె తప్పు పట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి అనేందుకు ఈ ఘటన మరొక సాక్ష్యమని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదనీ ఆరోపించారు. పాతపట్నం నియోజకవర్గానికి చెందిన 17 సంవత్సరాల ఒక గిరిజన బాలిక అనుమానాస్పద మృతి బాధాకరమని అన్నారు. ఎస్ కోటలో ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆ గిరిజన బాలిక తండ్రి చెప్పిన విషయాలను పరిశీలిస్తే అనేకసార్లు అమ్మాయిని మానభంగం చేసి హత్య చేశారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. వెంకటరమణ అనే సివిల్ ఇంజనీర్ ఆ అమ్మాయి కుటుంబ సభ్యులతో పరిచయం ఏర్పాటు చేసుకొని తనకు ఇంగ్లీష్ నేర్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశాడన్నారు. ఆయన చెప్పిన మాటలు నమ్మే అమ్మాయిని తన తండ్రి ఆయన వద్దకు తీసుకువెళ్లి అప్పగించారని శ్రీకాకుళంలో లేకపోతే తను శ్రీకూర్మం లో ఉన్నానని చెప్పినా సరే అక్కడికే తీసుకెళ్లి అప్పజెప్పిన మరుసటిరోజే చంపేసి మేడ మీద నుంచి పడిపోయిందని నమ్మించే ప్రయత్నం చేసారన్నారు. సివిల్ ఇంజనీర్ వెంకట్రావు ఫోన్ చేసి వంగడారమెట్ట గ్రామానికి వస్తే ఖననం చేసేద్దామని అన్నప్పుడు అమ్మాయి తండ్రి అనుమానం వచ్చి తన బిడ్డను పరిశీలించినప్పుడు శరీర భాగాల్లో కదలిక వస్తే ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించే క్రమంలో మధ్యలోనే ప్రాణాలు కోల్పోయిందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. తన బిడ్డ ప్రాణాలు తీసిన ఆ వెంకటరమణను బహిరంగంగా ఉరితీయాలని ఆ కుటుంబ సభ్యుల డిమాండ్ కు తాము మద్దతు తెలుపుతున్నామన్నారు. గిరిజన బిడ్డను అన్యాయంగా మానభంగం చేసి హత్యకు గురిచేసిన ఆ వెంకటరమణకు వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డ విషయంలో ఇంత దుర్మార్గానికి పాల్పడ్డ వ్యక్తిని కచ్చితంగా శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ డిమాండ్ చేస్తున్నట్లు ఆమె అన్నారు. విద్యాబుద్ధులు నేర్పుతానని తీసుకువెళ్లి శారీరకంగా ఉపయోగించుకొని మానభంగం చేసి హత్య చేసిన ఘటన తీవ్రంగా కలిసి వేసిందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదని ఆమె ప్రశ్నించారు. గిరిజన బిడ్డను చంపేసినా ప్రభుత్వం కనీసం ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం దారుణమన్నారు. గిరిజన బిడ్డను హత్య చేసిన వెంకట్రావును వెంటనే తగిన శిక్ష విధించాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు

## సమస్యల పరిష్కారం, సానుకూల స్పందనపై దృష్టిసారించాలి

### జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పీఓ తిరుమాని శ్రీపూజ

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త:




జిల్లాలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ , విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన, సానుకూల స్పందనపై దృష్టి సారించే విధముగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ ఆదేశించారు. పాడేరులోని ఐటిడిఏ సమావేశ మందిరంలో అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపల్సతో గిరిజన విద్యా సంస్థల్లో అందిస్తున్న విద్య, వసతుల కల్పనపై సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విద్యా సంస్థల పనితీరుపై దృష్టి సారించాలని , ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్ ) ద్వారా అందిన ఫీడ్‌బ్యాక్ మరియు సాధారణ పాఠశాల పరిపాలన సమస్యలను పరిష్కరించిందన్నారు.ఐవిఆర్ఎస్ కాల్ డేటాను విశ్లేషించడానికి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ఐవిఆర్ కాల్స్ ద్వారా తల్లిదండ్రుల, భాగస్వాముల నుండి అందిన ప్రతికూల ఫీడ్‌బ్యాక్ వెనుక గల కారణాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందనీ, ఎక్కువగా మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల హాజరు,మధ్యాహ్న భోజనానికి సంబంధించినవే వస్తున్నాయని, సమస్యల మూల కారణాలను గుర్తించి, వాటిని తక్షణమే సరిదిద్దాలని పీఓ అధికారులకు సూచించారు. ఐవిఆర్ఎస్ ప్రశ్నలకు వృత్తిపరంగా, బాధ్యతాయుతంగా స్పందించే విధానంపై ఏటిడబ్ల్యూవోలకు, ప్రధానోపాధ్యాయులకు నిర్దిష్ట సూచనలు జారీ చేయబడ్డాయనీ, పారదర్శకతను మెరుగుపరచడానికి, ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రతి కాల్ ఒక అవకాశమన్నారు. పాఠశాల సమస్యలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సౌకర్యాలు, విద్యా పురోగతి, హాస్టల్ ప్రాంగణాల నిర్వహణ వంటి విస్తృత పాఠశాల స్థాయి సమస్యలను పరిష్కరించాలనీ, గిరిజన విద్యార్థులందరికీ అనుకూలమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జవాబుదారీతనంతో కూడిన విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించినా లేదా పదే పదే వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలో విఫలమైనా దానిని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఈ సమావేశాం లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీబీకే పరిమిల,గిరిజన వివిధ మండలాల ఏటిడబ్ల్యూవో లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, డిప్యూటీ వార్డెన్లు, ప్రిన్సిపల్స్ పాడేరు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రధానోపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు.

## బొంతువలస ఘాటీలో వ్యాన్ బోల్తా...

గూడెం కొత్త వీధి,మార్చి 26(ప్రభాతవార్త)

మండలంలోని పెదవలస పంచాయతీ బొంతువలస ఘాటీలో నేషనల్ హైవే నిర్మాణం చేపడుతున్న ట్రిప్పర్ లారీలకు వినియోగించే పూలింగ్ ఆయిల్ వ్యాను రాజమండ్రి నుంచి వస్తూ అదుపుతప్పి తిరగబడింది. సుమారు వ్యాన్ పై మూడు పెద్ద ట్యాంకులతో పూలింగ్ ఆయిల్ సుమారు 600 లీటర్ల పైబడి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.ఈ ప్రమాదంలో డ్రైవర్ కి గాయాలు కాగా మరొకరికి ఏమి కాలేదని బొంతువలస గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని జెసిబి తో తిరగబడిన వాహనాన్ని క్లియర్ చేసి మరమ్మత్తులకు తరలించారు.



## స్మశాన వాటిక నిర్మాణం పూర్తి



గొలుగొండ మార్చి 26 ప్రభాతవార్త

మండలంలో పాత కృష్ణా దేవి పేటలో సర్పంచ్ పందిరి సత్యం నాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో నిర్మించిన స్మశాన వాటిక నిర్మాణ పనులు పూర్తయి నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ స్మశాన వాటిక నిర్మించి తలించినప్పటికీ అవంతరాల వల్ల నిర్మాణ పనులు ఆగడంతో సర్పంచ్ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందించి నిర్మాణ పనులు పూర్తి చేశారు. సహ కారంతో ఆరు లక్షల రూపాయల సొంత నిధులతో స్మశాన వాటిక భవనాన్ని నిర్మించి గ్రామానికి గురువారం అప్పగించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నక్కపల్లి సబ్ రిజిస్టర్‌గా గోపికృష్ణ సత్కరించిన పలువురు





నక్కపల్లి,ప్రభాతవార్త

నక్కపల్లి సబ్ రిజిస్టర్‌గా ఐ.గోపికృష్ణ బాధ్యతలు చేపట్టారు. నక్కపల్లి సబ్ రిజిస్టర్‌గా పనిచేసిన చెన్న నరసింహమూర్తి పాడేరు జిల్లాకు డియర్‌గా పదోన్నతి పొంది విషయం తెలిసినదే.! అనంతరం సబ రిజిస్టర్ బాధ్యతలను సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న సిలార్ ఇన్చార్జిగా వ్యవహరించారు. సిలార్ నుంచి గోపికృష్ణ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఐ గోపి కృష్ణను దస్తావేజులేఖరులు మర్యాదపూర్వ కలిసి సత్కరించారు. వారితోపాటు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల గోవిందు, గొడుగుల బంగార్రాజు, రాజయ్య పేటకు చెందిన పిక్కి రాము, ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ కోశాధికారి రమణాచార్యులు వారితోపాటు డిఎంపి కుమార్, నూకరాజు, బొంతు రాజు, తదితరులు ఉన్నారు.

## రైతులు సమీకృత వ్యవసాయ విధానం పాటించాలి - బిసిటి కో-ఆర్డినేటర్ శైలజ



అడ్డరోడ్డు/ నక్కపల్లి, ప్రభాతవార్త

పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధి లోని అన్ని మండలాల నుండి కొంత మంది రైతులను వ్యవసాయ సాంకేతికత యాజమాన్య సంస్థ (ఆత్మ )ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో విజ్ఞాన యాత్రలో భాగంగా బీసీటి కేవీకే హరిపురం ను క్షేత్ర పర్యటన సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు వివిధ శాస్త్రజ్ఞుల డాక్టర్ శ్రీ హరి,డాక్టర్ ప్రసాద్ ల ద్వారా వ్యవసాయ ఉద్యాన అనుబంధ శాఖల శాఖ వివిధ సాంకేతికత పద్ధతుల గురించి పూర్తిస్థాయిలో వివరించారు. ముఖ్యంగా ఖరీఫ్ ముందు పచ్చి రొట్ట ఎరువులు అవశ్యకత, నూనె గింజల పంటలో కొత్త వంగడాలు, చౌడు భూముల యాజమాన్యం వివిధ శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు గురించి రైతులు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఫామ్ నర్సరీలు సందర్శించి యాంత్రీకరణ గురించి అక్కడ లభ్యమయ్యే కాయగూరల విత్తనాలు గురించి కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి బిటిటి కన్వీనర్ ఉమా ప్రసాద్, వ్యవసాయ అధికారులు సుగుణ, సరోజిని, విస్తరణ అధికారులు సత్యనారాయణ శ్రీనివాస్, నాయుడు సాయి ఆర్ఎస్కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మోసయ్య పేటలో జరిగే ఉచిత మెగా వైద్య శిబిరం జయప్రదం చేయండి

అచ్చుతాపురం, మార్చి 26, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం మోసయ్య పేట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం ఈనెల 28 శనివారం ఉదయం 9 గంటల నుండి మోసయ్యపేట యూత్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ శిబిరంలో బీపీ, షుగర్ థైరాయిడ్, నేత్ర పరీక్ష, ఈసీజీ, స్త్రీలకు క్యాన్సర్ పరీక్ష మొదలగు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు, కావున మండలంలో ఉన్న మహిళలు వృద్ధులు పిల్లలు కార్మికులు ప్రజలందరూ పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అదేవిధంగా ప్రతి ఇంటికి కరపత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మోసయ్యపేట సర్పంచ్ పంచదారల పైడిరాజు, గౌరీ సేవా సంఘం అధ్యక్షులు ఎల్లప్ప వెంకటరావు, మోసయ్యపేట యూత్ పుర్రె రాజు, దేవర కృష్ణ, దూళి వెంకు నాయుడు, దేవర శివ, కెవిపిఎస్ నాయకులు కదారి అప్పారావు, కాసులమ్మ, సిఐటియు నాయకులు ఆర్ రాము, కే సోమనాయుడు ఐద్వా నాయకులు ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి సమయంలో కోడి పందాలు ఆడుతున్న 9 మందిపై కేసు నమోదు



పాయకరావుపేట మార్చి 26 ప్రభాతవార్త:

పాయకరావుపేట మండలం ఈదటం గ్రామ శివారులో పాయకరావుపేట ఎస్‌హెచ్ఓ, జి.అప్పన్న కు రాత్రి సమయంలో వచ్చిన సమాచారం మేరకు, ఎస్సై పురుషోత్తం, సిబ్బంది ఈదటం గ్రామ శివారున సుమారు 9 మంది వ్యక్తులు కోడి పందాలు ఆడుతుండగా, పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది అన్నివైపుల నుండి వచ్చి, వారిని పట్టుకుని, ఆటలో పెట్టిన రూ.3230, 03 బ్రతికిన కోళ్ళు, 03 చనిపోయిన కోళ్ళు 9 సెల్ ఫోన్లు సహా 5 మోటార్ సైకిళ్ళను పట్టుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. కోడిపందాలు, రబ్బరు గుండాట, పేకాట లాంటి ఆటలు ఆడినట్టు ఎవరైనా సమాచారం అందించిన ఎడల, అటువంటి ఆటలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: కొప్పిశెట్టి





నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

వీరాంజనేయ వాహన డ్రైవర్ల, యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. స్థానిక సుబ్బరామరెడ్డి కల్యాణ మండపంలో నక్కపల్లి మండల వీరాంజనేయ యజమానులు, వాహన డ్రైవర్లు నూతన కార్యవర్గం సమావేశం గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశంలో వెంకటేష్ పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా సత్య, ప్రధాన కార్యదర్శిగా అమలకంటి అప్పారావు, ఉపాధ్యక్షులు గా కొలనాటి ఆదినారాయణ, సహాయ కార్యదర్శిగా కర్రీ నానాజీ, కోసాధికారిగా మళ్లీ, మామిడి తాతాజీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యం, వెంకటేష్ చేతుల మీదుగా సంఘ నాయకులు కర్రీ నానాజీ, ఆది నారాయణ, అమలకంటి అప్పారావుల నాయకత్వం లో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గం వెంకటేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు ఓనర్స్ ఉన్నారు.

## ఘనంగా సారి ఊరేగింపు



నక్కపల్లి, ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వేంపాడు గ్రామంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి భక్తులు సారి ఊరేగింపుతో ఆలయం చేరుకున్నారు. ముందుగా ఎదురు సన్నాహ మహోత్సవం అట్టహాసంగా నిర్వ హించారు. చిన్న పల్లకిలో శ్రీరాముల వారి ఊరేగిం పును నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## నూటికో, కోటికో ఒక్కరు.. ఎప్పుడో ఎక్కడో పుడతారు..!

### నక్కా కృష్ణయాదవ్ దాతృత్వం.. అగ్ని బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం

కొయ్యూరు,మార్చి 26, ప్రభాతవార్త:



నూటికో కోటికో ఒక్కరు, ఎప్పుడో ఎక్కడో పుడతారు, అలాంటి అరుదైన వ్యక్తి దాత నక్కా కృష్ణ యాదవ్ అని నిరూపించుకున్నారు. కష్టాలు అందరికీ వస్తాయి కానీ ఆదుకునే మంచి మనసులు కొందరికే ఉంటాయి. సాయం చేయాలనుకునే సంకల్పం మనస్తత్వం అందరికీ ఉన్న అది కొందరికే సాధ్యమవుతుంది. ఆదుకునే మన స్తత్వం ఉన్నవారు కష్టాల్లో ఉన్నవారికి ఏదోరకంగా సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటారు. ఈ కోవలోనే నర్సీపట్నంకు చెందిన నక్కా కృష్ణ యాదవ్ మండలం లోని సింగవరం అగ్ని బాధిత కుటుంబానికి సహాయ సహకారాలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సింగవరం గ్రామంలో శనివారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన పాము రాజు తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలిన సంగతి తెలిసిందే. ఓ పక్క అనారోగ్యంతో రెండు రోజులకోమారు డయాలసిస్ చేయించాల్సిన భర్త, మరో పక్క ఇద్దరు చిన్నారుల పోషణతో పాము రాజు భార్య నాగమణి కుటుంబ భారాన్ని మోస్తోంది. ఇటువంటి తరుణంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గృహోపకరణాలు ఆభరణాలతో పాటు భర్త వైద్యానికని దాచిపెట్టుకున్న రూ.లక్షా50వేల నగదు అగ్నికి ఆహుతి అవటంతో వారి బాధ వర్ణనాతీతమైంది. దీనితో స్పందించిన ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ అభ్యర్థన మేర అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన నక్కా కృష్ణయాదవ్ స్పందించారు. కష్టంలో ఉన్న పామురాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా రూ.20వేల సొంత నిధులను బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో బాధిత కుటుంబీకులు రాజు, నాగమణి దంపతులు కృష్ణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపగా, సమస్యను చెప్పిన వెంటనే స్పందించి బాధిత కుటుంబీకులకు చేయూతనిచ్చిన కృష్ణ యాదవ్ కు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి లేని ఆసుపత్రులు పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా,సబ్ డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వైజరీ కమిటీ సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,మర్చి26,ప్రభాతవార్త:




జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం- 1994ను పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మరియు సబ్ డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టం అమలు జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడే క్లినిక్‌ల లైసెన్స్‌లను రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు, తగ్గించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య పరీక్షలు అందేలా చూడాలని, హై-రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్యను పెంచాలని, మారుమూల ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు కావలసిన స్క్రీనింగ్ టెస్ట్ లను ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాలని ప్రతి నెల రెండుసార్లు నిర్దేశించిన ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి రిపోర్టులను నమోదు చేయాలన్నారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ టెస్టును నిర్వహించని వారి నిర్వహణపై అలసత్వం వహించిన వారి పై సారీ వాళ్ళు ఉంటాయని హెచ్చరించారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు క్రమం తప్పకుండా స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలి. లింగ నిష్పత్తిలో తేడాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన నెట్వర్క్ ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలకు నిర్ధారణ పరీక్షలు నెలకు రెండు సార్లు తప్పనిసరిగా నిర్వహించాలని లేనియెడల వారిపై చర్యలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో జిల్లా వైద్య అధికారి నిర్లక్ష్య వైఖరి పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తదుపరి సమావేశానికి ఎందుకు సంబంధించిన వివరాలను పూర్తిగా ఉన్నట్లు చూడాలన్నారు. గర్భ నిర్ధారణ పరీక్షల కై నిర్దేశించిన ఆసుపత్రులలో వీధులు నిర్వహణ నిర్వహించే డాక్టర్లు పై పర్యవేక్షణ ఉండాలన్నారు. వారు ఆస్పత్రిలో గర్భనిద్రణ పరీక్షలు నిర్వహిస్తున్నది లేనిది రిపోర్టు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, మెడికల్ కాలేజ్ గైనకాలజిస్ట్ పి నర్సింగరావు, చింత ఏరియా ఆస్పత్రి డాక్టర్లు ఒంద్రు శ్రీలత, డిపిఎంఓ, ఎన్ హెచ్ ఎం ఎం కిరణ్, డిప్యూటీ డెమో సింహాచలం, అమెరికన్ ఫౌండేషన్ ఎన్జీవో సాయి కృష్ణ, ఇతర కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే అది దివంగత నేత వైఎస్సార్ మార్క్ వైకాపా రాష్ట్ర నేత వీసం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

వలసలే తప్ప జీవనోపాధి లేని నక్కపల్లి మండలానికి జీవం పోసింది వలసలు నిర్మూలనకు కారణమైనది పరిశ్రమలకు మార్గాలు తెరిచినది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈనాటి కి జరిగిన అభివృద్ధి ఆయన మార్క్ ఏ తప్ప ఎవరు గొప్పతనం లేదని రాష్ట్ర వైఎస్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం తో పాటు నక్కపల్లి మండలం అభివృద్ధి చెందింది మా వల్లనేనని కొంతమంది అధికార పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని, అభివృద్ధి కోసం మాట్లాడ్డానికి అర్హత లేదని అన్నారు. 1983 నుంచి 2009 వరకు అధికారంలో 30 సంవత్సరాలు పాటు ప్రస్తుత అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలుగా ఉన్నారని ,ఏనాడు కూడా కరువును రూపుమాపలేకపోయారని ఎద్దేవ్య చేశారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతం యొక్క కరువు పరిస్థితులు నాయకుల ద్వారా తెలుసుకొని నిర్మూలనకు ఎటువంటి చర్యలు చేపట్టాలో బీజం వేశారని అన్నారు. ఏపీఐఐసీ ద్వారా భూమి తీసుకుని తీసుకొని ఈ ప్రాంతంలో పరిశ్రమలు తేవడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ఈనాడు ఏటీరో ఫార్మాసి, డక్కన్, మెరైన్ వంటి కంపెనీలు వచ్చాయి అంటే దానికి కారణం రాజశేఖర్ రెడ్డిని, వలసలు నిర్మూలనైందని రామకృష్ణ అన్నారు. పారిశ్రామికంగా పలు ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి కారణమని, జిల్లాల పర్యటనలో నేరుగా ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందని ,ఈ విషయం నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. గతంలో ఒక మాజీ ఎమ్మెల్యే పరిశ్రమలను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేశారని, ఆ ప్రయత్నాల్లో బిఎంసి కంపెనీ వెనక్కిపోయాయని, ఆ బీఎంసీ గొడవల్లో ఒక మత్స్యకారుని కూడా కోల్పోయామని, ఈ విషయం ప్రస్తుత అధికార పార్టీ నాయకులకు తెలియదా.. ఆ విషయాలు తెలిసి కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. దావోస్ పర్యటనకు ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెళ్లారని ,ఆ వెళ్లిన సందర్భంలో స్టీల్ ప్లాంట్ విషయమై లక్ష్మీ మిట్టల్ జగన్మోహన్ రెడ్డిని కలిసారని, 5000 ఎకరాలు భూమి ఉంది అని చెప్పడం జరిగిందని, ఆ మేరకు స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చారని, ఈ విషయం తెలుసుకోకుండా గొప్పలు చెప్పుకోవడం దారుణంగా ఉందని అన్నారు. నక్కపల్లి ని క్లస్టర్ గా పరిశ్రమల మంత్రిగా ఉన్న గుడివాడ అమర్నాథ్, అప్పటి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో నిర్ణయించడం జరిగిందని నిర్ణయం మేరకు ఈ రోజు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. ఇదే కాకుండా స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో ఒకరికొకరు గొప్పలు చెప్పుకోవడం తప్ప ఇంత భారీ కార్యక్రమానికి భూములు ఇచ్చిన రైతులను ఒక్కరిని కూడా సత్కరించకపోవడం దారుణమని, మళ్లీ మాట్లాడితే రైతులు మీద గౌరవం ఉన్నట్లు మాట్లాడుతున్నారని రామకృష్ణ అన్నారు. రైతులు త్యాగాలను గుర్తించ లేని పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందంటే సిగ్గుగా ఉందని, లోకేష్ జూమ్ కాల్‌తో పరిశ్రమలు వచ్చాయని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుగా ఉందని ,జూమ్ కాల్ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టే కంపెనీలు వస్తాయా.. దానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పాయకరావుపేట ప్రస్తుత కన్వీనర్ గా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్ల అనుచితంగా మాట్లాడుతూ ఊరుకునేది లేదని, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తిని పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చిన వ్యక్తులు ఎవరు స్థానికులు ఎవరు స్థానికులు కాదో తెలుసుకోవాలని తెలుసుకొని మాట్లాడాలని అన్నారు .ప్రస్తుత రాష్ట్ర హోం మంత్రిగా ఉన్న వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కు బీజం వేసినప్పుడు ఎమ్మెల్యేగా లేరని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి పొడగట్ల పాపారావు, పార్టీ జిల్లా నాయకులు గొర్ల గోవిందు, పాయకరావుపేట నియోజకవర్గ వాణిజ్య విభాగం కన్వీనర్ ఎల్లేటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ తాతీలు, సర్పంచి తల్లా భార్గవ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి చందు, మత్స్యకార నాయకులు వంక కృష్ణ ,తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పెయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమమే ధ్యేయంగా అన్ని జిల్లాల్లో పర్యటనలు

పాడేరు,మార్చి26,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అసోసియేషన్ నాయకులు ఇచ్చాపురం మొదలు కొని చిత్తూరు వరకు ఆంధ్రప్రదేశ్ ప్రెయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమమే ద్యేయంగా 3వ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో పర్యటించటం జరుగుతుందని అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 వతేదీనా అరకువ్యాలీ, పాడేరు, చింతపల్లి మండలాలలో పర్యటించి సభ్యులందరిని కలవడం జరుగుతుందనీ రామారావు తెలిపారు.కావునా సభ్యులు ఆయా మండలాల్లో ఆ రోజున అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాడేరు అధ్యక్షులు కొమ్ము సురేష్ బాబు, అరకు వ్యాలీ అధ్యక్షులు వంతల గోవిందరావు, జి.మాడుగుల అధ్యక్షులు నాయుడు, జిల్లా ముఖ్య సభ్యులు బంగురు ప్రకాష్ రావు, కొయ్యూరు రాము, ప్రదీప్, జీకే వీధి ప్రకాష్, నూతన ప్రసాద్,చింతపల్లి శ్రీను జి.మాడుగుల ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

27skl13:27skl13.qxd 26-03-2026 22:45 Page 1



## అయోధ్యలో తెలుగు సహాయ కేంద్రం ఏర్పాటు చేయండి

### యూపీ సీఎంకు విజయనగరం ఎంపీ కలిశెట్టి లేఖ



రణస్థలం, మార్చి 26 ప్రభాతవార్త : అయోధ్యను సందర్శించే తెలుగు భక్తుల సౌకర్యార్థం అక్కడ ఒక ప్రత్యేక 'తెలుగు ఫెసిలిటేషన్ సెంటర్' (తెలుగు సహాయ కేంద్రం) ఏర్పాటు చేయాలని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. ఇటీవల తాను అయోధ్యను సందర్శించానని, అక్కడ భక్తుల కోసం ప్రభుత్వం కల్పించిన మౌళిక సదుపాయాలు, భద్రత, పరిశుభ్రత అద్భుతంగా ఉన్నాయని ఎంపీ కొనియాడారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ నుండి ప్రతిరోజూ వేల సంఖ్యలో భక్తులు అయోధ్యకు వస్తున్నారని, వారిలో చాలా మందికి హిందీ, ఇంగ్లీష్ భాషలు రాకపోవడం వల్ల భాషాపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే



రణస్థలం, మార్చి 26 ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. గురువారం మండలంలోని పాతర్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన భోజనం అందించే ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు లంక శ్యామలరావు, గొర్లె సాయిదీప్‌నాయుడు, దుమ్ము అశోక్ మండపాక కనకారావు, సుంకర ధనుంజయ్, వడ్డాది శ్రీను, దన్నాన వంశీ, చిరంజీవి, రవీంద్ర, కొత్తకోట్ల సత్యం అప్పుడు, చిన్నప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు





సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు సంతబొమ్మాళిలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శ్రీ సూర్యనారాయణ స్వామి, శ్రీ గోదావరి పోలమ్మ తల్లి, శ్రీ పంచముఖాంజనేయ స్వామి ఆలయాల్లో అచ్చెన్నాయుడు పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం పంచి పెట్టుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, జీరు భీమారావు, అట్టాడ రాంప్రసాద్, ధర్మార్జున రెడ్డి, కర్రి విష్ణుమూర్తి, బాడాన రమణమ్మ, రెడ్డి అప్పన్న, కూచెట్టి భానుప్రకాష్, పంగ అసిరినాయుడు, దుపాన రమణారెడ్డి, అట్టాడ తిరుపతిరావు, లమ్మత చక్రవర్తి, పప్పు కృష్ణారావు, పొన్నాన కామేశ్వర రావు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం : యూటీఎఫ్



సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త : యుటిఎఫ్ తలపెట్టిన మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పోతునాయుడుపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్, సంతబొమ్మాళి ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులని కలిసి ప్రభుత్వ బడిలో పిల్లలను చదివించాలని కోరారు. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయడం శుభపరిణామం. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవాది గణపతిరావు, మండల గౌరవ అధ్యక్షులు కానూరు ఆనందరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యర్నాగుల సింహాచలం, గౌడు మోహనరావు, మండల పూర్వ అధ్యక్షులు కుసుమూరు పాపారావు, మండల సహాధ్యక్షులు సుంకు రాజ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ దాశెట్టి నూకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రాజారావు, ఎస్.గురునాథ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి రామాలయాలు సిద్ధం



ఆమదాలవలస, మార్చి 26 (ప్రభాత వార్త): శ్రీరామనవమి వేడుకలకు రామాలయాలు సిద్ధమవుతున్నాయి. ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో గల బూర్జ, పొందూరు, సరుబుజ్జిలి, ఆముదాలవలస మండలం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న రామాలయాలు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా రామాలయాలకు విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే మూడురోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీరాముని కళ్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుటకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆలయాలలో రంగులు వేసి, విగ్రహమూర్తులను చూడముచ్చటగా తయారు చేశారు. ఈ శ్రీరామనవమి వేడుకలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న రామాలయాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుటకు శ్రీరామ భక్తులు ఉత్సాహం చూపుతున్నారు.

## తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు



ఆముదాలవలస, మార్చి 26 (ప్రభాతవార్త): సరుబుజ్జిలి మండలం తహసిల్దార్ నూతన కార్యాల యానికి భవనానికి ఒక కోటి 75 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన కార్యాలయ భవనం అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో నిర్మించి త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు.

## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 26 ప్రభాతవార్త : మండలంలోని పాతర్లపల్లిలో యుబి పరిశ్రమ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా రూ.60 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ భవనాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ గొర్లె లక్ష్మణరావు కోరిక మేరకు, స్థానిక యువకుల అభ్యర్ధన మేరకు యూబి పరిశ్రమ వారి సహకారంతో ఈ అధునాతన గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రంధాలయం సంస్థ జిల్లా చైర్మన్ పీరుకట్ల విఠల్, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, లంక శ్యామలరావు, యూబి పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్న జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు 55వ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అవరణలో మొక్కలు నాటి, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్‌చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, పార్టీ నాయకులు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, దేవాది సింహాద్రి, ఎస్.శ్రీనివాసరావు, కోరాడ గోవిందరావు, చల్ల సింహాచలం, శిమ్మ వెంకటరావు, కొత్తమ్మతల్లి ట్రస్టు చైర్మన్ కోరాడ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలో గల 38 గ్రామ పంచాయతీలో ఆయా టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కార్యకర్తలకు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.

## శ్రీముఖలింగేశ్వరుడి ఆలయ హుండీ లెక్కింపు



జలుమూరు, మార్చి 26 ప్రభాతవార్త :ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గల ధర్మహుండీని గురువారం తెరిచి లెక్కించగా రూ.1,91,175లు ఆదాయం లభించిందని ఆలయ ఈవో టీ.ఏడుకొండలు పేర్కొన్నారు. ఈ లెక్కింపునకు సహాయ కమిషనర్ ఆదేశాల ప్రకారం పర్యవేక్షణకు ఎండల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం, రావివలస కార్యనిర్వహణ అధికారి పి.గురునాధరావు పాల్గొన్నారు. ఈ లెక్కింపునకు ధర్మకర్తల మండలి చైర్మన్ , సభ్యులు, ఆలయ అర్చకులు, సత్య సాయి సేవాసమితి సభ్యులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనాలి

### ఏపీఆర్ఎస్ఏ కె.శ్రీరాములు, అధ్యక్షులు



శ్రీకాకుళం, మార్చి 26 ప్రభాతవార్త : రెవెన్యూ ఉద్యోగులు క్రీడ పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎపిఆర్ఎస్ఏ అధ్యక్షులు కె.శ్రీరాములు గురువారం పిలుపునిచ్చారు. ఐకమత్యమే మహాబలం రెవెన్యూ ఉద్యోగుల ఐక్యత ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ, జిల్లాలోని అందరు రెవెన్యూ ఉద్యోగులకు ఆఫీస్ సబార్డినేట్ నుండి డెప్యూటీ కలెక్టర్ వరకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సర్వే ఉద్యోగులు, గణాంకాధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే 'శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల (2018 నుండి ఇప్పటి వరకు) తరువాత, ఈ సంవత్సరం 2026లో ఈ కార్యక్రమం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐఏఎస్‌ల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'లఖినేని'



కోటబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక సీనియర్ న్యాయవాది వెలమల అప్పల నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా లఖినేని శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా బమ్మిడి ధర్మారావు, కార్యదర్శిగా ఉప్పాడ తిరుమలరావు, ఉప కార్యదర్శిగా బమ్మిడి జీవన్, ట్రెజరర్‌గా సంపతిరావు తిరుపతిరావులను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా దుంపల నరసింహామూర్తి, పూజారి వాసుదేవరావు, పంచరెడ్డి అర్జున్‌రావు, వెలమల అప్పల నాయుడు, సంపతిరావు శ్రీధర్ రాజు, కవిటి మన్మథరావు, సింగూర్ అప్పలనాయుడు ఎన్నిక య్యారు. శ్రీనివాసులు సేవలు బార్ అసోసియేషనుకు ఎంతైనా అవసరమని పలువురు న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే ఆరోసారి కూడా ఏకగ్రీవంగా తననే బలపరిచినట్లు వారు తెలిపారు.

## ఘనంగా సిరిపురం జన్మదిన వేడుకలు



పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త: బిజేపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు జన్మదిన వేడుకలు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానంలో సిరిపురం తేజేశ్వరరావు కుటుంబ సమేతంగా బిజేపి శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నమెంట్ మోడల్ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక కెఎస్ఎం ప్లాజాలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ సమక్షంలో కూటమి నాయకులతో కలిసి సిరిపురం కేక్ కట్ చేసారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఇంఛార్జ్ విజయానంద రెడ్డి, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొని తేజేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## మూలపేట పోర్టు బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి తిలక్



సంతబొమ్మాళి, మార్చి 26 ప్రభాతవార్త : మన మూలపేట పోర్టుకు ఈ నెల 30న చేపట్టిన పోదాం పదండి కార్యక్రమాన్ని, బహిరంగ సభను విజయవంతం చేద్దామని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలం నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద గురువారం జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూలపేట పోర్టును చంద్రబాబు నాయుడు ఇచ్చారని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మహానాడులో చెప్పడాన్ని ఖండించారు. ఒకవేళ చంద్రబాబు నాయుడు ఇచ్చి ఉంటే శిలాఫలకం ఎక్కడ వేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని వైయస్సార్సీపి శ్రేణులను పిలుపునిచ్చారు. ఈ జిల్లా, ఈ ప్రాంత అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని పరిశ్రమలు రావాలనే ఉద్దేశంతో ప్రపంచంతో అనుసంధానం చేయాలనే సంకల్పంతో మూలపేట పోర్టును తెచ్చారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడుస్తూ పోర్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి కమీషన్ల కోసం ఏజెన్సీలపై ఒత్తిడి తెచ్చి రాజకీయ వివక్షత చూపి పోర్టును నిర్మాణం పూర్తి చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చల్లా రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బి మోహన్ రెడ్డి, నౌపడ సర్పంచ్ పి.రవి కుమార్ రెడ్డి, వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర బృందం



సీతంపేట, మార్చి 26 ప్రభాతవార్త : రాష్ట్ర ఎక్స్టర్నల్ అంచనాల (ఎన్ క్వాస్) బృందం సభ్యులు గురువారం సీతంపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి నిర్వహణ రోగులకు అందుతున్న వైద్యం పరిసరాల పరిశుభ్రత వైద్యులు సిబ్బంది పనితీరు వంటి అంశాలు పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ బి.ఆదిలక్ష్మి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మణికంఠ, డాక్టర్ ఎం.రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట వారపు సంత పాట

సీతంపేట, మార్చి 26 ప్రభాతవార్త: సీతంపేట గ్రామపంచాయతీకి సంబంధించి వారపు సంత రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు నిమిత్తం బహిరంగ వేలం పాట గురువారం సీతంపేట సచివాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి గోపాలకృష్ణ, సర్పంచ్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. సర్కారు వారి పాట రూ6,లక్షల70వేల రూపాయలకు వారపు సంత కీ, రోజు వారి మార్కెట్ పాట రూ.97 వేల నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే వారపు పాట రూ.9 లక్షల 15వేల రూపాయలకి బిడ్డీక జయలక్ష్మి రోజువారి మార్కెట్ 97,500కి కద్రకా గిరి మిగతా పాటదారుల కంటే అధిక పాట పాడి దక్కించుకోవడం జరిగిందని కార్యదర్శి తెలిపారు.

## నీలమణిదుర్గ ఆలయ ఆదాయం రూ.7 లక్షలు



పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త: పాతపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వారి ఆదేశాల మేరకు టెక్కలి గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి టి.పి మనస్విని,ఆలయ ఈవో టి వాసుదేవరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. గత 54 రోజులకు గాను భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా ఆలయానికి రూ. 7,67,176 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ అక్కంధ్ర సన్యాసి రావు, సభ్యులు ఉమా శంకర్ మిశ్రో, కె రమాదేవి, అనుమంచిపల్లి శ్రావణి, ఎస్. బుల్లిబాబు, ఎం. ప్రసాద్ రావుతో పాటు ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీ వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు



రాజాం, మార్చి 26 ప్రభాతవార్త: రాజాం మండలం పొగిరి గ్రామంలో మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ గురువారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. కలుషిత ఆహారం తిని, వాంతులు, విరేచనాలకు అయినట్లు వైద్యాధికారులు చేసిన పరీక్షలో పలువురు అస్వస్థతకు గురైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామంలో డయేరియా లక్షణాలు లేవన్నారు. ఇప్పటికే గ్రామంలో మంచినీటి నమూనాలను పంపామని ఎమ్మెల్యే తెలిపారు. ఆ బోర్ నీరు తాగకుండా ప్రస్తుతానికి ఆపివేశామన్నారు. కూటమి నాయకులు సుమల వెంకట మన్మథరావు, గురవాణ నారాయణరావు, పిన్నింటి మోహనరావు, దుప్పల పూడి శ్రీను, వంగా వెంకటరావు, కోటగిరి నారాయణ రావు, లచ్చుభుక్త కృష్ణ మూర్తి, మాదుగుల జయరాం, వల్లూరి గణేష్, సమతం శ్రీను, మహేష్, జగన్మోహన్, మురళీ, కెల్లరమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి పునాది వేసింది వైసీపీనే : రెడ్డి శాంతి




పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణాన్ని సాకారం చేసి, ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంలో నిలపాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా హయాంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఓ ప్రకటనలో అన్నారు. ఈ పోర్ట్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, ఎంతో చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయించారని, ఇది కేవలం భవనం మాత్రమే కాదని ఉత్తరాంధ్ర ప్రజల ఆర్థిక జీవనాడి అని ఆమె తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సుమారు 70 నుండి 75 శాతం పనులు పూర్తి చేసుకున్న ఈ పోర్టు ప్రాజెక్టును ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయ ప్రచారాలకు పోర్టులను వాడుకోవడం మానుకుని, కనీసం ఆ అభివృద్ధిని కొనసాగించాలనే ఆలోచన తెచ్చుకోవాలని హితవు పలికారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎవరి చిత్తశుద్ధి ఏంటో ఎవరి అభివృద్ధి ఏంటో ప్రజలకు బాగా తెలుసన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సనాతన ధర్మంతోనే సద్గతి



కోటబొమ్మాళి, మార్చి 26, ప్రభాతవార్త : సనాత న ధర్మం ఆచరణతోనే జీవుడు, దేవుడు, ప్రకృతి నాశ రహితమై జీవుని అంతిక లక్ష్యంతో దేవునిలో లీనమై సద్గతి పొందుతున్నాయని పాతపట్నంకు చెందిన ప్రవచనకారులు తూలుగు తిరుపతిరావు అన్నారు. గురువారం మండలం, ఊడికలపాడు గ్రామంలో గల శ్రీరామమందిరం ఆవరణలో సనపల కరుణ్‌కూమార్ ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ సమావేశంలో భక్తులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి మనిషికి సత్సంగ సమావేశాల ద్వారా జ్ఞాన సముపార్జన చేకూరుతుందన్నారు. అలాగే ఉదయం 8 గంటలనుంచి 9గంటలవరకు కోటబొమ్మాళి ఆర్యసమాజం వారిచే గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు స్వామిజీలతో పాటు గ్రామ పెద్దలు మెండ తిరుపతిరావు, హనుమంతు వెంకటరావుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విత్తన కమిటీ సభ్యుడిగా సింహాచలం



కోటబొమ్మాళి, మార్చి 26, ప్రభాతవార్త: మండలం సౌడాం పంచాయతికి చెందిన ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలంకు రాష్ట్ర విత్తన కమిటి సభ్యులుగా నియమించబడ్డారని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. 1966 విత్తన చట్టం ప్రకారం పలు సలహాలు చూచనలు వీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటలలో రైతులకు అవసరమైన విత్తనాలు, తగు సూచనలు ఈ కమిటి చేస్తుందన్నారు. ఈ పదవిలో నన్ను నిమించినందుకు గాను రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వీపర్ వరలక్ష్మి పదవీవిరమణ



కోటబొమ్మాళి, మార్చి 26, ప్రభాతవార్త: స్థానిక పోలీస్ స్టేషన్‌లో గత 40 సంవత్సరాలుగా స్వీపర్‌గా పనిచేసిన నెయ్యిల వరలక్ష్మి సేవలు గురువారంతో ముగిశాయి. అత్యంత విశ్వాసంతో పనిచేయడం విశేషమని స్థానిక సిఐ కె.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ సిబ్బంది దుశ్శాలువతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమె సేవలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు వి.సత్యనారాయణ, రెల్లయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు తక్కువ వడ్డీకి రుణాలివ్వండి : ఎమ్మెల్యే



రణస్థలం, మార్చి 26, ప్రభాతవార్త : రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించి వారికి సహకరించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని రణస్థలం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల ఆర్థిక బలోపేతానికి, గ్రామీణ పరపతి అవసరాలను తీర్చడం ద్వారా వ్యవసాయ అభివృద్ధికి సహకారం అందించాల్సిన అవసరం ఉందని, రైతులకు తక్కువ వడ్డీకే పెట్టుబడి రుణాలు అందజేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఎఫ్ఎస్ సీఎస్ ఆస్తుల పరిరక్షణకు, ఆదాయ మార్గాలు పెరిగేలా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పైడి రాజా, ఎఫ్ ఎస్ సీ ఎస్ చైర్మన్ బొంతు విజయ్ కృష్ణ, జనసేన ఇంచార్జ్ విశ్వక్షేన్, లంక శ్యామలరావు, డైరెక్టర్ పీవీ రత్నం,మేనేజంగ్ డైరెక్టర్ స్పందన,అగ్రికల్చర్ ఏడీఏ శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ రణస్థలం బ్రాంచ్ మేనేజర్ గౌతమ్ , ఎఫ్ ఎస్ సీ ఎస్ మేనేజింగ్ డైరెక్టర్ కె స్పందన ప్రపూర్ణ చౌదరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి మృతి

కోటబొమ్మాళి, మార్చి 26, ప్రభాతవార్త: మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన గూట్ల అచ్చన్న(45) పురుగుల మందు తాగి గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు అచ్చన్న ప్రతినిత్యం మద్యం సేవిస్తూ ఇంటికి వస్తే భార్యతో గొడవ పడుతుండేవాడు. యధావిధిగా యధావిధిగా ఈనెల 23వ తేదీన కూడా రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య భార్య సుశీల, తండ్రి సిమ్మన్న ల పై విరుచుకుపడుతూ గొడవ చేసాడు. ఎందుకిలా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నావని వారు అడగగా బీరపాదులకు చల్లేందుకు తెచ్చిన పురుగుల మందును మద్యం మత్తులో సేవించాడు. వెంటనే అది గమనించిన భార్య సుశీల కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరింత మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం అచ్చన్న మృతి చెందినట్లు స్థానిక ఎస్సై వి. సత్యనారాయణ తెలిపారు. మృతుని అన్నకు భార్య సుశీలతో పాటు కుమారుడు మహేష్ కుమార్తె దిల్లేశ్వరి తండ్రి సిమ్మన్న ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సత్యనారాయణ తెలిపారు.

## పదోతరగతి ఉత్తీర్ణత సాధించాలి



సీతంపేట, మార్చి 26, ప్రభాతవార్త: సీతంపేట మండలం సామరెల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు కెరీర్ గైడెన్స్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతి తర్వాత ఉన్నత చదువులు చదువుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిలో మీకు నచ్చిన కోర్సులు ఎంచుకొని అందులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. అదే విధంగా బాగా చదివి మంచి మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణత కావాలని అన్నారు. పదో తరగతి తర్వాత ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఎంపీడీవో బీబీ మిశ్రా పాఠశాల హెచ్‌ఎం బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలి



సంతకవిటి, మార్చి 26 ప్రభాతవార్త: తలదంపర గ్రామంలో ఉపయోగంలో లేని చెత్త సంపద సృష్టి కేంద్రంలో గ్రామం నుంచి తెచ్చిన తడి చెత్త పొడి చెత్తను నిప్పు అంటించి చేతులు దులిపేసుకుంటున్న గ్రీన్ అంబాసిడర్లు కిలోమీటర్ దూరం తీసుకెళ్తూ డంపింగ్ యార్డ్‌గా తయారైన చెత్త సంపద. చెత్త సంపద కేంద్రాలున్న అంతే సంగతి సద్వినియోగం చేసుకోవడం లేదు. సంపద కేంద్రాలున్న పంచాయితీల్లోనూ నిర్వహణ అసలు లేదు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి ఈ చెత్త సేకరణ సృష్టి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పాతపట్నం మేజర్ పంచాయతీ వేలంపాటలు పూర్తి



పాతపట్నం, మార్చి 26 ప్రభాతవార్త: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని పలు విభాగాలకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐవి రమణ, డిప్యూటీ ఎంపీడీఓ వాన రవీంద్ర ప్రసాద్, ఈఓ వి.రామచంద్రరావు పర్యవేక్షణలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగింది. ఈ వేలంలో పాతపట్నంకు చెందిన మళ్లా ధనుంజయరావు మూడు ప్రధాన విభాగాలను దక్కించుకున్నారు. డైలీ మార్కెట్ కు ప్రభుత్వ ధర రూ. 1,76,400 ఉండగా, వేలంలో ఇది రూ. 3,06,000 కు ఖరారైంది. బస్, కార్ట్ స్టాండ్ రూ.1,76,400 ప్రభుత్వ ధరకు గాను, రూ.2,21,000 పలికింది. కమేలాకు ప్రభుత్వ ధర రూ.29,400 ఉండగా, రూ.59,000కు వేలం ముగిసింది. మొత్తం మూడు విభాగాలకు కలిపి ప్రభుత్వం నిర్ణయించిన ప్రాథమిక ధర రూ.3,82,200 కాగా, బహిరంగ వేలం ద్వారా రూ.5,86,000 ఆదాయం సమకూరింది. దీని ద్వారా పంచాయతీకి గతేడాది కంటే రూ.2,03,800 అదనపు ఆదాయం లభించిందని అధికారులు వెల్లడించారు. వేలం పాటల యొక్క మొత్తం నగదును గుత్తేదారుడు వెంటనే చెల్లించడం పట్ల అధికారులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

27 -3 pg 9.qxd:27 -3 pg 9.qxd 1/1/02 6:29 AM Page 1



## సద్గుణ సంపన్నుడు 'శ్రీరాముడు'



సకల గుణాభిరాముడు
సద్గుణ సంపన్నుడు
సత్యధర్మ పరాయణుడు
పితృ వాక్య పరిపాలకుడు
నేటి తరానికి ఆదర్శనీయుడు
శ్రీ రామచంద్రుడు !
ఆయన జన్మదినం
లోకానికి పర్వదినం
సీతారాముల కళ్యాణం
కమనీయం , రమణీయం
సర్వ జనులకు ఆనందదాయకం !
శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో
మనం భాగస్వా ములవుదాం
సకల శుభాలను పొందదాం !

- కాయల నాగేంద్ర,

## నవమి రుచులు



### పానకం

**కావలసిన పదార్థాలు :** .. బెల్లం-3 కప్పులు, మిరియాల పొడి-3 టీ స్పూన్లు ఉప్పు-చిటికెడు, శొంఠిపొడి-టీ స్పూన్, నిమ్మరసం- మూడు టీ స్పూన్లు, నీరు : 9 కప్పులు.

**తయారీ విధానం :** ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని, నీళ్లలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక పలుచని క్లాత్‌లో వడ కట్టాలి. ఇందులో మిరియాల పొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకుల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.



### వడ పప్పు

**కావలసిన పదార్థాలు :** పెసరపప్పు- కప్పు కీరా- ఒక ముక్క, పచ్చిమర్చి-1 (తరగాలి), కొత్తిమీర తరుగు -టీ స్పూన్, కొబ్బరి తురుము- టేబుల్ స్పూన్ ఉప్పు-తగినంత.

**తయారీ విధానం :** పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి కొత్తిమీర, కొబ్బరి, ఉప్పు వేసి కలిపితే వడపప్పు రెడి అయినట్లే ఈ ప్రసాదాలను స్వామి వారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.



### మామిడికాయ పులిహోర ..

**కావలసినవి :** బియ్యం-రెండు కప్పులు, పచ్చిమామిడికాయ-ఒకటి, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు- ఒక టీస్పూన్, ఇంగువ- చిటికెడు, ఎండుమిర్చి-ఒకటి, మిన పప్పు-ఒక టీస్పూన్, శనగ పప్పు-ఒక టేబుల్‌స్పూన్, పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-చిటికెడు, కరివేపాకు- రెండు రెమ్మలు, వేరుశనగలు- ఒక టేబుల్‌స్పూన్. **తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అన్న వండుకోవాలి. తరువాత ఒక వెడల్పాటి ప్లేట్‌లోకి తీసుకుని చల్లార బెట్టుకోవాలి. ఒక బౌల్‌లో మామిడికాయ తురుము తీసుకుని కొద్దిగా పసుపు, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నూనె పోసి వేడి అయ్యాక ఆవాలు. ఎండు మిర్చి వేయాలి. తరువాత ఇంగువ, మినపప్పు, శనగపప్పు, వేరుశనగలు, పచ్చిమర్చి, కరివేపాకు వేసి వేయించాలి. ఈ పోపు అన్నంలో కలుపుకోవలి. తరువాత మామిడికాయ తురుము వేసి కలియబెట్టుకోవాలి. రుచికి తగిన ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి. ◻

## శ్రీ సీతారాముల కళ్యాణం

**మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు పెట్టింది పేరు. మనం చేసుకునే ప్రతి పండుగ ఎంతో విశిష్టతను, వైవిధ్యాన్ని సంతరించుకొని అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. మనం ఈ పండుగల్ని వందలు వేల ఏళ్ల తరబడిగా జరుపుకుంటున్నా కూడా ఈ రోజుకి ఏదో ఒక కొత్తదనాన్ని సంతరించుకుంటున్నాయి. కొన్ని పండగలయితే ఊరు వాడ ఏకమై ఒకటిగా కలిసి మెలిసి చేసుకుంటారు. అటువంటి గొప్ప పండుగలో 'శ్రీరామనవమి' అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.**

శ్రీరామనవమిని రాములు వారి పుట్టినరోజుగా, కళ్యాణం జరిగిన రోజుగా, అలాగే పట్టాభిషేకం జరిగిన రోజుగా ఈ రోజు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అయోధ్య రాజైన దశరథుడు, రాణి కౌసల్యలు జరిపిన పుత్రకామేష్టి యజ్ఞ ఫలితంగా శ్రీరాముడు జన్మించాడు. 'వేదవేద్య పరేపుంసి దశరదరాత్మజే!/ వేదఃప్రాచేత ప్రాదా సీత్ సాక్షాత్ రామాయణాత్మనాః!/ వేదములచే తెలుపబడినవాడు ఉత్తమ పురుషుడు అయినటువంటి దశావతారంలో ఏడవ అవతారమైన సాక్షాత్ శ్రీ మహా విష్ణువే వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి గురువారంనాడు పునర్వసు నక్షత్ర కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ మూహూర్తంలో త్రేతా యుగంలో విళంబి నామ సంవత్సరంలో ఈ పుణ్య పుడమిలో జన్మించాడు. వేదం వాల్మీకి నోట రామాయణంగా వెలుబడింది. రామాయణము అంటే సాక్షాత్తు పై శ్లోకం యొక్క అర్థం. ఈ నవమి రోజే శ్రీరామనవమిగా, శ్రీరామ అవతార పుణ్య దినంగా జరుపుకుంటారు. ఇప్పుడు 28వ మహాయుగంలో కలియుగం జరుగుతుంది. అంటే ఇప్పటికి సుమారుగా ఒక కోటి 81 లక్షల 47 వేల సంవత్సరాలకు పూర్వం శ్రీరామ అవతారం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ శ్రీరామనవమి రాముడు పుట్టినరోజు అయితే ఆ రోజునే సీతారాముల కళ్యాణం ఎందుకు చేస్తారు అంటే వాల్మీకి రామాయణంలో చైత్ర శుక్ల నవమినాడు రాముడు జన్మించాడు అని చెప్పారే తప్ప ఆ రోజు కళ్యాణం జరిగిందని చెప్పలేదు. ఉత్తర పాల్గుణి నక్షత్రంలో కళ్యాణం జరిగినట్లు వాల్మీకి పేర్కొన్నారు. అయితే శ్రీరాముని పుట్టిన రోజున సీతారాముల కళ్యాణం చేయడానికి ఒక కారణం ఉంది. సీతాదేవి సాక్షాత్తు లక్ష్మీదేవి అవతారం. నారాయణుడితోనే లక్ష్మి అని ఆయనతో పాటే సీతాదేవిగా ఈ భూమి యందు జన్మించి రఘుకుల నందనుడిని పెళ్లి చేసుకుంది. మొదట ఎన్ని కష్టాలు వచ్చినా పతి భక్తే పరమావధిగా ఆయన వెంట అడవులకు నడిచింది. రావణుడి చెరలో కూడా మలినం అంటని జ్వాలాగ్నిలా వెలిగి అపర పతివ్రతగా కీర్తి గడిచింది. తన స్వామి పేరు కోసం నిండు గర్భిణీ అయి కూడా మళ్లీ అరణ్యవాసం చేసిన మహాసాధ్వి ఈ సీతమ్మ తల్లి. అందుకే ఈ లోకంలో రాముని మించిన రాజు లేదు, సీతమ్మను మించిన మహాసాధ్వి లేదు. నేటికీ ఆ దశరథ తనయుని సీతారామునిగా, జానకి రామునిగా వారిరువురిని కలిపి పిలుస్తారు. అందుకే ఈ రోజు రాముల వారి పుట్టినరోజు అయినాకూడా సీతరాముని కలిపే పూజిస్తాము. అందువల్లనే వారికి కళ్యాణ వైభవం అంగరంగ వైభవంగా తరాలు మారిన యుగాలు మారిన నేటికీ చేస్తున్నారు. మంచి మానవత్వం అన్నింటినీ కలగలిపి ఎంతో ఆత్మవిశ్వాసంతో కూడి మానవుడు ఎలా ఉండాలి.



ఉత్తమోత్తమమైన మహా పురుషుడు. ఈ రోజు రాముడి పుట్టినరోజు అయినా మనం సీతారామ కళ్యాణం చేసి లోకకళ్యాణం జరగాలని చెప్పి ఆకాంక్షిస్తుంటాం. ఈ కళ్యాణాన్ని గుళ్ళల్లోనూ, ఇళ్లల్లోనే కాకుండా, వీధుల్లోనూ, నాలుగు రోడ్ల కూడళ్ల లోనూ అన్ని చోట్ల సీతారామ కళ్యాణం చేస్తారు. దీనిని శ్రీరామ నవమి పందిళ్లు అని కూడా అంటారు. ఈ రోజు అందరూ వేకువ జామునే నిద్రలేచి ఇళ్ళు, వాకిళ్ల శుభ్రం చేసుకుని ఆపై తలస్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు.



బంధాలను ఎలా గౌరవించాలి. ఎలా కాపాడుకోవాలి అని ఆచరించి చూపించిన మహనీయుడు. ఇంకా 'సుఖ దుఃఖే సమీకృత్వ లాభా లాభే జయా, జయా' అని సూక్తిని ఆచారణాత్మకంగా నిరూపించిన లోకోత్తర పురుషుడు. దుష్ట శిక్షణ-శిష్ట రక్షణ చెయ్యడానికే కాకుండా తన జీవితాన్ని భావితరాలకు ఆదర్శప్రాయంగా చూపిన యుగపురుషుడు ఈ రఘురాముడు. అయోధ్య రాజ్యానికి రాజుగా పట్టాభిషేకానికి సిద్ధమైన సమయంలో ఎంత సంతోషంగా ఉన్నాడో అదే ముహూర్తంలో అరణ్యానికి వెళ్లాల్సి వచ్చినా అంతే సంతోషంగా ఉన్నాడు ఈ కోదండ రాముడు. తన ధర్మపత్నిని ఎత్తుకెళ్లిన దశకంఠుడైన రావణుడితో ధర్మబద్ధమైన యుద్ధం చేసి తన సతిని తిరిగి తెచ్చుకొని లోక కళ్యాణం చేసిన

సీతారాముల పటాలు లేదా విగ్రహాలని శుభ్రం చేసుకుని పసుపు, కుంకుమ, చందనంతో అలంకరిస్తారు. రాములవారికి జాజిపూలంటే ఎంతో ప్రీతకరం. జాజిపూలతో, మాలతో అలంకరణ చేయాలి. రాములు వారితోపాటూ ఆంజనేయ స్వామి వారి పటాన్ని కూడా అలం కరించి తమలపాకుకి గంధం రాసి పటం దగ్గర పెడితే చాలా మంచిది. ఆపై పిండివంటలు చేస్తారు. ముఖ్యంగా వడపప్పు (పెసరపప్పు), పానకం, చలివిడి చేస్తారు. మన పండుగలు అన్నింటికి కాలాన్ని బట్టి నైవేద్యాలు ఉంటాయి. ఈ నైవేద్యాలన్ని ఆరోగ్యానికి చాలా మంచిది. నైవేద్యాలు తయారు చేసుకున్నాక దీపారాధన చేయాలి. ముందుగా పసుపు వినాయకునికి పూజ చెయ్యాలి. పసుపు గణపతికి చిన్న పుష్పం, అక్షింతలతో పూజ చేసి చిన్న బెల్లం ముక్క నివేదించాలి. ఆపై శ్రీరామ అష్టోత్తరాన్ని, రామరక్షా స్తోత్రాన్ని, శ్రీరామ అష్టకాన్ని చదువు కోవాలి. అలాగే శ్రీరామునికి సంబంధించిన కళ్యాణ కథని కూడా చదువు కోవాలి. ఇలా కథ చదువుతూ అక్షింతల్ని వేస్తూ పూజ చెయ్యాలి. ఆపై దేవుడి దగ్గర వేసిన అక్షింతల్ని తలపై వేసుకోవాలి. ఆ తర్వాత నైవేద్యాలు సమర్పిం చాలి. పిల్లలతో 'శ్రీరామ రామ రామేతి/రమే రామే మనోరమే/ సహస్ర నామ తత్తుల్యం/ రామ నామ వరాననే/ అనే మంత్రాన్ని చదివించాలి. చలువ పందిళ్ళలో జరిగే కళ్యాణాన్ని తిలకిస్తే సకల శుభాలు కలుగుతాయి.

- లక్ష్మీ

## వంట-ఫన్‌టా

అరె పాయసంలో కాస్త ఎక్కువైంది. అంతేకదా! దానికే అన్ని మాటలు అనేస్తారా? ఏంటో ఈ ఇంట్లో వాళ్లు. మొన్న కూడా అలాగే, జ్యూస్లో జాపత్రి వేశానని ఒక్కటే గోల. ఏదైతే ఏం, గుటక వేస్తే అదే లోపలికి పోతుందంటే వినరు. అయినా వంట ఎప్పు డూ ఒకేలా ఎందుకు చేయాలి? ఇప్పుడూ... చారులో కరివేపాకు లేదను కోండి, పెరట్లో ఉన్న వేపాకు రెబ్బలు రెండు దూసి వేసేయడమే. కూరలో కారం ఎక్కువైందను కోండి, దానికి పోటీ పడేలా ఉప్పు కూడా తట్టెడు తగి లిస్తే సరి పోతుంది కదా, దానికి ఎందుకు బెం? అయినా వంట చేయడం కూడా ఒక కళ అంటారు కదా.. అందుకే మొన్న పక్కింటి శశికళను కలిశా. తనేమో.. బెండకాయ ఫ్రైలో బంగాళదుంప కుర్మా కలిపి బెంబా ఫ్రై అనే ఓ కొత్త వంట కాన్ని కొలంబస్ అంత గొప్పగా కనిపెట్టింది. ఆ అపు రూప సృష్టికి ఆశ్చర్యపోయి ఆమెనే ఆదర్శంగా తీసుకుని పక్కనున్న ఆదర్శ్ నగర్ కాలనీలో ఆరుకిలోల ఆలు అర్జెంటుగా కొని తెచ్చేశా తెలుసా! ఇలాంటి మేటి ప్రయోగాలు ప్రతి కిచెన్‌లోనూ జరిగినప్పుడే కదా భవిష్యత్తు తరాలకు బంగాళా బౌబౌ వంటి అద్భుతమైన రెసిపీలు దొరికితే అందరూ నమ్మరే. ◻

## ఎంత సహజమైనా జాగ్రత్త !



ఖరీదైన బ్యూటీ చికిత్సల వెంట పరు గెత్తలేం అనుకున్నవాళ్లు చూసేది వంటగది వైపే! అక్కడ వాడే ఎన్నో పదార్థాలు మన సౌందర్యాన్ని పెంచే స్తాయి మరి. వంటింటి చిట్కాలు వాడటం మేలే కానీ... సరిగానే వాడుతున్నారా? కొన్ని మేలు చేయకపోగా హానికరం కావొచ్చు మరి.

నిమ్మ: విటమిన్ సి చర్మానికి మేలు చేస్తుందని చాలామంది నిమ్మని ముఖానికి రాస్తుంటారు. కానీ నిమ్మచెక్కను ముఖానికి రుద్దడం, నేరుగా నిమ్మరసాన్ని రాయడం మంచిది కాదు. చర్మం పొడిబారి... దద్దుర్లు, దురదలకు కారణమవుతుంది. కొన్ని చుక్కలు అది కూడా దేనిలోనైనా కలిపి రాసుకుంటేనే ప్రయోజనం.

- దాల్చిన చెక్క. దీన్ని ఎక్కువగా మొటిమలు ఉన్నవాళ్లు రాస్తుంటారు. ఇదీ దద్దుర్లు, రంగు మారిపోవడం కొన్నిసార్లు చర్మం మీద మంటకీ కారణమవుతుంది. ఈ నూనె కూడా కొందరిలో ఇరిటేషన్కి. కాబట్టి, గమనించాల్సిందే.
- చక్కెర. స్క్రాబింగ్లో దీన్ని నిమ్మకాయ లేదా టొమాటో మీద వేసి, కాఫీలో కలిపి రాస్తుంటారు. మృతకణాలు పోగొట్టడానికి మేలు చేస్తుందన్న మాట వాస్తవమే కానీ... గాయాలకు గాయం. చర్మం ఎంత సున్నితంగా ఉంటుందో తెలుసా! పంచదార గుళికల ఉపరితం కాస్త పదునుగా ఉంటుంది. ఇవి చర్మ కణజాలానికి గాయం చేస్తాయి. యాక్నే, మొటిమలు ఉంటే సమస్య మరింత జటిలం చేస్తుంది. కాబట్టి, కరిగే దాకా ఆగడం మేలు. లేదంటే ప్రత్యామ్నాయాలనైనా ఎచుకోవాలి.
- యాపిల్ సిడార్ వినెగర్ : దీనిలో ఆమ్ల గుణాలెక్కువ. ఇదీ చర్మంపై కాలిన గాయాలకు కారణమవగలదు. కాబట్టి, నేరుగా వాడొద్దు. నీటిలో గానీ వేరే ఇతర వాటిలోగానీ కలిపి రాయాలి. సున్నిత చర్మతత్వం ఉన్నవాళ్లు వీలైనంత దూరంగా ఉంటే మంచిది. ◻

## అపార్థాలకు తావివ్వకూడదంటే..



ఒకటిగా అడుగేసినప్పుడే ఆ దాంపత్యం కలకాలం నిలుస్తుంది. అందుకు ఇద్దరూ ఒకరి మాటను ఒకరు విని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా తమ భాగ స్వామి మాట్లాడేటప్పుడు ఎప్పుడూ, ఎదో ఒక ఫిర్యాదు చేస్తూనే ఉంటుంది అంటూ తీసిపడేసినా, వినీవినట్లు ఉన్నా ఆపోహలు తప్పవు. అపా ర్థాలకు తావివ్వకూడదంటే ఇలా చేసి చూడండి. మీ భాగస్వామి వ్యక్తి గత, వృత్తి కుటుంబ విషయమై ఏదైనా మీకు ఫిర్యాదు చేసినప్పుడు దాన్ని తారీ ఖుతో సహా వారిముందే డైరీలో రాసుకోండి. దీనివల్ల మూడు ఉపయోగలు ఉన్నాయి. సమస్యపై మీరు స్పందించడం లేదనో, పట్టించుకోవడం లేదనో భావన వారిలో పోతుంది. తప్పు మీలో ఉంటే దాన్ని సరిచేసుకుని మళ్లీ పున రావృతం కాకుండా జాగ్రత్తపడచ్చు. వ. మీరు సమస్య వింటున్నారు, దాన్ని సరిచేసుకునేందుకు ప్రయత్నిస్తారని వాళ్లకు తెలుస్తుంది. దాంతో గంభీ రంగా ప్రారంభమైన వారి సంభాషణ చల్లబడుతుంది. వాదోపవాదాలు లేకుండా పరిస్థితి గట్టెక్కుతుంది. తీరిక సమయాల్లో ఆ డైరీని తిరగవేయమని చెప్పండి. ◻

## 'కార్మేని సెల్వం' ట్రైలర్ లాంచ్



చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవు తున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష 'కార్మేని సెల్వం' సినిమా చూసి ఈఎమ్ఐలను తగ్గించు కోవాలను కుంటారు ( ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విలక్షణ నటుడు సముద్రఖని. మధ్య తరగతి కుటుంబ కథే 'కార్మేని సెల్వం'మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ కు కనెక్ట్ అయ్యే చిత్రం 'కార్మేని సెల్వం' పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా రామ్ చక్రి దర్శ కత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ద్విభాషా చిత్రం"కార్మేని సెల్వం్". విలక్షణ నటులు సముద్రఖని ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. లక్షీ ్మ ప్రియా, అభినయ కీలక పాత్రలు పోషిం చారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సముద్రఖనితో వర్క్ చేసిన తెలుగు డైరెక్టర్స్ "విమానం్ ఫేమ్ శివ ప్రసాద్, రామం రాఘవం ఫేమ్ ధనరాజ్, "సేవ్ ద టైగర్స్ ఫేమ్ తేజ కాకుమాను అతిథులుగా హాజరయ్యారు. విమానం దర్శకుడు శివ ప్రసాద్ మాట్లాడుతూ.. "మిడిల్ క్లాస్ ఫాదర్ క్యారెక్టర్ అనగానే మొదట గుర్తొచ్చేది సముద్రఖని గారి పేరే. ఈ కథ చూస్తుంటే డబ్బు చుట్టూ తిరుగుతుందనిపిస్తోంది. ప్రతి మధ్యతరగతి కుటుంబానికి కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రం ఉంటుంద్ధి అని అన్నారు. తేజ కాకుమాను మాట్లాడుతూ ."భూమి సూర్యుని చుట్టూ తిరగడం ఎప్పుడో ఆగిపోయింది. ఇప్పుడు అంతా డబ్బు చుట్టూనే తిరుగుతుంది. మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ అందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది అని అన్నారు.

## తెర

## బాలకృష్ణకు 'లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు'



ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఢిల్లీ 2026 లో శ్రీ నందమూరి బాలకృష్ణ గార్కి "లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు" ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఢిల్లీ 2026 లో శ్రీ నందమూరి బాలకృష్ణ గార్కి "లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు" (జీవన సాఫల్య పురస్కారం) లభించడం, ఆ పురస్కారాన్ని ఢిల్లీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీమతి గుప్తా రేఖ గారి చేతుల మీదుగా వారు అందుకోవడం మాకు ఎంతో సంతో షాన్ని కలిగిం చింది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో శ్రీ నందమూరి బాలకృష్ణ గారి ప్రస్థానంలో ఇది మరొక మైలురాయి మాత్రమే కాదు, తెలుగు సినీ పరిశ్రమకే ఇది గర్వకారణం. ఈ సంద ర్భంగా, శ్రీ నందమూరి బాలకృష్ణ గార్కి మా హృదయ పూర్వక అభినందనలు తెలియ జేస్తు న్నాము. భవి ష్యత్తులో శ్రీ నందమూరి బాలకృష్ణ గారు మరిన్ని అవార్డులు అందుకో వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాము.

## 'పెద్ది' ర్యాంపేజ్ 'గేమ్' గ్లింప్స్ రిలీజ్



రామ్ చరణ్ గారు క్షేమంగా ఉన్నారు రేపటి నుంచి షూటింగ్‌లో పాల్గొంటారు పెద్ది టీం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది. బుచ్చి బాబు సనా దర్శకత్వం లో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. పెద్ది ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం క్రియేట్ చేస్తోంది. పెద్ది ఫస్ట్ షాట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఎఆర్ రెహమాన్ అందించిన సౌండ్‌ట్రాక్స్ మెగా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. చికిరి చికిరి, రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. 'పెద్ది' గేమ్ గ్లింప్స్ మార్చి 27 ఉదయం 11 గంటల 7 నిమిషాలకు రిలీజ్ కానుంది. ఈ గ్లింప్స్ మాస్ ర్యాంపేజ్ గా ఉండబోతుంది. అలాగే "పెద్ది సినిమా సెట్స్‌లో రామ్‌చరణ్ గాయపడ్డారన్న వార్తలపై టీమ్ స్పందించింది. పెద్ది సినిమా సెట్స్‌లో నిన్న జరిగిన చిన్న ఘటన గురించి వచ్చిన వార్తలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాం. రామ్ చరణ్ గారు పూర్తిగా క్షేమంగా ఉన్నారు. షూటింగ్ సమయంలో ఎడమ కంటికి చిన్న గాయం కావడంతో ఒక చిన్న ప్రొసీజర్ చేశారు. ఆయన రేపటినుంచి తిరిగి షూటింగ్‌లో పాల్గొంటారు. షూటింగ్ షెడ్యూల్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అన్నీ కంట్రోల్ వున్నాయి ఉన్నాయి. సినిమా పనులు సజావుగా కొనసాగుతున్నాయి.

## 'సుయోధన' వరల్డ్ వైడ్‌గా విడుదల



నెక్స్ట్ ఏం జరుగుతుంది అనే ఆసక్తి కలిగించే చిత్రం సుయోధన..సాయి కుమార్.. ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్ గా డైలాగ్ కింగ్ సాయికుమార్, సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలకపాత్రల్లో నటించిన చిత్రం "సుయోధన". వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని బోసుబాబు నిడుమోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతోంది. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి మాట్లాడుతూ నేను ఈ సినిమాలోకి రావడానికి కారణం ఎడిటర్ ఛోటా కె ప్రసాద్. ఆయన ఈ సినిమాకు ఎడిటింగ్ తో పాటు అనేక విషయాల్లో సపోర్ట్ చేస్తూ అండగా నిలిచారుమ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్ మాట్లాడుతూ "సుయోధన" సినిమా ఒక సౌండింగ్ నేపథ్యంగా ఉంటుంది అని తెలియగానే మ్యూజిక్ డైరెక్టర్ గా హ్యాపీగా ఫీలయ్యాను. అన్నారు. నిర్మాత బోసుబాబు నిడుమోలు మాట్లాడుతూ మా సినిమాకు మా టెక్నీషియన్స్ ప్రధాన బలంగా నిలిచారు. హీరోయిన్ ద్రిషిక చందర్ మాట్లాడుతూ ఈ చిత్రంలో సుమిత అనే క్యారెక్టర్ లో నటిస్తున్నాను. డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ సుయోధనుడి పాత్రలో నటించాలంటే అప్పట్లో ఎస్వీ రంగారావు గారు ఉండేవారు. సాయి కుమార్ గారు ఆయనను గుర్తుకు తెచ్చేలా ఈ చిత్రంలో ఆ పాత్ర పోషించారు. యాక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ నేను 1972లో ధుర్యోధనుడి పాత్రను నాటికలో అభినయించాను. అప్పటికి నా వయసు 11 ఏళ్లు. ఇప్పుడు ఈ చిత్రంలో సుయోధనుడిగా నటిస్తుంటే ఆ రోజులు గుర్తుకువచ్చాయి.

## 'నాగబంధం' జూలై 3న గ్రాండ్ రిలీజ్



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియన్ మైథలాజికల్ ఎపిక్ చిత్రం 'నాగబంధం'. నిక్ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ బ్యానర్లపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూలై 3న విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. వర్షాకాలం ప్రారంభంలోనే విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించుకుంది. ఈ మేరకు విడుదల తేదీ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రెండు రకాల గెటప్స్‌లో హీరో కనిపిస్తున్నారు. పై భాగంలో శివుడిగా హీరోగా పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తు న్నారు. ఇక కింది భాగంలో మోడ్రన్ లుక్‌లో చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ ఆడియెన్స్‌లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తోంది. శివుడిగా విరాట్ లుక్‌కి ఇప్పటికే అదిరిపోయే రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ పోస్టర్ అయితే నెక్స్ట్ లెవెల్లో ఉంది. ఈ చిత్రం ఇప్పటికే ఆడియెన్స్‌లో భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. ఫస్ట్ గ్లింప్స్, భక్తి గీతం నమోరే ఇప్పటికీ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతూనే ఉంది.

## 'బర్బరీకుడు' చిత్ర పూజా కార్యక్రమం



పీపీ మూవీ మేకర్స్, రేణుక ఎల్లమ్మ క్రియేషన్స్ బ్యానర్‌లపై టి. మల్లేశ్వ రుడు, అంతటి నరేష్ కుమార్, అంతటి రాజేష్ కుమార్ నిర్మాతలుగా శివర్శూన్సీ రేగాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం బర్బరీకుడు. అత్యంత ప్రతిష్టాత్మ కంగా తెరకెక్కుతున్న బర్బరీకుడు చిత్రం ఇటీవల ఘనంగా పూజా కార్యక్రమం జరుపుకుంది. మహా భారత కురుక్షేత్ర యుద్ధంలోని ఒక యోధుడి కథతో ఈ చిత్రం తెరక్కబోతున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి తండ్రి శివ శక్తి దత్త శిష్యుడిగా తెలుగు సినిమా పరిశ్రమలో ఎన్నో సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా, అలాగే పాటల రచయితగా పనిచేసిన శివర్శూన్సి రేగాల ఈ చిత్రంతో దర్శకుడుగా అరంగేట్రం చేస్తున్నారు. సినిమా అంటే అభిమానం, ప్రేమ ఉంటే తప్ప ఇలాంటి కథలను నిర్మించరు. ఈ విషయంలో చిత్ర నిర్మాతలు టి. మల్లేశ్వవరుడు, అంతటి నరేష్ కుమార్, అంతటి రాజేష్ కుమార్ లు ఆదిలోనే విజయం సాధించారు. తాము రూపొందిస్తున్న బర్బరీకుడు చిత్రం కచ్చితంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. చాలామందికి బర్బరీకుడు చరిత్ర గురించి తక్కువగా తెలుసని.. ఈ చిత్రంతో ఆయన ఎంతటి గొప్పయోధుడో అందరికీ తెలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు ఫైట్స్ కొరియోగ్రఫీ చేసిన రామ్ లక్ష్మణ్‌ల శిష్యుడు, స్టంట్ మాస్టర్ బద్రి మాస్టర్ అల్లుడు అయినా కృష్ణ భారత ఈ చిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయం అవుతున్నారు.

27-3Pg8exHMNWJQE.qxd:27-3Pg8exHMNWJQE.qxd 1/1/02 7:59 AM Page 1



# వైభవంగా కొనసాగుతున్న పుష్పార్చనలు



పుష్పార్చనలందుకుంటున్న దుర్గమ్మవారు

ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాతవార్త: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎనిమిదవ రోజు పుష్పార్చన అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిపారు. లోకపావని దుర్గామాతను ఆ సంపంగి, చామంతి ఇతర సుగంధభరిత పుష్పాలతో వేద మంత్రోచ్చారణలతో జరిగిన ఈ పూజలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వి.కె. సీనా నాయక్, అలాగే ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. మైలవరంకు చెందిన మల్లెపూల మార్కెట్ రైతాంగ కమిటీ సమన్వయకర్త ఇంద్రకీలాద్రి రిటైర్డ్ డ్రైవర్ రాఘవయ్య ఆధ్వర్యంలో దుర్గమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష మల్లెపూలను (లక్ష పువ్వులు) భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

**17ఏళ్లుగా పుష్పార్చనకు పూల విరాళం:** జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి పట్ల అచంచలమైన భక్తితో, గత 17 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి ఏటా పుష్పార్చన నిమిత్తం పూలను విరాళంగా అందజేస్తున్న విజయవాడకు చెందిన న్యాయవాది వేంకటేశ్వరరావుకి ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా లభించాలని చైర్మన్, ఇఓ, ఆలయాధికారులు ఆకాంక్షించారు.

**నిత్యాన్నదానమునకు విరాళం:** నిత్యాన్నదాన పథకానికి కోనసీమ జిల్లా వాడపల్లికి చెందిన కొప్పుల దుర్గా రూ.1,01,116 విరాళంగా అధికారులకు అందించారు.

**ఇద్దరు అర్చకుల సస్పెన్షన్:** దుర్గమ్మవారి ఆలయంలో ఇద్దరు అర్చకులు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వున్నందుకు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దేవస్థానం విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అర్చకులను విధులు నుండి సస్పెండ్ చేసినట్లు ఆలయ ఇఓ శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం రాత్రి శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం 3వ షిఫ్ట్‌లో ఉండవలసిన ఉప ప్రధాన అర్చకులు పి. శ్రీనివాసశర్మ, పరిచారక కె.నాగరాజు కూడా విధుల్లో లేనట్లు ఆ సమయంలో మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇఓ గుర్తించి ఇరువురిని విధులు నుండి తాత్కాలికంగా తొలగించినట్లు తెలిపారు. వారికి కేటాయించిన విధుల్లో సిబ్బంది కచ్చితంగా ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఈవో పేర్కొన్నారు.

**క్షేత్ర పాలక హనుమకు ప్రత్యేక పూజలు:** ఇంద్రకీలాద్రి పై వసంత నవరాత్రుల్లో భాగంగా చైత్ర శుద్ధ అష్టమిని పురస్కరించుకొని గురువారం ఉదయం 6 గంటలకు శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయం ముందు రావి చెట్టు వద్ద గల ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం మరియు నాగవల్లీ దళార్చన వైభవంగా జరిగింది. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ఇఓ వీకే శీనానాయక్ వైదిక క్రతువులో పాల్గొన్నారు. ఘాట్ రోడ్ ఆంజనేయస్వామి వారికి, అమ్మవారి పాత మెట్లు వద్ద కొలువైయున్న ఆంజనేయస్వామి వారికి



దుర్గమ్మవారి పూజలకు పుష్పాలను తీసుకెళుతున్న ఇఓ, చైర్మన్ తదితరులు

ప్రత్యేక పూజలు జరిగాయి. దుర్గమ్మవారిని మంత్రి అచ్చెన్నాయుడు గురువారం దర్శించుకున్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

**దుర్గమ్మ ఆలయ మాస్టర్ ప్లాన్‌కు అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ సూచనలు:** ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మికత, ఆహ్లాదం మరియు అభివృద్ధిల అద్భుత మేలుకలయికగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం మేరకు అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మి ్రపార్థసారధి భాస్కర్ ఆదేశాలతో ఒక ప్రత్యేక నిపుణుల బృందం గురువారం ఉదయం ఇంద్రకీలాద్రిని సందర్శించింది. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ కన్హా శాంతివనం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నిపుణులు డా రమాకాంత, శరవణన్, శరత్ లతో పాటు అమరావతి అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్ ఈ బృందంలో ఉన్నారు. ఆలయ ఇఓ శీనా నాయక్‌తో కలిసి నిపుణుల బృందం కింది ప్రాంతాల్లో పచ్చదనం పెంపుదలకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసింది. శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాలు. కనకదుర్గ నగర్ నుండి మహా మండపం వరకు ఉన్న మార్గం. ఘాట్ రోడ్ రిటైనింగ్ వాల్ నుండి ప్రధాన ఆలయం వరకు. ఘాట్ రోడ్ దిగువ ప్రాంతం మరియు మోనస్వామి ఆలయం వెనుక భాగం పరిశీలన చేశారు. ఇఓ దేవస్థానం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను బృందానికి వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా నిపుణుల బృందం తమ సూచనలను అందజేయనుంది.



# రైతన్నల సంక్షేమమే లక్ష్యం

**● మరింత అంకితభావంతో పనిచేస్తా: మంత్రి అచ్చెన్నాయుడు**

**● సచివాలయంలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు**

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రి లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# తెలుగు ప్రజల ప్రతిబింబం పొట్టి శ్రీరాములు

**- సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ**

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ప్రతిబింబంగా నిలుస్తారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ అన్నారు. ఆయన త్యాగం మరువలేనిదని, తెలుగు జాతి ఉన్నంతకాలం పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా ఉంటారని ఆయన అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావుతో కలిసి నారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే కేవలం విగ్రహ నిర్మాణానికి పరిమితం కాకుండా దాతల సహకారంతో విగ్రహ నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రత్యక్షంగా తీసుకోవాలని నారాయణ సూచించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సిపిఐ నారాయణ

దుండి రాకేష్, సిపిఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు పచ్చల సాంబశివరావు, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరావు, మంగళగిరి మండల సిపిఐ కార్యదర్శి జాలాది జాన్బాబు, తాడేపల్లి మండల కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఎఐటియుసి నాయకులు బెజవాడ యాకోబు, సిపిఐ నాయకులు గుంటుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు మాజీ కార్పొరేటర్ బాబు, ఇంజనీర్ విష్ణు, పల్లం సత్యనారాయణ, వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు 2005మంది ఎంపిక

విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త : పవిత్ర హజ్ యాత్రకు రాష్ట్రం నుండి 2005మంది వెళ్ళనున్నట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి చిత్తూరి శ్రీధర్ తెలిపారు. విజయవాడ గురునానక్ కాలనీలోని ఫ్రైడ్ మాధవ్ హోటల్‌లో గురువారం హజ్‌యాత్ర సన్నద్ధతపై (కన్వర్జెన్స్) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈఏడాది రాష్ట్రం నుండి 2005మంది హజ్‌యాత్రకు వెళుతుండగా, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 335మంది, హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1134 మంది, బెంగుళూరు-515, చెన్నై-14, ముంబై-05, డిల్లీ నుండి ఇద్దరు వెళుతున్నట్లు చెప్పారు. ఈఏడాది హజ్‌యాత్రకు 335మంది యాత్రికులు ఎంపిక కాగా ఎంపికయిన వారిలో 169మంది పురుషులు, 166మంది మహిళలు ఉన్నట్లు వివరించారు. హజ్ యాత్రికులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు అందరూ సమిష్టిగా పనిచేసి యాత్రికులకు సుఖవంతమైన ప్రయాణానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో సమన్వయం కోసం రాష్ట్రహజ్ కమిటీ జిల్లా యంత్రాంగం, విమానాశ్రయ అధికారులు, పోలీస్, వైద్యవిభాగాలు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని



రాష్ట్రహజ్ కమిటీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమీషనర్ శ్రీధర్

సూచించారు. హజ్‌కమిటీ చైర్మన్ షేక్ హసన్‌బాషా మాట్లాడుతూ 18, 19 తేదీల్లో సౌదీ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలు తొలిసారి గన్నవరం నుండి హజ్ యాత్రికులతో బయలుదేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సిఇఓ గౌస్‌పీర్, అడిషనల్ డిసిపి ఎన్‌విఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిలో గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. మంత్రి డిఎస్‌బివి స్వామి సచివాలయంలో ఈ ఫలితాలు విడుదల చేశారు. ఐదో తరగతి, ఇంటర్‌తో పాటు 6, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్షకు 1,15,313 మంది విద్యార్థుల దరఖాస్తు చేసుకోగా 88.27శాతం ఉత్తీర్ణత సాధించారు. కూటమి పాలనలో గురుకులాలు విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా మారాయని మంత్రి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాల్లో విద్యా బోధన, సౌకర్యాలు కల్పించామని, గురుకులాల్లో విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని మంత్రి డిఎస్‌బివి స్వామి తెలిపారు.

## నేటి నుండి విజయవాడలో ఐజెయు ప్లీనరీ

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయూ) 11వ ప్లీనరీ సమావేశాలు శుక్రవారం నుండి మూడురోజుల పాటు విజయవాడలో జరుగనున్నాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఈసమావేశాల్లో రెండవరోజైన ఈనెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరుకానున్నట్లు ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు తెలిపారు. ఈసమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న ఐజెయు నాయకులు, సభ్యులు సుమారు 350మంది హాజరవుతారని చెప్పారు. మూడురోజులపాటు జరిగే ఈసమావేశాలను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఆన్‌లైన్ గేమింగ్ చట్టబద్ధత, నేర గుర్తింపుపై సిఐడి అధికారులకు కార్యశాల

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నేరపరిశోధన విభాగం తన అధికారుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరియు దర్యాప్తు సామర్థ్యాలను పెంపొందించేందుకు నిరంతరం శిక్షణా కార్యక్రమాలు, సదస్సులను నిర్వహిస్తోంది. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆన్‌లైన్ గేమింగ్ చట్టబద్ధత పై ఒక వర్క్‌షాప్‌ను మంగళగిరిలోని సిఐడి ప్రధాన కార్యాలయం, 1వ అంతస్తు, కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణను న్యాయవాది మరియు పబ్లిక్ పాలసీ నిపుణుడు అయిన రాజారాం సూర్యనారాయణన్ అందించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ల నుండి సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు సుమారు 50 మంది సిఐడి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎపి సిఐడి డైరెక్టర్ జనరల్ అయిన డాక్టర్ రవి శంకర్ అయ్యనార్ అధ్యక్షత వహించారు. బెట్టింగ్‌కు సంబంధించిన నేరాలు మరియు సైబర్ ఆధారిత నేరాలలో వేగంగా మారుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవ డానికి సామర్థ్య నిర్మాణ, నిరంతర శిక్షణ ఎంత ముఖ్యమో ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో క్రింద ఉదాహరించబడిన సీనియర్ ఐపీస్ అధికారులు ఆర్.గంగాధర్, పి.పరమేశ్వర్ రెడ్డి, (న్యాయ విభాగం ఎస్.శ్రీధర్, ఎస్.వి.శ్రీధర్‌రావు విభాగం) చక్రవర్తి, (మాదకద్రవ్యాల విభాగం) కె.ఈశ్వర్ రావు, డాక్టర్ కె.వి. శ్రీనివాసరావు పాల్గొని పలు అంశాలపై అధికారులకు మార్గదర్శనం చేశారు. రాజారం సూర్యనారాయణన్ ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌ను నియంత్రించే చట్టబద్ధమైన వ్యవస్థ, అమలు విధానాలు, సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనలు, క్రిప్టోకు సంబంధించిన అంశాలు, క్రిప్టో-బెట్టింగ్ లావాదేవీల మార్గాలు, ఆధునిక అమలుకు అవసరమైన సాంకేతిక పరికరాల వినియోగం వంటి పలు కీలక అంశాలను విస్తృతంగా వివరించారు. ఆయన ఉపన్యాసం భారతదేశంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను ఎదుర్కొనే విషయంలో అధికారుల అవగాహనను పెంపొందించడంతో పాటు విలువైన మార్గదర్శకత్వాన్ని అందించింది.

# అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం... చంద్రబాబు ఆడుతున్న డ్రామా



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసిపి తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న డ్రామా అని ఆయన అభివర్ణించారు. కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక శాశ్వత కామధేనువుగా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ.400 కోట్లు ఖర్చు చేయడం వెనుక పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు. రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసిపి హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# అంతర జిల్లాల దొంగ అరెస్ట్

**రూ.3.50 లక్షల నగదు, 304గ్రాముల వెండి రికవరీ**

విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 80కిపైగా దొంగతనాలకు పాల్పడిన అంతరజిల్లాల దొంగను విజయవాడ సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం విజయవాడ వన్‌టౌన్ తారాపేట చర్చి వద్ద సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ యం.కిషోర్‌బాబు ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈనేపథ్యంలో ఓవ్యక్తి బైక్‌పై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అప్రమత్తమైన పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు జిల్లాలో 80కిపైగా దొంగతాల కేసులో ముద్దాయిగా నిర్ధారించారు. పట్టుబడిన వ్యక్తి మచిలీపట్నంకు సమీపంలోని మేకలవారిపాలెం గ్రామానికి చెందిన ఆరెపల్లి దుర్గారావుగా గుర్తించారు. నిందితుడి వద్ద నుండి రూ.3.50లక్షల నగదు, ఒక ద్విచక్రవాహనం, 304గ్రాముల వెండి వస్తువులు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేస్తాడని చెప్పారు. నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచారు. దొంగను పట్టుకున్న పోలీసు అధికారులను సిపి రాజశేఖరబాబు అబినందించారు.

## భార్యను కారుతో తొక్కించి చంపిన భర్త!

**కాలాబురాగి (కర్ణాటక) మార్చి 26:** కట్టుకున్న భార్యను ఓ భర్త అత్యంత కిరాతకంగా హతమార్చాడు. నడిరోడ్డుపై జుట్టు పట్టుకుని కొట్టి, ఆ తర్వాత కారుతో తొక్కి చంపేసిన అమానవీయ ఘటన కలబురగి జిల్లాలో గురువారం జరిగింది. సీసీటీవీలో రికార్డయిన ఈ దృశ్యాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. మహారాష్ట్రలోని బరామతికి చెందిన అక్షయ్, షైలా (28) దంపతులు. వీరికి నాలుగేళ్ల క్రితం వివాహమైంది. గురువారం ఉదయం వారు పుణ్యక్షేత్రమైన గణగాపుర వెళ్లేందుకు మారుతి ఎర్టిగా కారులో బయలుదేరారు. కలబురగి సమీపంలోని బల్లూర్గా గ్రామ శివార్లలోకి రాగానే ఉదయం 11 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ మొదలైంది. దీంతో ఆగ్రహానికి గురైన అక్షయ్, భార్య షైలాను కారులోంచి బయటకు తోసేశాడు. అనంతరం ఆమె జుట్టు పట్టుకుని నడిరోడ్డుపైనే విచక్షణారహితంగా కొట్టాడు. షైలా కేకలు వేయడంతో అటుగా వెళుతున్న వారు జోక్యం చేసుకుని అక్షయ్‌ను అడ్డుకున్నారు. ఆమెను తిరిగి కారులో ఎక్కించారు. కాసేపటికే అక్షయ్ కారును సమీపంలోని ఓ పొలం వైపు మళ్లించాడు. అక్కడ మళ్లీ షైలాను బయటకు నెట్టి, ఆమెపై నుంచి కారును నడిపి అతి దారుణంగా చంపేశాడు. భార్య షైలాకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే అక్షయ్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కలబురగి ఎస్పీ అద్దూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, "నిందితుడిని అరెస్ట్ చేశాం. అన్ని కోణాల్లోనూ కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోలీసులు అక్షయ్‌పై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# క్లాస్‌రూమ్‌లోనే విద్యార్థినికి ప్రపోజ్‌చేసిన ప్రొఫెసర్ చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**బెంగళూరు, మార్చి 26:** బాధ్యతాయుతమైన ప్రొఫెసర్ హోదాలో ఉన్న ఒక వ్యక్తి నీచంగా ప్రవర్తించాడు. క్లాస్ రూంలోనే అంతరి ముందు విద్యార్థినికి లవ్ ప్రపోజ్ చేశాడు. ఈ ఘటన కర్ణాటకలోని తుమకూరులో ఉన్న శ్రీ సిద్ధార్థ వైద్య కళాశాలలో జరిగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ అబ్దుల్ విద్యార్థినికి ప్రపోజ్ చేయడం ఉద్రిక్తతల్ని పెంచింది. దీంతో ఆగ్రహించిన స్టూడెంట్స్ ప్రొఫెసర్‌పై దాడి చేశారు. ఈ కాలేజీ కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వరకు చెందినది. ఈ ఘటన వైరల్ కావడంతో ప్రొఫెసర్‌ను కాలేజీ యాజమాన్యం సస్పెండ్ చేసింది. వైరల్ అవుతున్న వీడియోలో మీ బ్యాచ్ చూపిస్తున్న అపారమైన ప్రేమను నేను తట్టుకోలేకపోయాను, మరియు మీ బ్యాచ్‌లోని అత్యంత ముఖ్యమైన అమ్మాయిలలో ఒకరికి నేను ప్రపోజ్ చేయాలనుకుంటున్నాను మరియు నేను మొత్తం బ్యాచ్‌కు చాక్లెట్లు పంచుతాను అంటూ, సదరు అమ్మాయి ఐలవ్ యూ అని చెప్పాడు. ఈ ఘటన తర్వాత షాక్‌కు గురైన విద్యార్థిని ప్రొఫెసర్‌ను నిలదీసింది. స్టూడెంట్ తనను ప్రేమిస్తోందని, దానికి రుజువులు ఉన్నాయని ప్రొఫెసర్ చెప్పడం కొసమెరుపు. నువ్వు నాకు ఐలవ్ యూ చెప్పావు. దీనికి సీసీటీవీ ఫుటేజ్ రుజువులు ఉన్నాయి అని ప్రొఫెసర్



విద్యార్థినితో అన్నాడు. దీని తర్వాత విద్యార్థిని తన చెప్పుతో ప్రొఫెసర్‌ను కొడుతున్న వీడియో వైరల్‌గా మారింది. క్యాంపస్‌లో వెంబడించి మరీ విద్యార్థులు దాడి చేశారు. ఈ ఘటనలో అబ్దుల్‌ను సస్పెండ్ చేయగా, దీనిపై విచారణ జరుగుతోంది.

# మహిళా పారిశ్రామికవేత్తలకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రోత్సాహం

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహిళా పారిశ్రామిక వేత్తలకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ తోడ్పాటునందించేందుకు యంఓయు కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా ఎలీప్, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. గత రెండురోజులుగా విజయవాడలోని సిద్దార్ధ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో జరిగిన మహిళాపారిశ్రామిక వేత్తల సమావేశం, ఉత్పత్తుల ప్రదర్శనలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ జి.కృష్ణన్, ఎలీప్ అధ్యక్షురాలు రమాదేవిలు ఒప్పందాలపై సంతకాలు చేసారు. ఈ ఒప్పందం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించటంతోపాటు, వారికి వృత్తిశిక్షణ ఇవ్వటంతోపాటు, మర్కెటింగ్ పై శిక్షణాకార్యక్రమాలు నిర్వహించి, మార్కెట్ అవకాశాలు కల్పించనున్నారు. వర్క్‌షాప్‌లు, హాకథాన్‌లు, స్టార్టప్ ట్రైనింగ్ కార్యక్రమాలు ఇరువరూ సంయుక్తంగా నిర్వహించనున్నారు. మహిళాపారిశ్రామికవేత్తల ఉత్పత్తుల ప్రదర్శనలు,



వారిని ప్రోత్సహించేందుకు అవార్డులు, నెట్‌వర్కింగ్ అవకాశాలను పెంపొందించటంలో ఈభాగస్వామ్యంలో బాగంగా ఉంటుంది.

# ఆర్‌కామ్ మాజీ డైరెక్టర్ల ఇళ్లల్లో సిబిఐ సోదాలు

**ఎస్‌బిఐని రూ.114.98 కోట్ల మోసం అభియోగాలపై దర్యాప్తు**

**న్యూఢిల్లీ, మార్చి 29:** రిలయన్స్ టెలికామ్‌కు సంబంధించిన ఇద్దరు మాజీ డైరెక్టర్ల నివాసాలపై కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. వారిద్దరిపైనా రూ.114.98 కోట్లమేర బ్యాంకులోను మోసం కేసు నమోదయింది. రిలయన్స్ టెలికామ్ ఆనాటి డైరెక్టర్ సతీష్ సేథ్, గౌతమ్ బి దోషి, మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు నమోదు చేసారు. ఐపిసి పరిధిలో నేరపూరిత అనైతిక నియమావళి, అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టం 1998 ప్రకారం కేసులు నమోదు చేసారు. భారతీయ స్టేట్‌బ్యాంకును వీరు మోసం చేసారని బ్యాంకు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఈ దర్యాప్తు కొనసాగుతోంది. బ్యాంకుకు వీరు అనుసరించిన అవకతవకల కారణంగా 114.98 కోట్ల నష్టం వాటిల్లిందని ఉద్దేశ్య పూర్వకంగానే నష్టం వాటిల్లేలాచేసారని సిబిఐ వెల్లడించింది. రిలయన్స్ టెలికామ్ సంస్థకు ఆనాడు 11 బ్యాంకుల కూటమి కలిసి వచ్చిన రూ.735 కోట్ల రుణంలో ఎస్‌బిఐ కూడా ఉంది. ఈకేసు పరిధిలోనే ఎస్‌బిఐకి 114.98 కోట్ల నష్టం వచ్చిందని అందుకు సంస్థతోపాటు ఆనాటి డైరెక్టర్లు కూడా బాధ్యులేనని తేల్చింది. దీనితో సతీష్ సేత్, గౌతమ్ బి దోషిల నివాసాల్లోకూడా గురువారం సోదాలు నిర్వహించింది. ఆకస్మిక దాడుల్లో రిలయన్స్ టెలికామ్ కార్యాలయం, డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. రిలయన్స్ గ్రూప్‌కు లింక్ అయి ఉన్న అనుబంధ కంపెనీల్లో జరిగిన అవకతవకలపైనే దర్యాప్తులు సాగుతున్నాయి. అనిల్ అంబానిని సిబిఐ కొన్ని గంటలపాటు విచారణ చేసింది. రూ.2929 కోట్ల మోసానికి సంబంధించి సిబిఐ దాడులు చేస్తోంది.

27-03pg10exHMNWJQECBV.qxd:27-03pg10exHMNWJQECBV.qxd 1/1/02 6:44 AM Page 1



# అపుడు కలిసికట్టుగా ఇపుడు విడివిడిగా

# ఐపిఎల్ ట్రోఫీ ఎత్తేదెవరు?

ఆట



**కాసులు క్రికెట్ ఐపీఎల్ జాతరకు మరో 36 గంటల్లో తెరలేవనుంది. పది జట్లు పోటీపడుతున్న ఐపీఎల్ 2026 క్రికెట్ అభిమానులకు పండగే.ఆటగాళ్లు క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించడానికి సిద్ధమయ్యారు. ఈ వేసవంతా సిక్స్‌లు, ఫోర్ల వర్షంలో తడిసి ముద్దవనున్నారు.ఈ ఐపీఎల్‌ను వేదికగా చేసుకుని ఎవరికి వారు టీమిండియాలోకి దూసుకురావాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన వీరులు ఇక్క చెప్పక్కర్లేదు. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో మెరుపులతో క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించిన టీమిండియా వీరులు... ఈ ఐపీఎల్‌లో మరోమారు కనువిందు చేసేందుకు రెడీ అయ్యారు. అయితే ఒక్క జట్టుగా ఉన్న ఆటగాళ్లు... ఈ ఐపీఎల్‌లో తలా ఓ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఏ జట్టుకు ఎడ్జ్ ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.**

(వార్త క్రీడా విభాగం)

టీమిండియాను ప్రపంచ విజేతగా నిలిపిన 15 మంది ఆటగాళ్లు ఐపీఎల్‌లోనూ అదే జోరు కొనసాగించడానికి రెడీయ్యారు. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి భారత్‌ను మరోసారి విశ్వవిజేతగా నిలిపారు. ఆ విజయోత్సాహం ఇంకా తగ్గకముందే, సరిగ్గా మూడు వారాల వ్యవధిలోనే ఐపీఎల్ సందడి మొదలుకాబోతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పోరుతో ఐపీఎల్ 2026కు తెరలేవనుంది.

### ముంబై జట్టులో నలుగురు

భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన మన ప్రపంచ విజేతలు ఈసారి ఐపీఎల్‌లో ఏ జట్టు తరపున ఆడుతున్నారన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. భారత ఆటగాళ్లలో దాదాపు అందరూ తమ పాత జట్లకే పరిమితమయ్యారు. ముంబై ఇండియన్స్ తరపున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా తమ సత్తా చాటనున్నారు. టీమిండియాకు కెప్టెన్‌గా గ్రాండ్ విక్టరీ అందించిన సూర్యకుమార్ యాదవ్ ఈసారి ప్లేయర్‌గా, అందునా హార్దిక్ పాండ్యా కెప్టెనీలో బరిలోకి దిగుతున్నాడు. ఈ విధంగా తుది జట్టులోని 11 మందిలో నలుగురు ముంబై ఇండియన్స్‌లోనే ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించిన తిలక్ వర్మ, సూపర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, యార్కర్ల కింగ్ జస్ప్రీత్ బుమ్రా ముంబై ఇండియన్స్ జట్టులో కీలక ఆటగాళ్లు. టీమిండియా తరహాలో ముంబై ఇండియన్స్‌కు ఆరో ఐపీఎల్ ట్రోఫీ అందించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

### సీఎస్‌కేలో సంజూ ప్లస్

మరో హాట్ ఫెవరేట్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో సంజూ శాంసన్‌తో పాటు శివం దూబే ఉన్నారు. నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా దుమ్ము రేపిన సంజూ శామ్సన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అతని నుంచి మెరుపు ఆరంభాలను సీఎస్‌కే అభిమానులు ఆశిస్తున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్‌ను కట్టడి చేయడానికి అన్ని జట్లు ఇప్పటికే ప్లాన్స్‌లో తలమునకలయ్యాయి. ఇక మ్యాచ్ ఫినిషర్ శివందూబే అదే జోరు ఐపీఎల్‌లో కొనసాగిస్తే చెన్నైకు తిరుగుండదు. డెత్ ఓవర్లలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే.

### అభిషేక్, ఇషాన్ రైజింగ్

ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే టీమిండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ ఆజట్టుకు ప్రధాన బలంగా మారనున్నారు. ఫైనల్ మ్యాచ్‌తో అభిషేక్ శర్మ టచ్‌లోకి రావడం సన్ రైజర్స్‌కు బూస్టింగ్. తొలి బంతి నుంచే బ్యాట్ ఝుళిపించ గలిగే అభిషేక్ క్రీజ్‌లో ఉన్నంతసేపు పరుగుల తుఫానే. ఇక ఇషాన్ కూడా సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఇద్దరితో సన్ రైజర్స్ టాప్ ఆర్డర్ మిగతా జట్లకంటే చాలా పటిష్టంగా ఉంది. సన్ రైజర్స్ టాప్ లేపితేనే మిగతా జట్లకు అవకాశం అనేలాగా ఉంది.

### కేకేఆర్, గుజరాత్‌లో ఇద్దరు

కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగుతున్నారు. కేకేఆర్‌కు వైస్ కెప్టెన్‌గానూ ఉన్న రింకూ సింగ్ స్లాగ్ ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల దిట్ట. టాప్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయగలుగుతారు. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టులో వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్ సిరాజ్ ఉన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తమ స్పిన్ మ్యాజిక్ చూపించనుండగా, పంజాబ్ కింగ్స్ జట్టులో అర్ష్‌దీప్ సింగ్ ఏకైక వరల్డ్ కప్ విజేతగా నిలిచారు.

### టీమ్ మారిన ఒకే ఒక్కడు

టీమిండియాలోని 15 మంది ఆటగాళ్లలో 14 మంది పాత జట్లలోనే కొనసాగుతుండగా... సంజూ సంజూ శాంసన్ మాత్రమే జట్టును మార్చాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన సంజూ ఈసారి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడం ఈ సీజన్ లోనే పెద్ద సెన్సేషన్. ఆయన స్థానంలో రవీంద్ర జడేజా, సామ్ కరన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి వచ్చారు.

### కెప్టెన్లుగా ముగ్గురు

ఇక టీమిండియాను విజేతగా నిలిపిన జట్టులోని ముగ్గురు వివిధ ఐపీఎల్ జట్లను ముందుండి నడపనున్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్ ఈసారి ఐపీఎల్‌లో కెప్టెన్లుగా కనిపించనున్నారు. హార్దిక్ పాండ్యా ముంబైఇండియన్స్‌ను నడిపిస్తుండగా, అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇక ఇషాన్ కిషన్ విషయానికొస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంతో, తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ముగ్గురు ప్రపంచ విజేతలు సారథులుగా వ్యవహరించడం ఈ సీజన్ కు మరింత వన్నె తెచ్చింది.

ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్‌లోనే ఇద్దరు వరల్డ్ కప్ హీరోలు తలపడబోతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మైదానంలోకి దిగనున్నారు. మరో వైపు ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లి కూడా మైదానంలో ఉండటంతో తొలి రోజే ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్ టైన్‌మెంట్ ఖాయం. ప్రపంచ ఛాంపియన్ల మధ్య జరిగే ఈ లీగ్ పోరుపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## పూర్తి షెడ్యూల్ ఆగయా

ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఇంతకుముందు తొలి దశలో కేవలం 20 మ్యాచులకు మాత్రమే వేదికలు, తేదీలను ఖరారు చేయగా... ఇప్పుడు రెండో దశలో 50 మ్యాచులకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో మొత్తం 70 లీగ్ మ్యాచులకూ షెడ్యూల్ ప్రకటించినట్లైంది. అయితే, ప్లే ఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. మార్చి 28 నుంచి మే 24 వరకూ జరగనున్న లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల వివరాలను ప్రకటించింది. బెంగళూరు వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌తో 19వ ఎడిషన్ ప్రారంభం కానుంది. లీగ్ స్టేజ్ కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేశారు. కాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో విడత ప్రకటించిన షెడ్యూల్‌లో 10 మ్యాచ్‌లు ఆడనుంది. తొలి విడత నాలుగు మ్యాచ్‌లతో కలుపుకొని సన్‌రైజర్స్ ఈ సీజన్ లీగ్ దశ మొత్తంలో 14 మ్యాచ్‌లు ఆడుతుంది.

క్యాచుల విషయంపై ఇప్పటికే పది జట్ల సారథులకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. క్లాజ్ 33.3 ప్రకారం బంతిపై ఫీల్డర్‌కు పూర్తి నియంత్రణ వచ్చినట్లు అంపైర్లు భావిస్తేనే ఔట్ ఇవ్వడం జరుగుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకోసం గత టీ20 ప్రపంచ కప్‌లో కాస్త చర్చకు దారితీసిన క్యాచుల వీడియోలను ప్రదర్శించింది.

## టీమిండియా హోం షెడ్యూల్ ఖరారు

**ముంబై:** 202627 సీజన్‌కు సంబంధించి టీమిండియా హోం షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు భారత్‌లో పర్యటించనున్నాయి.17వేదికల్లో మొత్తం 9 వన్డేలు, 8టీ20లు, 5టెస్ట్‌లు జరుగుతాయి. ఈ సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో మొదలవుతుంది. మూడు వన్డేలు త్రివేండ్రం, గౌహతి, న్యూ చండీగఢ్‌లో...5 టీ20లు లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో జరుగుతాయి. డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటలో మూడు వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో జరుగనుండగా.. మూడు టీ20లు రాజ్‌కోట్, కటక్, పూణేలో షెడ్యూల్ అయ్యాయి. వచ్చే ఏడాది (2027) జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు ఉంటాయి. ఇవి కోల్‌కతా, హైదరాబాద్, ముంబైలో జరుగుతాయి. ఈ హోం సీజన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన భాగం ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ. ఐదు టెస్టుల ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ 21వ తేదీ నుంచి నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. తరువాతి మ్యాచ్‌లు చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లో జరుగుతాయి.

నెలరోజులకు పైగా టీ20 నప్రపంచకప్ క్రికెట్ అభిమానులను అలరించగా, ఇపుడు రెండు నెలలకు పైగా ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ నెలకొంది. ఆతర్వాత హోం సీజన్‌తో టీమిండియా బిజీగా ఉండనుంది.

## భారత్ షూటింగ్‌జట్టులో కైనన్ చెనాయ్

**టాంజియర్ :** మొరాకోలోని టాంజియర్‌లో ప్రారంభమైన షాట్‌గన్ ప్రపంచకప్‌లలో నేడు. స్కీట్ ఈవెంట్‌లో పోటీలు ఆరంభమవుతాయి. భారత్ నుంచి 12 మంది షూటర్లు బరిలోకి దిగుతున్నారు. ఈ టోర్నీతో అంతర్జాతీయ షూటింగ్ సీజన్ ప్రారంభమైనట్లయింది. హైదరాబాద్ షూటర్, రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన కైనన్ చెనాయ్, అతని భార్య రాజేశ్వరి కుమారి వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కలిసి బరిలోకి దిగుతున్నారు. ఈ షూటింగ్ జోడీకి ఇటీవలే వివాహమైంది. 35 ఏళ్ల కైనన్ 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచాడు. 34 ఏళ్ల రాజేశ్వరి 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది.

**భారత షూటింగ్ జట్టు:** పృథ్వీరాజ్ తొండైమన్, కైనన్ చెనాయ్, భౌనీశ్ మెందిరత్తా, కీర్తి గుప్తా, రాజేశ్వరి,అహ్లావత్ (ట్రాప్). మాన్ సింగ్, జ్యోతిరాదిత్య సింగ్, పరంపాల్ సింగ్, యశస్వి రాథోడ్, దర్శన రాథోడ్, మహేశ్వరి(స్కీట్). కైనన్ చెనాయ్–రాజేశ్వరి కుమారి, పృథ్వీరాజ్ తొండైమన్–కీర్తి గుప్తా (మిక్స్‌డ్ టీమ్).

## బాస్మతి ఎగుమతులకు వార్ ఎఫెక్ట్



**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భారత్ బాస్మతీ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏటా దేశానికి భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ఈ పరిశ్రమ, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు వెళ్లే సముద్ర మార్గాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఎగుమతులు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం భారత ఓడరేవుల్లోనే పేరుకుపోయింది. దీనికి తోడు, షిప్పింగ్ కంపెనీలు వార్‌రిస్క్ సర్ ఛార్జ్ పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. ఇది ఎగుమతిదారులపై పెను భారంగా మారింది. మరోవైపు, ఇప్పటికే ఎగుమతి చేసిన సరుకులకు సంబంధించి చెల్లింపులు కూడా ఆగిపోయాయి.ఇరాన్ వంటి దేశాల నుంచి రూ.2 కోట్ల నుంచి రూ.25వేల కోట్ల వరకు బకాయిలు నిలిచిపోయినట్లు అంచనా. అక్కడి బ్యాంకింగ్ వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో బాస్మతీ ధర క్వింటాల్‌కు రూ.800 వరకు పడిపోయింది.ఇది పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. భారత్ నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీలో 70-75 శాతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలకే వెళ్తుంది.ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే, భారత మార్కెట్‌ను పాకిస్థాన్ వంటి పోటీ దేశాలు కైవసం చేసుకునే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆప్టిమమ్ హెల్త్‌కేర్‌పై ఇన్ఫోసిస్ ఫోకస్




**ముంబయి, మార్చి 26:** హెల్త్‌కేర్ ఐటి, డిజిటల్ వ్యవస్థల్లో కీలకంగా ఉన్న ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి సంస్థను కొనుగోలుకు ఇన్ఫోసిస్ ఒపనపందం చేసుకుంది. మొత్తం 465 మిలియన్ డాలర్లుగా ఈ కొనుగోలు విలువ ఉంది.అంటే భారత కరెన్సీలో రూ.4376కోట్లకు ఈకంపెనీని ఇన్ఫోసిస్ కొనుగోలుచేయనున్నది.వచ్చే సంవత్సరం తొలిత్రైమాసికంలోనే ఈ డీల్‌ను ముగించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అనుమతులకోసం దరఖాస్తులుచేసింది. ఆసుపత్రులు, హెల్త్‌కేర్ వ్యవస్థల్లో ఐటి డిజిటల్‌విభాగాలపై ఇన్ఫోసిస్ ఫోకస్ పెంచిందనడానికి ఈ డీల్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, సలహాలు,అమలు విభాగాల్లో కీలకంగా టెక్నాలజీని వినియోగిస్తుంది. ఇన్ఫోసిస్‌పరంగాప్రస్తుతం క్లౌడ్, ఎఐ, మౌలికవనరుల సాయంతో క్షేత్రస్థాయిలో హెల్త్‌కేర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని చూస్తోంది. ఇందుకోసం ఇపుడు ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటిని తమ పరంచేసుకుంటే ఆసుపత్రులు, హెల్త్‌కేర్ ఐటి వ్యవస్థల్లో మరింతగా పటిష్టం కావచ్చని ఇన్ఫోసిస్ అంచనా. ప్రత్యేకించి అమెరికా వంటి గ్లోబల్ మార్కెట్లపై ఫోకస్ పెంచే వీలుంటుంది. ఐటి సేవలరంగాల్లో ఇపుడు హెల్త్‌కేర్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తోంది. వృద్ధజనాభా పెరుగుతుండటం, ప్రభుత్వపరంగా వస్తున్న మార్పులతో డిజిటల్ హెల్త్‌రికార్డుల సృష్టివైపు కార్పొరేట్ ఆసుపత్రుల విభాగాలు దృష్టిసారించాయి.

## భారత్ ఆర్థికవృద్ధి 7.6%

### ఒఇసిడి అంచనా




**ముంబయి, మార్చి 26:** ఆర్థికసహకారం అభివృద్ధిసంస్థ (ఒఇసిడి) భారత్ జిడిపి వృద్ధిరేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.6శాతంగా అంచనా వేసింది. 2026-27 సంవత్సరంలో 6.1శాతంగా ఉంటుందని తెలిపింది. సంస్థ తన తాత్కాలిక ఆర్థిక ముఖచిత్ర నివేదికలో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, మానవాళి, ఆర్థిక వ్యయాలు ఈ దేశాలపై విపరీతభారం చూపించాయని అంచనావేసింది. అంతేకాకుండా ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులను కూడా మార్చివేసిందన్నారు. హార్ముజ్ జలసంధి నిలిపివేయడంతో షిప్‌మెంట్స్ అన్నీ ఆగిపోవడంతో చమురు ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నది.

చమురుధరలు చుక్కలనంటే విధంగా పెరిగిపోయాయి. దీనివల్ల ఇంధనం, ఇతర కీలక ఉత్పత్తులు వస్తువులు అంటే ఎరువులు, రసాయనాలపై భారీ విఘాతం కలిగింది. ఇక అమెరికా సుంకాలు తగ్గింపుతో భారత్ వృద్ధికి కొంత మద్దతు లభించింది. అయితే గ్యాస్ క్రమబద్ధీకరణ లేక తక్కువ సరఫరా కారణంగా కొంత ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతిని ఆర్థిక మద్దతు కొంత మందగించిందని ఒఇసిడి అంచనావేసింది. 2025-26లో 7.6శాతంనుంచి 2026-27లో 6.1శాతం, 2027-28లో 6.4శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఆహార, ఇంధన ధరల వల్లనే కొన్ని షాకులు వచ్చాయని అంచనావేసిన ఒయిసిడి అంతర్జాతీయ ముడిచమురు ధరలు కీలక ప్రభావం చూపించాయని వెల్లడించింది. దీనితో ద్రవ్యోల్బణం రెండుశాతం పెరిగి 5.1శాతం, 2026-27లో 4.1 శాతం, 2027-28లో కూడా 4.1శాతంగా ఉంటుందని ఒఇసిడి అంచనావేసింది. ద్రవ్యోల్బణ నియంత్రణకు సెంట్రల్ బ్యాంకు ఎంపిసి విధాన సమీక్ష మార్పులుంటాయని వెల్లడించింది. ఇక ప్రపంచ జిడిపి వృద్ధి 2.9శాతంగా ఉంటుందని 2027 నాటికి 3శాతానికి చేరుకోవచ్చని అంచనావేసింది.

## బ్యాంకులకు వరుస సెలవులు

**ముంబయి, మార్చి 26:** భారత్‌లో అనేక నగరాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలకు రానున్న కొన్నిరోజుల్లో విఘాతం కలుగుతుంది. రిజర్వుబ్యాంకు విడుదలచేసిన శెలవుల జాబితానుచూస్తే బ్యాంకులు ఈనెల 26,28,29,31 తేదీల్లో శెలవుల్లో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఈనెల 27వ తేదీ కూడా సెలవులో ఉంటాయి. చైత్రనవరాత్రి తొమ్మిదోరోజు ప్రజలు శ్రీరాముడి జయంతిని జరుపుకుంటారు. ఈ రోజుల్లోనే ప్రజలు ర్యాలీలు తీసి దేవాలయాలు దర్శిస్తారు. ఉత్తర భారతంలో ఈరోజు అనేక సంస్థలకు సెలవుగా ప్రకటిస్తారు. ఇక ద్రిక్ పంచాంగం ప్రకారం రామనమిని 26వ తేదీన 27వ తేదీ రెండురోజుల్లోను జరుపుకుంటున్నారు. నవమి తిథి గురువారం 11.48కి ప్రారంభం అయి శుక్రవారం 10.06 గంటలకు ముగుస్తుంది. కొన్నిప్రాంతాల్లో 26వ తేదీ మరికొన్ని ప్రాంతాల్లో 27వ తేదీ జరుపుకుంటున్నారు. వివరాలకు కస్టమర్లు ఆయా బ్యాంకుశాఖలను సంప్రదించాలని చెపుతున్నారు. గుజరాత్, కర్ణాటక, చండీఘర్, రాజస్థాన్, యుపి, బెంగాల్, మహారాష్ట్రజార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో రామనవమి సెలవు 26వ తేదీనే ఉంది. మధ్యప్రదేశ్, ఒడిశా, సిక్కిమ్, తెలంగాణబీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 27వ తేదీ సెలవుగా ఉంది.ఇక బ్యాంకులకు నాలుగో శనివారం,ఆదివారాలు అంటే 28,29 తేదీల్లో యధావిధిగా సెలవులు వస్తాయి. ఈనెల 31వ తేదీ మంగళ వారం మహావీర్‌జయంతికి సెలవు లున్నాయి. మహావీర్‌జయంతికి 12 రాష్ట్రాల్లో బ్యాంకులు సెలవులు ప్రకటించాయి.

## మెటాలో 700 మందికి ఉద్వాసన




**న్యూఢిల్లీ, మార్చి 26:** కార్పొరేట్ రంగంలోనికి కృత్రిమ మేధ రావడంతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు విపరీతం గా పెరిగాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా కూడా 700 మందిని ఉద్యోగాలనుంచి తొలగించింది. ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటలముందే టాప్ ఉన్నతాధికారులకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లుప్రకటించింది. రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విబాగాలనుంచి 700 మందికిపైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన చెప్పింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లోకంపెనీ లేఆఫ్‌లు ఈఏడాదిలో రెండోసారి. ఈ ఏడాదిజనవరిలోకూడా ఈ విభాగంనుంచి 1000 మందికి మెటా లేఆఫ్ ప్రకటించింది. పెట్టుబడులు ఓవైపు పెంచుకుంటూనే ఎఐ కారణంగా ఉద్యోగుల ఒఖ్యలోకోతపెడుతోంది.

సుమారుగా 16 వేలమందికి ఈ ఏడాది లే ఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విబాగాల్లో ఆఫర్‌చేసింది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్తప్రోత్సాహకాలు కల్పించింది. లేఆఫ్‌లప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం సుమారు 921 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.8600 కోట్లు వరకూ పెరుగుతుందని అంచనా. ఎఐ యుగంలో నైపుణ్యాలుకలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈప్రోత్సాహకాలుప్రకటించింది.

## నీరవ్‌మోడీకి లండన్ హైకోర్టు షాక్

**లండన్, మార్చి 26:** పంజాబ్‌నేషనల్‌బ్యాంకును రూ.14 వేలకోట్ల మేర మోసగించారన్న అభియోగాలపై ప్రస్తుతం లండన్‌కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న ఆభరణాల వ్యాపారి నీరవ్‌మోడీకి కోర్టు షాక్ ఇచ్చింది. తనను భారత్‌కు అప్పగించాలన్న పిటిషన్లు, కోర్టు నిర్ణయాలను పునర్విచారణచేయాలని ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను యుకె హైకోర్టు తిరస్కరించింది. వెస్ట్‌మినిస్టర్ కోర్టులో ఆయన దాఖలు చేసిన ఈ పిటిషన్ వాస్తవానికి వచ్చేనెలలో బెంచ్‌మీదికి రావాలి. జస్టిస్ కింగ్స్ బెంచ్ డివిజన్ ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ న్యాయవాది ఈ పిటిషన్‌పై పటిష్టమైన వాదనలు వినిపించారు. అంతేకాకుండా భారత్‌నుంచి వెళ్లిన సిబిఐ టీమ్ కూడా ఆయనకు సహకరించింది.భండారి తీర్పును అనుసరించి తనపై వచ్చిన నేరస్తుల అప్పగింత భారత్‌కు అప్పగింత ఉత్తర్వులపై పునర్విచారణచేయాలని నిందితుడి తరపు న్యాయవాది డిమాండ్‌చేసారు. పిటిషన్‌ను పునఃవిచారణ చేసేందుకు అందుకు తగిన పరిస్థితులు లేవని జడ్జి అభిప్రాయపడ్డారు. పిఎన్బీ కుంభకోణంనుంచి కూడా సిబిఐ 2018 నుంచి నీరవ్‌మోడీని భారత్‌కు రప్పించి విచారించాలని చూస్తోంది. ఇందుకు సంబంధించి 2019లోనే నీరవ్‌ను యుకెలో అరెస్టుచేసారు. అంతకుముందే కోర్టులు ఆయన్ను భారత్‌కు అప్పగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేవని భారత్‌నుంచి వచ్చిన హామీలకు అనుగుణంగా నీరవ్‌ను భారత్‌కు అప్పగించవచ్చని తేల్చి చెప్పింది.




## విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్!

**ముంబయి, మార్చి 26:** కంపెనీలు అనుసరించే బైబాక్ విధానంలో పన్నుల వ్యవస్థ కూడా వచ్చేనెల ఒకటవ తేదీనుంచి మారుతోంది. వాటాదారులకు చేసే చెల్లింపుల్లో ఇకపై పన్నుల్లోకూడా మార్పులున్నాయి. ప్రస్తుతం విప్రో బైబాక్‌కు వస్తోంది. ఇప్పటివరకూ వాటాల బైబాక్‌లలో ఇన్వెస్టర్ల చేతుల్లో డివిడెండ్ ఆదాయంగా పరిగణించేవారు. 35శాతం వరకూ పన్నులు ఉండేవి. అత్యధిక పన్ను శ్లాబ్‌లో ఉండేవారు. ఇపుడు సవరించిన వ్యవస్థల్లో బైబాక్‌లు మూలధన లబ్ది పన్ను వ్యవస్థలోకి వస్తోంది.

దీనివల్ల 12.5శాతం పన్నురేటుతోపాటు 12శాతం సర్‌ఛార్జి పడుతుంది. బైబాక్ కార్యకలాపాల్లో మందగమనం నెలకొనడంతోనే కేంద్రం ఈ పన్నుల వ్యవస్థ మార్పును తెచినచంది. 2025లో షేర్‌బైబాక్‌లు 79శాతం క్షీణించాయి. అంతకుముందు 2024లో కేవలం 47 మాత్రమే జరిగాయి. వాస్తవానికి ఐటి మేజర్ కంపెనీల్లో ఎలాంటి బైబాక్ కార్యకలాపాలు లేవు. పన్నుల వ్యవస్థలో తెస్తున్న మార్పుల వల్ల కార్పొరేట్ చెల్లింపుల వ్యూహంలో కొంతమేర కీలక మార్పులు తెస్తున్నాయి. భారీ క్యాప్ ఐటి కంపెనీల్లో ఈ షేర్‌బైబాక్ వ్యవస్థ మూలధన కేటాయింపునకు కీలక వనరుగా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు బైబాక్‌లకు వెళ్లాలని భావించాయి.

ఈ మూడు కంపెనీలు సమిష్టిగా వేలాది కోట్లు వాటాదారులకు గడచిన దశాబ్దకాలంలో చెల్లింపులుచేసాయి. ప్రైమ్‌డేటా గణాంకాల ప్రకారం టిసిఎస్ ఐదు బైబ్యాక్‌లలో రూ.83 వేల కోట్లు, ఇన్ఫోసిస్ ఐదు బైబాక్‌లలో 57,760 కోట్లు, విప్రో ఐదు బైబాక్‌లలో రూ. 45,500 కోట్లు, టెక్ మహీంద్ర రూ.1956 కోట్లు షేర్‌బైబాక్‌కింద చెల్లింపులు చేసాయి. ఇపుడు ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్‌కూడా ఇదే దారిలో వెళుతున్నాయి. విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్ యోచనలో ఉన్నఆయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.